


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే






## స్వర్ణాంధ్ర@2047

### సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర

# పది సూత్రాలు ఒక విజన్

## స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు
## ఆవిష్కరణలో మాతో చేరండి



- పేదరిక నిర్మూలన
- ఉపాధి కల్పన
- నైపుణ్యం & మానవ వనరుల అభివృద్ధి
- ఇంటింటికీ నీటి భద్రత
- రైతు – వ్యవసాయ సాంకేతికత
- ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్)
- శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ
- అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన
- సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర
- అన్ని దశలలో సమగ్ర సాంకేతికత

**తేదీ : 13-12-2024**
**వేదిక : ఇందిరా గాంధీ స్టేడియం, విజయవాడ**



కర్ణాటకలోని చిక్‌మగళూరులో బుధవారం 'సంకీర్తనయాత్ర'లో పాల్గొన్న భక్తజనసందోహం

# నేరాలపై పూర్తి నియంత్రణ

>> డ్రగ్స్‌కి బానిస కాకుండా సంకల్పం పేరుతో బి స్మార్ట్ - డోంట్ స్టార్ట్ నినాదంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 321 కాలేజీల్లోని 37 వేల మంది విద్యార్థుల్లోనూ, 900 కార్యక్రమాలు ద్వారా 75 వేల మందిలో చైతన్యం నింపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లపై నేరాలు 7.96 శాతం తగ్గాయి. ఇన్ విజిబుల్ పోలీస్ - విజిబుల్ పోలీసింగ్‌ల్లోన్న సాయంతో ఈవ్ టీజర్ల గుర్తింపు, ఇసుక రీచ్ పర్యవేక్షణ, రహదారులపై ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణ, బహి రంగ సమావేశాల్లో ప్రమాదాలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంద న్నారు. రహదారుల భద్రత - ప్రాణం విలువ తెలిసేలా విస్తృతంగా ప్రచారం, దీంతో రహదారులపై ప్రమాదాలు 4.5 శాతం తగ్గాయన్నారు. 11.4 లక్షల మంది ఫింగర్ ప్రింట్లు సేకరించడం ద్వారా నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. రూ.7.2 కోట్ల విలువైన ఆస్తుల రికవరీ. ఏఐ టూల్‌ని విస్తృతంగా వినియోగించడం ద్వారా రాష్ట్రంలో స్మార్ట్ పోలీసింగ్.దేశంలో తొలిసారి పోలీస్ విభాగం కోసం ప్రత్యేకంగా ఏఐ యాప్స్‌సీ టీవీ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అభివృద్ధి, సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో వికృత పోకడల నియంత్రణకు ఆధునిక టూల్స్ వినియోగిస్తామన్నారు.

**తిరుపతి జిల్లాలో భారీ వర్షం...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి హోం మంత్రి అనిత**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తిరుపతి జిల్లాలోని తిరుమల, సూళ్లూరుపేట ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఘాట్ రోడ్లలో ప్రయాణించే శ్రీవారి భక్తులు సహా వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని కోరారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోన్న లక్ష్మీపురం కాడలి, గొల్లవాని గుంట లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతిలో మాల్వాడిగుండం జలపాతం ఉధృతంగా ప్రవహించడం సహా తిరుపతి జిల్లాలోని కాళంగి, ఇతర ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత నేపథ్యంలో పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి పేర్కొన్నారు.


**KAKINADA MUNICIPAL CORPORATION**
**'e' PROCUREMENT NOTIFICATION**

ROC. NO. 38231/2024/E4 Dated : 12-12-2024

Tenders invited through ap e procurement Platform for 09 works with an estimated contract value of Rs. 2,26,23, 401/- from the eligible contractors in the following manner.

**Seven works for an amount fo Rs. 44,99,655/-**

Last date and time for downloading bid documents : Dt: 19.12.2024 upto 02-00PM

Last date and time for submission of bids : Dt : 19-12-2024 upto 02.30 PM

**Two works for an amount of Rs. 1,79,23,746/-**

Last date and time for downloading bid documents : Dt : 27.12.2024 upto 02.00 PM

Last Date and time for sumbission of bids : Dt: 27.12.2024 upto 02.30 PM

Tender inviting Authority : **Commissioner, Municipal Corporation, kakinada**, Mail : **kkd_mplcorp.yahoo.com. call Center Phone : 0884 2357722.**

Further details can be seen at 'e' procurement market place @ www. apeprocurement.gov.in

**Sd/- Smt. Bhawna, IAS**
Commissioner, Municipal Corporation,Kakinada


# 50 వేల కోట్లతో రాజధాని

>> తెలిపారు. డమ్ అండ్ డఫ్ విషయంలో వారి విషయంలో ఎవ్వరూ గుర్తించలేదన్నారు. పెన్షన్ రాని విషయం గురించి కాదని.. అర్హత లేనివారికి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి అనుమానం పూర్తి ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత అమరావతి సహా పోలవరంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్ష నిర్వహిస్తుందన్నారు. నిధుల సమకూర్పుడంపై దృష్టిపెట్టింది. నిర్మాణాలకు సంబంధించిటెండర్లను ముందడుగు పడింది. బ్యాంకు అంగీకరించిన 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయలు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్లలో రోడ్డు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో 15 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఆధార్ సంబంధిత సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్ల నిధులను సిఎం మంజూరు చేశారు. అలాగే రాష్ట్రంలో 100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒక పోర్టల్ రూపొందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జనన -మరణ ధ్రువపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని సిఎం నిర్ణయించారు. రాష్ట్రంలో సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన ఫిర్యాదుల అన్నిటినీ ఒకచోట నమోదు చేస్తున్నామన్నారు. గడిచిన ఆరు నెలలుగా ప్రజల నుండి 1,29,963 ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయన్నారు. 78,700 ఫిర్యాదులు రెవెన్యూ విభాగం నుండే వచ్చాయని, 14 వేల 119 ఫిర్యాదులు పోలీసు విభాగానికి చెందినవని, 13,146 మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. అన్ని విభాగాలు 70 శాతం మేర ఫిర్యాదులు పరిష్కరించినట్లు చూపుతున్నాయన్నారు.

ఈ సారుధాన్యం 85.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది.అందులో ఇప్పటికే రూ.3,193 కోట్ల విలువైన 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2.03 లక్షల రైతుల నుండి సేకరించడం జరిగింది.48 గంటల్లోనే వంద శాతం చెల్లింపులు చేయడం జరిగింది. గతేడాది ఇదే సమయానికి 7.21 లక్షల మెట్రిక్ టన్నులను సేకరిస్తే ఈ ఏడాది 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది.మిల్లర్ అక్నాలెడ్జ్ కు ముందే రైతులకు ధాన్యం కొనుగోలు సొమ్ము చెల్లించే విధానాన్ని ఏలూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయడం జరిగింది ఈ విధానం వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ఆ సమస్యలను ఏ విధంగా అధిగమించాలనే విషయాన్ని పరిశీలిస్తున్నాం. 9 జిల్లా కలెక్టర్ల ఫీడ్ బ్యాక్ తో ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు పర్చేందుకు చర్యలు తీసుకుంటాం. వాట్స్ ఆప్ ద్వారా రైతుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానం మంచి ఫలితాలను ఇస్తున్నది, పెద్ద ఎత్తున రైతులు ఈ విధానాన్ని వినియోగించుకుంటున్నారు.పిడిఎస్ డిస్ట్రిబ్యూషన్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ విధానాన్ని పటిష్టంగా అమలు పరుస్తున్నాం జూన్ నుండి ఇప్పటి వరకూ 1,259 కేసులను పెట్టి రూ.129 కోట్ల విలువైన 28,000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేయడంజరిగింది. 403 క్రిమినల్ కేసులను బుక్ చేసి 729 మంది అరెస్టుతో పాటు 102 వాహనాలను సీజ్‌చేయడం జరిగింది. బహిరంగ మార్కెట్‌లో ప్రైస్ మానిటరింగ్ చేసేందుకు రైతు బజార్లద్వారా రాయితీపైబియ్యం, దాల్, ఉల్లిని సరఫరా చేయడం జరుగుతుంది. రేషన్ కార్డు హోల్డర్లకు వీలుగా రేషన్ పంపిణీ చేసేందుకు అవసరమైన రేషన్ డిపోలను కూడా పెద్ద ఎత్తున పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీపం పథకం2 ను మరింత పటిష్టంగా అమలు పర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తెలిపారు. ఈసారి వరుసగా కరువులైనది, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్‌లు జరగడం వల్ల జిల్లాలో అనూహ్యంగా వర్షాలు కురిశాయన్నారు. బుడమేరు ఎగువ ప్రాంతంలో కూడా అనూహ్యంగా అలా జరగడం వల్లే వరదలు సంభవించాయన్నారు. భవిష్యత్తులో ఈ క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలనేదానిపైన పనిచేస్తున్నామన్నారు. జిల్లాల్లో కలెక్టర్లంతా నరేగా పనుల్లో చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాల్లో అధనంగా నీరు నిల్వ చేయడానికి అవకాశమున్నచోట్ల కొత్త ప్రాంతాలను అన్వేషించాలన్నారు. పులిచింతల డ్యామ్ నిండుగా ఉందని, ఈ డ్యామ్ నుండి వచ్చే జూన్ ఖరీఫ్ సీజన్ కు నీళ్ళు విడుదల చేస్తామన్నారు. వర్షాలు బాగా కురవడం వల్ల ప్రాజెక్టుల్లో భూగర్భ జలం కూడా పెరిగిందన్నారు. జిల్లాల్లో జల వనరుల సంరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యమిచ్చి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో జలవనరుల విభాగం ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ జలవనరులను సమర్ధవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్ల డ్యామ్ లు, కాలువ నిర్వహణ, గేట్ల మరమ్మత్తులు పూర్తిగా వదిలేశారని, ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే తిరిగి అమర్చేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకురాని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ఈసారి మనం సమర్ధవంతంగా జలవనరులను ఉపయోగించుకున్నామన్నారు. నీరు వృధా కాకుండా దాదాపుగా అన్ని రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోగలిగామన్నారు.



మహారాష్ట్ర కొత్త సిఎం ఫడ్నవిస్ బుధవారం ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# 'జమిలి' బిల్లుకు కేబినెట్ ఓకే

>> లుగా ఉన్నారు. కమిటీలో అందరూ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తంచేసారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంవల్ల ఎన్నికల పారదర్శకత పెరుగుతుందని, సుపరిపాలన, వనరుల కొరతను తగ్గించుకోవచ్చని నిపుణులు చెపుతున్నారు. 32 రాజకీయ పార్టీలు, ప్రముఖ న్యాయమూర్తులు, సుప్రీం మాజీ సిజె, హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌ను సమర్థించారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియ సులభం అవుతుందని విధానలోపాలను సవరిస్తుందని అనిశ్చితిపరిస్థితి మరోసారి రాకుండా చూస్తుందని, తరచూ ఎన్నికల వల్ల ప్రభుత్వ పనితీరు కూడా మందగిస్తుందని పలువురుఅభిప్రాయాలు వ్యక్తంచేసారు. అయితే ఏకకాలం ఎన్నికల నిర్వహణకోసం ప్రతి 15 ఏళ్లకోసారి కేంద్రం పదివేల కోట్లరూపాయలు ఈవీఎంలపై వ్యయం చేయాల్సి ఉంటుంది. భారీ మొత్తం ప్రతి 15 ఏళ్లకోసారి సిద్ధంచేయాల్సి ఉంటుంది. ఈవీఎంల కొనుగోళ్లకు కూడా డిమాండ్ ఏర్పడుతుంది. మొత్తం 21 వేలకుపైగా సూచనలు, సలహాలు వంటివిప్రజలనుంచి అందాయి. వాటిలో 81శాతం సానుకూలంగా ఉన్నాయని కోవింద్ కమిటీజనవరిలోనే ప్రకటించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటివరకు 217మందిమావోయిస్టులు మృతిచెందారని డీఐజీ సుదర్‌రాజ్ తెలిపారు.

**సుక్మా జిల్లాలో 11 మంది మావోయిస్టులు లొంగుబాటు**

ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన,పునరావాస విధానం, మియాద్ మిలనర్ పథకంతో పాటు మావోయిస్టులు ఉద్యమం పట్ల ఆదివాసీలు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుంది. ఈ క్రమంలో పోలీసులు చేపట్టే కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన 11 మంది మావోయిస్టులు గురువారం సుక్మా జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరు గత కొంతకాలంగా మావోయిస్టుల ఉద్యమంలో పాల్గొన్నారని సుక్మా జిల్లా సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ అమిత్‌ప్రకాష్, తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని తెలిపారు.

# తప్పులను సరిదిద్దుతున్నాం

>> ఫారెస్ట్/ప్రభుత్వ/ప్రైవేట్ భూమిని ఎంపిక చేయాల్సి ఉంది. అటవీ భూమి అందుబాటులో లేని చోట అనువైన భూమిని గుర్తించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లను కోరుతున్నాం. నగర్ వాన్ యోజన పరిధిలోకి పశ్చిమ గోదావరి, కృష్ణా, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ మరియు కాకినాడ జిల్లాలను తీసుకురావాలి. సీఏఎంపీఏ కింద 2,600 హెక్టార్లు, ఎంఐఎస్‌హెచ్‌టీఐ కింద 700 హెక్టార్ల మడ తోటలు పురోగతిలో ఉన్నాయి, సీఎస్ఆర్ కింద 300 హెక్టార్ల తోటలకు ఆమోదం లభించింది. 2024 25 సంవత్సరానికి సంబంధించి ఎస్ఎంసీ కింద ఆర్ఎఫ్‌డీస్, సీసీటీస్, చెక్ డ్యామ్స్, ఎంపీటీ/పీటీ, అఫారెస్టేషన్ వంటి మొత్తం 2,940 పనులు చేపట్టగా ఇప్పటికే 2,530 పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.


**THE GOVERNMENT OF BODOLAND**
Results of 12/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 824728
2nd Prize Rs.7000/- 41121
3rd Prize Rs.3500/-
08352 14806 30946 34849 53378
72728 75268 89530 89617 91885
4th Prize Rs.200/-
1554 1670 1690 3664 4141
6460 7162 7799 9104 9443
5th Prize Rs.100/-
0748 1662 1751 4003 4138
5286 6562 7019 9175 9980
6th Prize Rs.50/-
0063 2003 4217 6493 7656 8618
0155 2064 4238 6571 7757 8627
0219 2084 4373 6599 7841 8701
0290 2091 4463 6608 7873 8705
0480 2461 4482 6653 7931 8861
0733 2869 4506 6706 7935 9016
0765 2906 4730 6723 7997 9024
0814 2912 4836 6815 8098 9025
0894 2951 5483 6937 8114 9243
1266 3128 5550 6981 8162 9284
1449 3149 5785 7017 8166 9373
1492 3389 5923 7042 8187 9557
1530 3537 5965 7082 8196 9881
1734 3686 6068 7270 8223 9898
1779 3905 6258 7341 8449 9905
1799 3920 6408 7368 8548
1873 4160 6438 7430 8606

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 389167
2nd Prize Rs.7000/- 91375
3rd Prize Rs.3500/-
12958 25460 37858 53606 65660
82872 85096 86211 90713 96837
4th Prize Rs.200/-
0061 1189 3558 4806 5261
5865 7752 7958 9402 9936
5th Prize Rs.100/-
0172 1660 2183 3608 4415
5897 5935 6471 9024 9958
6th Prize Rs.50/-
0355 2580 4486 6487 7715 9027
0399 2762 4494 6499 7778 9031
0488 2820 4758 6544 7863 9147
0578 3076 4805 6799 7865 9282
0957 3098 4831 6858 7923 9375
1049 3237 4843 6918 7939 9394
1100 3334 4931 7062 8014 9433
1205 3411 4973 7115 8080 9467
1392 3421 5415 7196 8088 9506
1467 3490 5484 7351 8148 9516
1496 3565 5798 7355 8493 9524
1515 3575 5961 7439 8534 9544
1792 3701 6095 7502 8539 9777
1945 3801 6101 7596 8572 9797
2142 4002 6178 7601 8638 9859
2326 4317 6185 7609 8752
2555 4391 6459 7668 8933

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 457285
2nd Prize Rs.7000/- 74687
3rd Prize Rs.3500/-
04390 12474 17193 18559 22641
23564 52856 68260 82449 99094
4th Prize Rs.200/-
0124 0642 0893 2673 4214
5145 5406 5425 5453 8574
5th Prize Rs.100/-
0131 1265 1533 2185 3577
4776 4791 9150 9682 9905
6th Prize Rs.50/-
0000 1927 3752 5472 7303 9157
0121 2029 3876 5521 7631 9177
0167 2035 4047 5540 7706 9227
0303 2177 4087 5744 7834 9228
0314 2233 4166 5908 7941 9303
0805 2286 4295 6123 8006 9324
0830 2366 4377 6256 8016 9346
0846 2660 4414 6495 8159 9382
0948 2663 4490 6680 8432 9446
0951 2818 4520 6694 8514 9473
0959 2904 4660 6813 8583 9673
1093 2924 4704 6928 8675 9783
1122 3052 4728 6934 8710 9840
1501 3058 4959 6938 8747 9940
1543 3166 5064 7102 8838 9993
1623 3339 5254 7103 9064
1705 3688 5392 7213 9148

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 177433
2nd Prize Rs.7000/- 78630
3rd Prize Rs.3500/-
19668 22584 34253 34626 39870
41391 46683 52352 64948 66846
4th Prize Rs.200/-
0759 1134 3074 3612 4864
6288 6398 6638 7767 9672
5th Prize Rs.100/-
0661 1627 2485 4234 4333
4786 5445 6806 8731 9625
6th Prize Rs.50/-
0214 2388 3884 5458 6961 8817
0330 2423 3892 5474 6970 8847
0571 2434 3950 5501 7029 8890
0578 2450 3992 5605 7079 8913
0657 2452 4004 5639 7162 9133
0692 2856 4090 5645 7363 9136
0941 3021 4142 5867 7367 9160
1120 3159 4161 6005 7368 9241
1291 3255 4472 6009 7406 9265
1346 3305 4478 6246 7514 9268
1468 3467 4520 6451 7781 9355
1748 3693 5013 6465 8011 9431
1804 3704 5060 6545 8107 9546
1946 3717 5181 6622 8349 9636
2303 3747 5217 6848 8495 9826
2316 3772 5267 6921 8551
2368 3811 5342 6928 8642

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 649311
2nd Prize Rs.7000/- 37066
3rd Prize Rs.3500/-
00983 14582 18965 44444 48757
51827 54366 57298 62083 66419
4th Prize Rs.200/-
0840 1540 3605 4714 5751
7901 8576 8615 8922 9079
5th Prize Rs.100/-
0594 1349 1393 1569 2382
2576 2759 4070 4844 5925
6th Prize Rs.50/-
0217 1937 3545 5070 6521 7620
0246 1980 3971 5091 6532 7718
0389 2101 4023 5142 6563 7829
0719 2123 4059 5266 6614 7974
0731 2189 4098 5375 6709 8036
0740 2465 4256 5436 6726 8054
0778 2580 4360 5453 6809 8866
0884 2816 4558 5540 6811 9011
1052 2947 4624 5636 6859 9067
1072 3014 4698 5775 6963 9169
1101 3147 4704 5994 6997 9569
1181 3183 4789 6029 7000 9648
1210 3184 4833 6170 7206 9698
1274 3249 4865 6365 7285 9850
1320 3442 4879 6470 7376 9990
1551 3457 4890 6508 7503
1727 3476 4932 6513 7526

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 856372
2nd Prize Rs.7000/- 37232
3rd Prize Rs.3500/-
22451 45199 45360 53398 57068
71259 74991 77798 77876 81826
4th Prize Rs.200/-
1225 2048 2751 3626 3848
4595 5034 7772 8466 9978
5th Prize Rs.100/-
1890 3490 3711 4829 5026
7217 7356 8587 8849 9987
6th Prize Rs.50/-
0093 1741 3441 5446 7703 9144
0096 1809 3810 5452 7753 9188
0294 1873 4105 5605 7764 9189
0345 2013 4109 5634 7970 9213
0452 2149 4221 6001 8034 9227
0495 2190 4238 6594 8057 9296
0766 2221 4308 6629 8100 9313
0883 2301 4614 6652 8131 9320
1013 2310 4762 6906 8194 9373
1269 2420 4808 6944 8252 9453
1286 2470 4984 7325 8279 9696
1375 2948 5169 7435 8307 9725
1387 2981 5228 7440 8769 9733
1462 3003 5254 7519 8922 9919
1602 3120 5255 7526 8927 9979
1614 3148 5383 7604 9033
1715 3322 5405 7639 9121

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 12/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 328870
2nd Prize Rs.7000/- 36703
3rd Prize Rs.3500/-
16124 17678 24415 25092 27704
33486 52049 64159 76365 96429
4th Prize Rs.200/-
1963 2788 4179 6696 7433
8372 8983 9931 9983 9987
5th Prize Rs.100/-
0578 0853 1737 2574 2794
3665 5571 6675 8255 9021
6th Prize Rs.50/-
0075 1012 4107 5699 7789 9192
0082 1372 4142 6026 7797 9225
0230 1587 4194 6577 8232 9353
0260 1862 4395 6622 8316 9388
0308 2059 4432 6724 8385 9451
0370 2178 4552 6837 8403 9487
0467 2455 4652 7005 8405 9496
0487 2634 4721 7019 8447 9501
0571 3210 4915 7086 8544 9615
0607 3220 5001 7205 8628 9702
0651 3247 5232 7431 8736 9725
0727 3322 5253 7639 8863 9737
0761 3372 5260 7662 8914 9798
0829 3553 5354 7706 9002 9882
0830 3667 5553 7707 9115 9918
0987 3753 5575 7731 9144
1008 3974 5697 7735 9149

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 274249
2nd Prize Rs.7000/- 02933
3rd Prize Rs.3500/-
09578 17745 19373 23924 26363
27919 53025 64122 73469 90562
4th Prize Rs.200/-
1528 4013 4204 7081 7264
7900 7971 8385 8671 8806
5th Prize Rs.100/-
0239 0817 3265 3934 4492
5539 8873 9396 9822 9881
6th Prize Rs.50/-
0027 1728 3609 5086 6670 8171
0251 1892 3621 5225 6729 8182
0252 2069 3723 5236 6829 8197
0319 2334 3782 5418 6980 8358
0412 2533 3904 5456 7046 8655
0545 2743 4006 5573 7249 9045
0566 2793 4127 5659 7354 9288
0789 2877 4173 5826 7379 9304
0861 2910 4236 5989 7471 9355
0950 3278 4240 6211 7476 9461
0955 3319 4319 6227 7611 9518
1036 3338 4375 6244 7660 9549
1046 3351 4537 6345 7668 9818
1064 3371 4601 6426 7717 9875
1308 3385 4623 6517 8071 9969
1315 3482 4768 6531 8116
1469 3503 4848 6582 8140

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 923426
2nd Prize Rs.7000/- 66620
3rd Prize Rs.3500/-
02855 04981 12736 14514 24575
31211 55950 59928 78438 90634
4th Prize Rs.200/-
0130 0694 1488 3321 3864
4764 4983 7622 7987 8902
5th Prize Rs.100/-
0044 0067 0286 1374 1398
2146 3992 4093 4225 7740
6th Prize Rs.50/-
0129 1831 3714 5590 6754 8537
0133 2169 3719 5591 6778 8592
0237 2283 3776 5657 6927 8667
0277 2294 3808 5698 7159 8673
0480 2385 4054 5922 7160 8682
0524 2421 4308 5936 7401 8729
0536 2466 4358 6184 7407 8771
0881 2490 4445 6415 7515 9053
0889 2505 4634 6417 7849 9396
1032 2560 4641 6424 7870 9451
1154 2582 4750 6441 7893 9501
1194 3013 4868 6505 8106 9518
1201 [illegible]
1274 [illegible]
1378 [illegible]
1491 [illegible]
1821 [illegible]

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 437675
2nd Prize Rs.7000/- 58113
3rd Prize Rs.3500/-
04901 29104 31397 32655 55339
64819 67515 68226 84646 97709
4th Prize Rs.200/-
0777 1204 1778 3496 4825
5487 5857 8047 8275 8708
5th Prize Rs.100/-
0182 0232 0409 0694 1307
1731 1745 5088 5801 8954
6th Prize Rs.50/-
0015 1573 3098 4749 6801 8651
0031 1802 3157 4992 6850 8758
0077 1855 3250 5037 6901 8800
0084 1893 3519 5113 7021 8872
0249 2071 3575 5176 7204 8962
0280 2144 3735 5242 7331 8967
0391 2352 3916 5322 7398 9006
0492 2381 4023 5417 7405 9145
0559 2434 4057 5483 7522 9177
0614 2512 4112 5745 7530 9206
0739 2556 4200 5812 7565 9237
0800 2617 4221 6074 7943 9269
[illegible]

SWARNALAXMI SERIES Dr No:24
[illegible]
3rd Prize Rs.3500/-
17831 [illegible]
63678 [illegible]
4th Prize Rs.200/-
2250 [illegible]
5940 [illegible]
5th Prize Rs.100/-
0441 [illegible]
6293 [illegible]
6th Prize Rs.50/-
0105 [illegible]
0278 [illegible]
0654 [illegible]
0722 [illegible]
0821 [illegible]
0910 [illegible]
0931 [illegible]
0973 [illegible]
1055 [illegible]
1247 [illegible]
1356 [illegible]
1484 [illegible]
1579 [illegible]
1639 [illegible]
1734 [illegible]
1777 [illegible]
1967 [illegible]

LION SERIES Dr No:24
[illegible]


# మసీదుల సర్వేకు 'సుప్రీం' బ్రేక్

>> లని కోరాయి. 1947 ఆగస్టుకు ముందు ఉన్న ఆకృతుల్లో మార్పులు, లేదా ప్రార్థనాస్థలం స్థానంలో మరొక ప్రార్థనా స్థలం ఏర్పాటు వంటివాటిని నిషేధించేందుకు ఈచట్టం అమలవుతున్నది. హిందూ దేవాలయాలను కూల్చివేసి మసీదులు నిర్మించారన్న వాదనలతో కోర్టుల్లో పిటిషన్ల వేసి కోర్టు ఆదేశాలతో మసీదులు సర్వేలుచేస్తుండటంతో ఇపుడు ప్రతిచోటా కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు దిగువ కోర్టులకు స్పష్టమైన మార్గదర్శకాలుజారీచేస్తూ ఇటువంటి పిటిషన్లపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని, కొత్తకేసులు విచారించవద్దనికూడా ఆదేశాలిచ్చింది. గ్యాన్‌వాపి మసీదు, సంభాల్‌మసీదు లపై దాఖలయిన కేసులుకూడా ఎలాంటిఉత్తర్వులు జారీచేయడానికి వీలులేదు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయవద్దని సుప్రీం కోర్టు దిగువ కోర్టులకు ఆదేశాలిచ్చింది. కేంద్ర ప్రభుత్వం తన స్పందనను తెలియజేసేంతవరకూ ఈ పిటిషన్లపై నిర్ణయం ప్రకటించబోమని సుప్రీం బెంచ్ స్పష్టంచేసింది. ప్రస్తుతం పెండింగ్‌లోఉన్న కేసుల్లోకూడా కోర్టులు ఎలాంటి ఉత్తర్వులు జారీచేయకూడదని తదుపరి విచారణ తేదీవరకూ తాము జారీచేసిన ఉత్తర్వులు అమలులో ఉంటాయని వెల్లడించింది.

# ఒకే గ్రామీణ బ్యాంకు

>> గ్రామీణ వికాస్ బ్యాంకులు ఉన్నాయి. మొదటి మూడు బ్యాంకులు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే ఉండగా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు అటు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉంది. కేంద్రం తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మొత్తం 771 బ్రాంచిలతో నడుస్తుండగా రెండు రాష్ట్రాలకు రెండు భాగాలుగా విడిపోనున్నది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 273 బ్రాంచిలు ఉండిపోగా, మిగిలిన 498 బ్రాంచిలు తెలంగాణలో విలీనం కానున్నాయి. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గ్రామీణ బ్యాంకుల్లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కడప ప్రధాన కేంద్రంగా 551 బ్రాంచిలతో నడుస్తున్నది. ఈ బ్యాంకుకు కెనరా బ్యాంకు స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది. అలాగే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు విభజన అనంతరం 273 బ్రాంచిలతో ఉండనుంది. ఈ బ్యాంకు ఇంతవరకు తెలంగాణలోని వరంగల్ ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. దీనికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది.అలాగే చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు 273 బ్రాంచిలతో గుంటూరు ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. ఈ బ్యాంకుకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది. తర్వాతి స్థానంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు 245 బ్రాంచిలతో చిత్తూరు ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. దీనికి ఇండియన్ బ్యాంకు స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది.ఇంత వరకు బాగానే ఉన్నా అసలు సమస్య నూతనంగా రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంటుందన్న అంశంపై బ్యాంకుల అధికారుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం అధిక బ్రాంచిలు కలిగి, అధికంగా బ్యాంకు లావాదేవీలు జరుగుతున్న గ్రామీణ బ్యాంకు ప్రధాన కేంద్రాన్ని గాని, రాష్ట్ర రాజధానిని గాని ప్రధాన కేంద్రంగా చేసుకోవచ్చని ప్రకటించింది. ఈ ఉత్తర్వులను బట్టి రాష్ట్రంలో అధిక బ్రాంచిలు ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు ప్రస్తుతం ప్రధాన కేంద్రంగా ఉన్న 'కడప' నే నూతన ఏకైక గ్రామీణ బ్యాంకుకు ప్రధాన కేంద్రంగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. కడపనే కేంద్రంగా కొనసాగిస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు, బ్యాంకు అధికారులకు ఉద్యోగ రీత్యా ఇక్కట్లు తప్పవని పలువురు బ్యాంకు అధికారులు పెదవి విరుస్తున్నారు.నూతనంగా ఏర్పడబోయే 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ బ్యాంకు'కు ప్రధాన కేంద్రంగా రాష్ట్ర రాజధాని అమరావతిని ఖరారు చేస్తే రాష్ట్రంలో కోస్తా, రాయలసీమ, తెలంగాణ ,ఉత్తరాంధ్ర జిల్లాల వారికి అందరికీ సమాన దూరంలో ఉంటుందని ప్రధాన కార్యాలయానికి విధుల్లో బాగంగా రాకపోకలు సాగించేందుకు గాని, శిక్షణా కార్యక్రమాలకు హాజరు కావడానికిగాని అనువుగా ఉంటుందని పలువురు బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. అలాగే ప్రధాన కేంద్రంతో పాటు నూతన బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాను ఖరారు చేయాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతం అధిక బ్రాంచిలతో నడుస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా ఉన్న కెనరా బ్యాంకునే నూతన ఏకైక గ్రామీణ బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా అవకాశం ఇవ్వాల్సి ఉంది. అయితే బ్రాంచిల సంఖ్యలో గాని వ్యాపార లావాదేవీల్లో గాని, మిగిలిన వ్యవహారాల్లో గాని అన్ని రకాలుగా ముందంజలో ఉన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు స్పాన్సర్ బ్యాంకుగా అవకాశం ఇవ్వాలని పలు సంఘాల ప్రతినిధులు ఇప్పటికే తమ డిమాండ్‌ను బహిర్గతం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎపి గ్రామీణ వికాస్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంటా అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నూతన గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో ఏర్పాటుచేస్తే అన్ని ప్రాంతాల వారికి ఇబ్బందులు ఉంటాయని, ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు ముందే ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి అన్ని ప్రాంతాల వారికి ఆమోదయోగ్యమైన రాష్ట్ర రాజధాని 'అమరావతి'ని ఖరారు చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలోని అధికబ్రాంచిలుకలిగి, రాష్ట్రమంతటికీ లీడ్‌బ్యాంకుగాఉన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాను నూతనంగాఏర్పడనున్న గ్రామీణబ్యాంకుకు స్పాన్సర్‌బ్యాంకుగా నిర్ణయించాలని అప్పల నాయుడు డిమాండ్‌చేశారు.ఈ మేరకు తమ డిమాండ్లను రాష్ట్రప్రభుత్వానికి లేఖలద్వారా తెలిపామని ఆయన వివరించారు. మిగిలిన గ్రామీణ బ్యాంకుల సంఘాల ప్రతినిధులు కూడా ఇదే డిమాండ్ పెట్టినట్లు సమాచారం.

# డెల్టాలో గట్టి దెబ్బ

>> ఆరు నెలల్లో జిల్లాలో వైసిపీని వీడే ప్రముఖులలో గ్రంధి కూడా ఉన్నారు. గత రెండు మూడు నెలలగా ఈ ప్రచారం మరింత జోరందుకుంది. ఈ నేపద్యంలోఆయన వ్యాపారాలపై ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ ముమ్మరమైన తనిఖీ కూడా చేపట్టింది. గ్రంధి రాజీనామాకు ప్రధాన కారణం పార్టీలో ఆయనకు సముచిత స్థానం కల్పించకపోవడం జిల్లాలో వైసిపీ నాయకుల్లో కొంతమంది గోతులుతవ్వడం ఆయన మనస్థాపానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

## రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పడానికి సిగ్గుపడుతున్నా! కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశంలో రోజురోజుకూ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రమాదాల నివారణపై లోక్‌సభలో సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. విదేశాల్లో జరిగే సమావేశాలకు వెళ్లిన సమయంలో రోడ్డుప్రమాదాలపై చర్చ జరుగుతున్నపుడు తన ముఖాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తానని మంత్రి వెల్లడించారు. తొలిసారి కేంద్ర రోడ్డు రవాణా హైవేశాఖ మంత్రిగాప్రమాణ స్వీకారం చేసినసమయంలోప్రమాదాలను 50శాతం వరకూ తగ్గించేందుకు టార్గెట్‌పెట్టుకున్నానని కానీ ప్రమాదాలను తగ్గించడం కాదుక దా వాటి సంఖ్య పెరుగుతోందని చెప్పడానికి సిగ్గుపడటం లేదని మంత్రి అన్నారు. అంతర్జాతీయ సమావేశాల్లో ఈ రోడ్డుప్రమాదాలపై చర్చల సమయంలో తన ముఖం దాచుకోవాల్సి వస్తోందన్నారు. ప్రశ్నోత్తరాలసమయంలో ఒక సప్లిమెంటరీప్రశ్నకు బదులిస్తూ భారత్‌లో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉందని అన్నారు.

సమాజం చాలా మారాలని రోడ్డురూల్‌ను అందరూ గౌరవించాలన్నారు. కొన్నేళ్లక్రితం ఫ్యామిలీతోప్రయాణిస్తున్న సమ యంలో తన వాహనానికి ప్రమాదం జరిగిందని అప్పుడు చాలారోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నట్లు గుర్తుచేసారు. ప్రమాదాలపై తనకు వ్యక్తిగత అనుభవం కూడా ఉందన్నారు. రోడ్డు పక్కన ట్రక్కుల పార్కింగ్‌వల్లకూడా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చాలావరకూ ట్రక్కులు లేన్ డిసిప్లేన్ పాటించడంలేదన్నారు. బస్సు బాడీని తయారుచేసేక్రమంలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలన్నారు. బస్సు విండో దగ్గర సుత్తి ఉండాలని, ఎందుకంటే ప్రమాదంజరిగిన సమయంలో తప్పించుకోవచ్చని అన్నారు. దేశంలోప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలవల్ల సుమారు 1.78 లక్షలమంది మరణిస్తున్నట్లు చెప్పారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
13-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 315 పేజీలు: 12 వెల: 6.50

ఢిల్లీలో ప్రతి మహిళకు రూ. వెయ్యి కానుక: కేజ్రీవాల్ 9లో
ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా గుకేశ్ రికార్డు -'ఆట'లో

# 50వేల కోట్లతో రాజధాని

## కేంద్రం, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రూ.31 వేల కోట్ల నిధుల సమీకరణ


## పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి తప్పక పూర్తి చేస్తాం

## జనన, మరణ ధ్రువపత్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం: సిఎం చంద్రబాబు

## 40 శాఖల అధిపతులతో రెండో రోజు కలెక్టర్ల సమావేశం

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి గాని,ఇతర ఆర్ధికసంస్థల ద్వారా రూ.31వేలకోట్లు నిధుల సమీకరణ అవసరమైన చర్యలు తీసుకున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. నగర పునర్ నిర్మాణానికి రూ.50వేల కోట్లు అవుతుందన్నారు. అందుబాటులోకి వస్తున్న నిధులతో అమరావతి నిర్మాణం పనులను ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో 2027నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం రూ.12.157కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సదస్సు కొనసాగింది. ఇందులో భాగంగా భవిష్యత్ లక్ష్యాలను కలెక్టర్లకు పలు విభాగాల వారికిగా సిఎం దిశా నిర్దేశం చేస్తున్నారు. కలెక్టర్ల సదస్సులో హోం, పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సిఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగాక దాన్ని పునరుద్ధరించేందుకు చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇప్పుడు.26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో రెండో రోజుసమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ముఖ్యంగా ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకువచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సిఎం చంద్రబాబు మరో పర్యాయం దిశానిర్ధేశం చేశారు.

కొందరు అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌస్‌సైట్, హౌస్, పవర్, గ్యాస్, ట్యాప్ వాటర్ ఇవి కనీస అవసరాలు నగరాల్లో, గ్రామాల్లో వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్ఫన్‌లకు, సెమి ఆర్ఫన్‌లకు పెన్షన్ పెంచాలని కలెక్టర్‌లను ఆదేశించారు. తల్లిదండ్రులు చనిపోయిన ఫ్యామీలీలకు పెన్షన్ ఇవ్వాలని సూచించారు. అలాగే రానున్న నాలుగున్నరేళ్ల ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చంద్రబాబు చర్చించారు. సమావేశంలో పీఆర్ అండ్ ఆర్డీ, నరేగా, ఆర్‌డబ్ల్యూఎస్,



సెర్ప్‌పై ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పెన్షన్‌లు అర్హత లేనివారికి వస్తున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిర్వహించిన సర్వేలో 10,958 మందిలో 563 మంది నాన్ ఎలిజిబిల్ అని తేలిందని చెప్పారు. రూ.15000 అడుగుతున్నారని.. వారికి వచ్చే రూ.6000తో సంతృప్తి చెందడం లేదన్నారు. డిజేబుల్డ్ అంటే పనిచేయలేని స్థితిలో ఉండి అటెండెంట్ ఉంటారు అంటేనే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ కాని వారు ఫెన్షన్ తీసుకుంటున్నారని >>2

# ఒంటరి చిన్నారులకూ పింఛన్లు

## - సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఒంటరి చిన్నారులకూ పింఛన్లు ఇవ్వాలని అధికారులను చంద్ర బాబు ఆదేశించారు. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జారీచేసిన నకిలీ ఫింఛన్లు తొలగించి, అక్రమార్కులపై కేసులు పెట్టాలని స్పష్టం చేశారు. కలెక్టర్ల పనితీరును వారు కల్పించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాల ఆధారంగానే పరిగణనలోకి తీసుకుంటామన్న సిఎం. ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలహామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కలెక్టర్లు,అధికారులు పనిచేయాలని దిశా నిర్ధేశం చేశారు. కలెక్టర్లతో సచివాలయంలో రెండు రోజు సమావేశమైన సిఎం వీలైనంత ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటుచేసే దిశగా ప్రచారం కల్పించాలనిసూచించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమలకు భూములుఇచ్చిన రైతులకు ప్రతిఫలం దక్కాలన్నారు. మహిళలుచిన్నా రులకు రక్షణ, యువత డ్రగ్స్ గంజాయికి బానిస వ్వకుండా నిఘా, సైబర్ సేఫ్టీ, మిస్సింగ్‌కేసులు, రహదారి భద్రత, ఆస్తుల పరిరక్షణ వంటిఅంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు



# మసీదుల సర్వేకు 'సుప్రీం' బ్రేక్

## దిగువ కోర్టులు కొత్త కేసులు తీసుకోరాదు..

## చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశంలోని వివిధ మసీదులు, ఇతర ప్రార్థనా మందిరాల్లో జరుగుతున్న సర్వేలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. సుప్రీంలో దాఖలయిన వివిధ ప్రార్థనా మందిరాల్లో ఆరాధనకు సంబంధించిన చట్టాన్ని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను గురువారం నుంచి విచారణప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం జరుగుతున్న సర్వేలను నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. మొత్తం ఆరు పిటిషన్లు కోర్టుముందుకు వచ్చాయి. బిజెపికి చెందిన సుబ్రహ్మణియన్‌స్వామి పిటిషన్ కూడా వీటిలో ఉంది. నాలుగేళ్లక్రితమే ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రభుత్వం స్పందించాలనికోరితే ఇప్పటివరకూ ఈ పిటిషన్లపై ప్రభుత్వం స్పందించలేదని సుప్రీం అభిప్రాయపడింది. ఇక మరోవైపు ఈ పిటిషన్లు ప్రార్థనామందిరాల చట్టాన్ని వెంటనే అమలుచేయా >>2



లొంగిపోయిన మావోయిస్టులు

# చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ఇద్దరు మహిళలు సహా 10 మంది మావోయిస్టుల మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్, దంతెవాడజిల్లాలో సరిహద్దులో గల సౌత్‌అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు పదిమంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయారన్న పక్కా సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ, సుక్మా, బీజాపూర్ జిల్లాల డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా.. అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు,ఇతర వస్తువులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మరింత మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ఏడాది బస్తార్ డివిజన్‌లో జరిగిన వివిధ >>2



# వైఎస్సార్సీకి డెల్టాలో గట్టి దెబ్బ

## - గ్రంధి శ్రీనివాస్ రాజీనామా

**భీమవరం, డిసెంబరు 2,ప్రభాతవార్త.** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసిపీకి గట్టిదెబ్బ తగిలింది. భీమవరం మాజీ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గం వైసిపీ ఇన్‌చార్జ్ గ్రంధి శ్రీనివాస్ పదవికి,పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేసారు.గత 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై దాదాపు 8 వేల మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో రాజకీయ కురువృద్ధులను భీమవరం వైపుచూసేలా గ్రంధి కృషిచేసారు.2024 తాజా ఎన్నికల్లో కూటమి గాలిలో భారీ మెజారిటీ తేడాతో ఓటమి చవిచూసారు. ఈ >>2

# 'జమిలి' బిల్లుకు కేబినెట్ ఓకే



## ఈ సమావేశాల్లోనే పార్లమెంటులోకి..

## రామ్‌నాథ్ కోవింద్ నివేదికను గత సెప్టెంబరులోనే ఆమోదించిన కేబినెట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ముసాయిదా బిల్లుకు కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ బిల్లు దోహదం చేస్తుంది. ఆ తర్వాత మలిదశలో మున్సిపల్ ఎన్నికలుంటాయి. ఈబిల్లులు అమలుకోసం రాజ్యాంగంలోని కనీసం ఐదు అధికరణాలకు సవరణలు తీసుకురావాల్సి వచ్చింది. వీటన్నింటినీ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెడుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలోనే ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించారు. జాతీయ స్థాయిలో జనాభాగణనల అనంతరం రాష్ట్రాలవారీగా లోక్‌సభ సీట్లు ఖరారు అవుతాయి. రాష్ట్రాల విభజన కూడా ప్రాదేశిక నియోజకవర్గాలుగా మారతాయి. ఇక రెండో సవరణ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల కాపరిమితిని నిర్ణయిస్తారు. మూడు చట్టాల్లోను సవరణలు కూడా తెస్తారు. పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్ముకాశ్మీర్‌లతో పాటుగానే అసెంబ్లీలకు సైతం ఏకకాలంలో ఎన్నికలు జరిగేటట్లు క్రోడీకరిస్తారు. అయితే వీటిని 50శాతానికి పైగా రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉన్నందున ఈ బిల్లు ఆమోదం పొందడం కష్టమేనని నిపుణులు చెపుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించికూడా 50శాతం రాష్ట్రాల ఆమోదం లభించాల్సి ఉంటుంది. అసెంబ్లీలు,మున్సిపల్, పంచాయతీలు రాష్ట్రాలకు సంబంధించిన అంశం కావడంతో విధిగా రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉంది. ఈ వ్యవస్థ అమలుకు వస్తే జిడిపికి 1 నుంచి 1.5శాతం వృద్ధి కనిపిస్తుందని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. గత సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన కమిటీ నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్యానెల్‌లో హోంమంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌లు సభ్యు >>2

# గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్నాం

## గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సింది అధికార యంత్రాంగమే: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. గత ప్రభుత్వం ఎక్కడా నిబంధనలు పాటించలేదు. వీటిని సరిదిద్దేందుకు ప్రయత్ని స్తున్నాం. ప్రజాస్వామ్య పరిరక్షకులుగా వ్యవహరిస్తున్నాం. ప్రజలు మానుంచి చాలా ఆశిస్తున్నారు. మేం ప్రజల కష్టాల గురించి మాట్లాడగలం, పాలసీలు రూపొందించగలమే గానీ క్షేత్రస్థాయిలో దాన్ని ప్రజలకు చేరువ చేయాల్సింది కలెక్టర్లే అని అన్నారు. సినిమా టికెట్ల విక్రయం దగ్గర నుంచి ఇసుక దోపిడీవరకు అన్నింటిలోనూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. ఇంతమంది సీనియర్ అధికారులు, బ్యూరోక్రాట్లు ఉన్నా ఒక్కరైనా అలాంటివారికి ఎందుకు అడ్డు చెప్పలేదని చాలా ఆశ్చర్యం కలిగింది. గత ఐదేళ్లు అధికారులు కేవలం వినడానికే పరిమితమయ్యారు. వారు రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలకు నో చెప్పకపోవడం వల్లే రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం పడింది. వ్యవస్థలను బలోపేతం చేయాల్సింది పోయి బ్యూరోక్రాట్లు కూడా నిస్సహాయంగా ఉంటే సగటు మనిషి ఎక్కడికి వెళ్లాలి? పరిపాలన అంటే ఆంధ్రప్రదేశ్‌లాగా ఉండాలనే స్థాయి నుంచి పరిపాలన ఎలా ఉండకూడదో మీ రాష్ట్రం చేసి చూపించిందని కేంద్ర అధికారులు మాట్లాడే స్థాయికి వచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ మచ్చను చెరిపేసుకోవాలి.

ప్రజలకు మేలు చేసేందుకే ఉన్నాం. రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం. దానికి కలెక్టర్ల అవసరం అని దిశానిర్దేశంచేశారు. రాష్ట్రానికి గూగుల్‌సంస్థను తీసుకురావడం గొప్పవిజయం. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావించాలి. దానికి అనుగుణంగా మనం ముందుకెళితే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి చెందుతుంది. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి కాకినాడ పోర్టులో 3 చెక్‌పోస్టులు పట్టిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే ఎవరిని నిందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. దీనికి అడ్డుకట్ట వేయడం కలెక్టర్ ఎస్పీల బాధ్యత కాదా అని నిలదీశారు. ఆ అధికారులు దీన్ని ఎలా విస్మరిస్తారన్నారు. విజిలెన్స్ శాఖ తన పని తాను సక్రమంగా నిర్వర్తిస్తే మంత్రి అక్కడి వెళ్లి అడ్డుకోవాల్సిన పరిస్థితి ఎందుకొస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నగర్ వాన్/నగర్ వాటిక కింద ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలనేది గౌరవ ముఖ్యమంత్రి కోరిక. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లు అనుకూలమైన >>2

# నేరాలపై పూర్తి నియంత్రణ

## చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాం

## డ్రగ్స్ మాఫియా నిరోధానికి కేబినెట్ సబ్ కమిటీ

## రహదారుల భద్రతకు ప్రాధాన్యం: హోంమంత్రి అనిత



**విజయవాడ, డిసెంబరు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.కలెక్టర్లు సమావేశంలో సిఎం చంద్రబాబు పర్యవేక్షణలో రాష్ట్రంలో లాండ్ ఆర్డర్‌పై డిజిపి ద్వారకా తిరుమలరావును తీసుకున్నారు,శాంతి భద్రతలపై డిజిపి ద్వారకాతిరుమలరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో రాష్ట్రంలో క్రైమ్ హాట్ స్పాట్స్, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో ఇప్పటివరకు 15,587 కెమేరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి ఆధారంగా 1,330 కేసుల గుర్తించామన్నారు. రాష్ట్రంలో ఆరు నెలల్లో 7.78 శాతం హత్యలు, 8.47 శాతం దాడులు తగ్గాయన్నారు. ఏలూరు జిల్లా పోలీసులు 25 మంది నిందితులు దొంగిలించిన 251 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాలు, మతపరమైన ప్రదేశాల్లో నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలో 38 ఆలాయాలను కొల్లగొట్టిన దొంగల నుంచి రూ. 1.72 కోట్లు రివవరీ చేశామన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నవారిపై ఇప్పటివరకు 572 కేసులు నమోదు చేశామన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఆరునెలలుగా 10.76 శాతం తగ్గిన నేరాలు4,988 మంది మిస్సింగ్ కేసులును చేధించామన్నారు. 1,350 మంది యువతులను కాపాడటం జరిగిందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియాకు చెక్ పెట్టేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు 14, 787 కిలోల గంజాయి సీజ్ చేశామన్నారు. 627 మంది రాష్ట్ర, అంతరాష్ట్రగంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశామన్నారు. రాష్ట్రంలో యువత >>2

# సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కొరడా

## మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై సిఎం చంద్రబాబు క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌యాదవ్, హోంమంత్రి అనితతో క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తూ సిఎం ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెరిగిపోయాయని, ఇంట్లో ఉన్న ఆడవారిని సైతం వదలకుండా పోస్టులు పెడుతున్నారని జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎం దృష్టికి మంత్రి నాదెండ్ల తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, మనం తీసుకునే చర్యలు దేశానికే ఆదర్శం కావాలని చంద్రబాబుని కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయ నాయకుల ముసుగులో బెదిరింపులకు దిగుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న పరిస్థితి ఏపిలో ఉంది. సామాజిక మాధ్యమాల నియంత్రణకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నా. సైబర్ సెక్యూరిటీ విభాగం చాలా పటిష్టంగా ఉండాలి. సైబర్ మోసాలు, టెక్నాలజీపై అవగాహన ఉన్న వారికి దీన్ని అప్పగించాలి. సైబర్ క్రిమినల్స్‌కు అడ్డుకట్ట వేయాలంటే పోలీసులూ కొత్త పరిజ్ఞానం ఉపయోగించాలి. కొత్త తరహా నేరాలను ప్రత్యేకంగానే డీల్ చేయాల్సిన అవసరం ఉంది. పోలీసుల్లోనే సాంకేతిక నిపుణులు ఉండాలి లేదంటే బయట నుంచి తీసుకువచ్చి కేసులు పరిష్కరించాలి. ప్రస్తుతం ఉన్నవాటి కంటే అధునాతన సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సిసి కెమెరాల ద్వారా వచ్చే డేటాను రియల్ టైమ్‌లో వినియోగించుకోవాలి. ముఖ్యమైన ప్రాంతాల్లో ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలను పెట్టి నేరస్థుల్ని గుర్తించాలని ఆదేశించారు.

# రాష్ట్రమంతటికి ఇక ఒకే గ్రామీణ బ్యాంకు

## ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

## స్పాన్సర్ బ్యాంకుల మార్పిడికి చర్యలు

## ఏప్రిల్ 1 నుంచి అమలులోకి కొత్త వ్యవస్థ

**నెల్లిమర్ల, (విజయనగరం జిల్లా), డిసెంబరు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకులు ఇకపై విలీనం కానున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో ఉన్న గ్రామీణ బ్యాంకులన్నీ కలిపి ఒకే గ్రామీణ బ్యాంకుగా మార్పుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు, అలాగే వాటికి ఆర్థిక సహకారం చేస్తూ స్పాన్సర్ బ్యాంకులుగా కొనసాగుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వ 'మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ విభాగం' లిఖితపూర్వకంగా ఉత్తర్వులు పంపింది. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న 43 గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి రాష్ట్రానికి ఒకటి వంతున 28 రాష్ట్రాలకు 28 గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఉండేలా మార్గదర్శకాలు, ఆదేశాలు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నాలుగు గ్రామీణ బ్యాంకులు విలీనం అయి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ బ్యాంకు" పేరుతో ఒకే గొడుగు కింద కొనసాగుతాయి.ఈ నూతన వ్యవస్థ వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ >>2

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పటిష్టమైన చట్టమే పరిష్కారం


బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవలకాలంలో సహనం, ఓర్పు, సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని మోసానికి గురవుతున్నా తమకు కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే నాయకులను నిలదీస్తున్నారు. ఇది ఆహ్వానించదగ్గపరిణామమే. కానీ దౌర్జన్యాలకు హింసకు దారితీయకూడదు. దేశవ్యాప్తంగా చూసినా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉంటున్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంత కాలం మోసం చేసేవారు ఉంటారన్నట్లే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు బాధలు తప్పవు. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని రైతులకు, వినియోగదారులకు మధ్యదళారులు ఉండకూడదని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఎన్నిహామీలు ఇస్తున్నా ఆచరణకు వచ్చేసరికి అవన్నీ ఉత్తరకుమారుల ప్రగల్భాలుగానే మిగిలిపోతున్నాయి. అంతెందుకు కూరగాయల రైతులకు న్యాయం చేస్తామని నేరుగా వినియోగదారులకే రైతులు అమ్ముకునే విధంగా ఏనాడో రైతుబజార్ల వ్యవస్థను పాలకులు ప్రవేశపెట్టారు. కొంతకాలం రైతులకు ఉపయోగకరంగా ఉన్నా రాజకీయాలు చోటుచేసుకొని క్రమేణ ఆరైతుబజార్లు దళారులపాలయ్యాయి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లోనూ రైతులు దగాకు గురవుతున్నారు. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఇప్పుడు తెలంగాణలో రబీ సీజన్ ఆరంభం కాబోతున్నది. పంటలకు మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నాసిరకమో, నకిలీవోఅయితే రైతుల పరిస్థితిదారుణంగా ఉంటుంది. ప్రతియేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వదిలిపట్టే ప్రసక్తి లేదని పీడీచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈనకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాది యేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయల విలువైన నకిలీ,నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో కూడా తక్కువేమీ కాదు. అలాగని ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. ప్రతియేడాది వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన నకిలీవిత్తనాలను పట్టుకుంటున్నారు. కొందరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నారు. కేసులు నమోదు చేసి,దర్యాప్తులు కూడా చేస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు ఉండడంలేదు. పట్టుబడిన వారు చట్టంలోని లొసుగులనో,కొందరు అధికారుల చేతివాటం ద్వారా కేసులనుంచి సులభంగా బయటపడ గలుగుతున్నారు. కూరగాయలకు సంబంధించి నకిలీవ్యాపారానికి అదుపులేకుండా పోతున్నది. రసీదులు, బిల్లులు లాంటివి ఏ ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు, ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించుకొని విక్రయిస్తున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా, ఆధారాల్లేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున బాహాటంగా జరుగుతున్నది. అధికారులకు స్పష్టంగా తెలిసినా మౌనంగానే ఉంటున్నారు. వారి కారణాలు వారికి ఉన్నాయి. తెలంగాణలో రబీ సీజన్‌కు సంబంధించి సాగుప్రారంభమై దాదాపుసగానికి పైగా పూర్తయింది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఈ నకిలీ వ్యాపారులపై రైతులకు ఆధారపడని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడంలేదు. ఇందుకు ప్రధానకారణం కొందరు అధికారుల అవినీతితో పాటు చట్టంలోఉన్న లొసుగులే. విత్తనచట్టం రైతులకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందని, దాన్ని మార్చి ఆ స్థానంలో పటిష్టమైన కొత్త విత్తన చట్టంతేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడంలేదు. విదేశాల్లో నకిలీ,నాసిరకం విత్తనాలతో మోసం చేసినదళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనాలాంటి దేశాల్లో అసలు నకిలీ విత్తనాలకు చోటు లేకుండా చేశారు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారి సంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు, ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు.



లియో టాల్‌స్టాయ్

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లు దేన్ని చూసీ ఆశ్చర్యపోరు.



సెయింట్ బెర్నార్డ్

# ఎలక్ట్రానిక్ చిప్స్‌కొరతను అధిగమించేదెలా?

**ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) లో 1000 కోట్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. దేశంలో సెమీకండక్టర్ పరిశోధన అభివృద్ధికి మద్దతు ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రదర్శిస్తుంది. 2014లో ప్రారంభించిన మేక్ ఇన్ ఇండియా చొరవ దేశంలో తయారీని ప్రోత్సహించడం, దేశాన్ని ప్రపంచ తయారీ హబ్‌గా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకంతోసహా అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. మెమరీ చిప్‌లలో గ్లోబల్ లీడర్ అయిన "మైక్రోన్ టెక్నాలజీ" సంస్థ భారీ నిర్దిష్ట ప్రణాళికతో గుజరాత్‌లో కొత్త సెమీకండక్టర్ అసెంబ్లీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇది దేశ సెమీకండక్టర్ స్థితిగతులను గణనీయంగా పునర్నిర్మిస్తుందని భావిస్తున్నారు.**

డి జయరాం

ఈ రోజు దాదాపు ప్రతి డిజిటల్ ఎలక్ట్రానిక్ పరికరం సెమీకండక్టర్లతో నడుస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (ఐసి) తయారీకి ఇవి కీలకం. వీటిని మైక్రోచిప్స్ అని కూడా పిలుస్తారు. ఈ చిన్న భాగాలు మన రోజువారీ జీవితాలను సుఖమయం చేస్తున్నాయి. ఫోన్‌లు, కంప్యూటర్లు, కార్లు వంటి పరికరాలను పని చేయడానికి ఇవి వీలు కల్పిస్తాయి. ఒక్క స్మార్ట్‌ఫోన్‌లో 100కి పైగా సెమీకండక్టర్ చిప్‌లు ఉంటాయి. స్మార్ట్‌ఫోన్‌లలో సెల్యులార్ నెట్వర్కు కనెక్ట్ చేయడానికి, టచ్‌స్క్రీన్, డేటాను నిల్వకోసం, కంప్యూటర్లలో సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, రిఫ్రిజిరేటర్లు, డిష్వాషర్లు, వాషింగ్ మెషీన్లు, మైక్రోవేవ్లు వంటి ఉపకరణాలలో విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించడానికి, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సెమీకండక్టర్ల చిప్స్ అవసరం. ఇంకా కృత్రిమమేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐ)లో కంప్యూటింగ్ శక్తికి డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ఏఐ మోడల్స్కు శిక్షణ ఇవ్వడానికి, ఏఐ, జిపియులకు ప్రత్యేక రకం చిప్ అవసరం. కృత్రిమ మేధ అనువర్తనాలు, క్లౌడ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్లో ఉపయోగించే చిప్లకు డిమాండు ఉంది. వాహన తయారీదారులకు అధిక కంప్యూటింగ్ శక్తితో చిప్ల ఎక్కువగా అవసరం. ముఖ్యంగాపరిశ్రమ ఎలక్ట్రిక్ నుండి స్వయంప్రతిపత్తి వాహనాలకు మారుతున్నప్పుడు స్మార్ట్ఫోన్లలో ఉపయోగించే వాటి కంటే భిన్నమైన చిప్స్ అవసరం అవుతాయి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 5జీ, 6జీలు భవిష్యత్తులో చిప్ డిమాండ్‌ను పెంచుతాయి. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లకు ఎక్కువ డిమాండ్ ఫలితంగా చిప్ కొరత ఏర్పడింది. ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ 2019తో పోలిస్తే 2020లో 6.8 శాతం పెరిగింది. ఫార్చ్యూన్ బిజినెస్ ఇన్సైట్స్ ప్రకారం ఇది 2022 లో 573.44 బిలియన్ డాలర్ల నుండి 2029 నాటికి 1,380.79 బిలియన్ డాలర్లకు 12.2 సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో పెరుగుతుందని అంచనా వేసింది. ప్రపంచంలో ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ మధ్య, ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, అనేక దేశాలలో సంభవిస్తున్న సంక్షోభాలు ప్రపంచ చిప్ సరఫరా గొలుసును ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఇక యుఎస్‌లో కొత్త ప్రభుత్వం కొలువుతీరాక చైనా చిప్స్ అమ్మకాలపై నియంత్రణలను ప్రేరేపించవచ్చు. ఈ విషయాన్ని యుఎస్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ నివేదికలో ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ మార్కెట్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఎస్ఐఏ) తెలిపింది. ఈ కారణంగా మరో చిప్ కొరత ఏర్పడుతుందని కొన్ని అంచనాలు ఉన్నాయి. డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని చిప్ తయారీదారులు కూడా అంత త్వరగా పూడ్చలేరు. ఇంక ఇక్కడ మరో సమస్య ఉంది. కొత్త సెమీకండక్టర్ ఫ్యాబ్‌లను తెరవడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ నైపుణ్యం కలిగిన ఇంజనీర్ల కొరత మరోపక్క ఉంది. ఎస్ఐఏ నుండి వచ్చిన కొత్త డేటా ప్రకారం 2030 నాటికి ఈ పరిశ్రమలు 1,15,000 కంటే ఎక్కువ ఉద్యోగాల కల్పనకు కారణమవుతాయని అంచనా వేయబడింది. మన దేశంలో దేశంలో జనాభా, ప్రజల ఆదాయం, సాంకేతిక పరిజ్ఞానాల పెరుగుదల కారణంగా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అతిపెద్ద వాటాను కలిగి ఉంది. స్మార్ట్ ఫోన్లు, టేబ్లు, ల్యాప్టాప్లు,



ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు డిమాండ్ పెరగడంతో సెమీకండక్టర్ వినియోగం పెరుగుతోంది. నిరంతరం విస్తరిస్తున్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, అధునాతన గాడ్జెట్ల పట్ల పెరుగుతున్న అభిరుచి, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ను ప్రాథమిక చోదక శక్తిగా నిలబెట్టాయి. ఇది దేశంలో సెమీకండక్టర్ మార్కెట్ పెరుగుదల గతిని ప్రభావితం చేసే కీలకరంగంగా మారింది. ప్రస్తుతం భారత్ ప్రధానంగా తైవాన్, చైనా, కొరియా, వియత్నాం దేశాల నుంచి సెమీకండక్టర్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది. దేశంలోసెమీ కండక్టర్ మార్కెట్ విలువ 2023లో 3430కోట్ల డాలర్లు. 2023 నుండి 2032 కాలంలో కాలంలో 20.1సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్)తో 10,020కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశం సెమీకండక్టర్ పరిశ్రమలో గణనీయమైన పురోగతిని సాధించింది. సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్ల అత్యంత నైపుణ్యం కలిగియున్న ప్రముఖ దేశాలలో ఒకటిగామారింది. ప్రపంచంలోని సెమీకండక్టర్ డిజైన్ ఉద్యోగులలో 20శాతం మనవారే ఉన్నారు. లక్ష మందికి పైగా విఎల్ఎస్ఐ డిజైన్ ఇంజనీర్లు ప్రపంచ సెమీకండక్టర్ కంపెనీలు, దేశీయ డిజైన్ సేవా సంస్థలలో పనిచేస్తున్నారు. అధునాతన ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీస్ (ఫ్యాబ్స్) స్థాపన నిర్వహణకు సంబంధించిన అధిక ముందస్తు ఖర్చుల మూలధన వ్యయం కారణంగా సెమీకండక్టర్ పరిశ్రమ గణనీయమైన నియంత్రణను ఎదుర్కొంటుంది. భారీ ప్రారంభ పెట్టుబడుల అవసరం చిన్న సంస్థలకు బలమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. అదనంగా ఎగుమతి నియంత్రణలు, వాణిజ్య సుంకాలు, పర్యావరణ నిబంధనలు వంటి నిబంధనలలో మార్పులు సెమీకండక్టర్ మార్కెట్ను ప్రభావితం చేస్తాయి. కఠినమైన నియంత్రణ అవసరాలు భారత సెమీకండక్టర్ మార్కెట్‌కు అవరోధంగా ఉన్నాయి. ఎందుకంటే అవి కొత్త ఉత్పత్తులు సాంకేతికతల అభివృద్ధి ప్రవేశాన్ని నిరోధిస్తున్నాయి. కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు, ఇతర పర్యావరణ ప్రమాణాలకు సంబంధించిన కఠినమైన నిబంధనలు, మేధో సంపత్తి, పేటెంట్లపై న్యాయ పోరాటాలు మార్కెట్ పురోగతిని ప్రభావితం చేస్తాయి. వివాదాలు సంబంధిత కంపెనీలకు చట్టపరమైన ఆర్థిక ఇబ్బందులకు గురిచేయవచ్చు. పోటీతత్వంతో ఉండటానికి ఉత్పత్తి క్షీణతను నివారించడానికి కంపెనీలు పరిశోధన అభివృద్ధిలో నిరంతరం పెట్టుబడి పెట్టాలి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, శక్తి వినియోగానికి సంబంధించిన సమస్యలతో సహా కంపెనీలు తమ ఉత్పత్తులను ఈ అవసరాలకు అనుగుణంగా మార్చాల్సి ఉంటుంది. సెమీకండక్టర్ తయారీ, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్పష్టమైన సహాయక నిబంధనలు, విధానాలు అవసరం. అనుమతుల ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, ప్రోత్సాహకాలను అందించడం పరిశ్రమ వృద్ధికి దోహదపడుతుంది. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) లో 1000 కోట్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. దేశంలో సెమీకండక్టర్ పరిశోధన అభివృద్ధికి మద్దతు ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రదర్శిస్తుంది. 2014లో ప్రారంభించిన ఖిమేక్ ఇన్ ఇండియాఖి చొరవ దేశంలో తయారీని ప్రోత్సహించడం, దేశాన్ని ప్రపంచ తయారీ హబ్‌గా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకంతోసహా అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. మెమరీ చిప్‌లలో గ్లోబల్ లీడర్ అయిన "మైక్రోన్ టెక్నాలజీ" సంస్థ భారీ నిర్దిష్ట ప్రణాళికతో గుజరాత్‌లో కొత్త సెమీకండక్టర్ అసెంబ్లీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇది దేశ సెమీకండక్టర్ స్థితిగతులను గణనీయంగా పునర్నిర్మిస్తుందని భావిస్తున్నారు. ●

# జన్మించిన ప్రదేశాన్ని బట్టే పౌరసత్వం

కనుమ ఎల్లారెడ్డి

జనవరి ఇరవై, 2025న అమెరికా నూతన అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ అధికార పగ్గాలు చేపడుతున్నారు. అమెరికా చరిత్రలో ఓ నూతన అధ్యాయం ప్రారంభిస్తామని ఆయన ఆలోచనగా ఉంది. ట్రంప్ ముందు చేయాల్సిన పని విశ్వశాంతికి శ్రీకారం చుట్టాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగిస్తానని చెప్పడం, పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొల్పడం చేయాలి. అమెరికా ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలి. ప్రపంచలో నెంబర్ వన్ కంట్రీగా అమెరికాను నిలబెట్టాలి. ఇవన్నీ ట్రంప్‌కే సాధ్యం. అయితే దేశాల మధ్య మైత్రి, సహకారం సాగాలి. అమెరికాలో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న భారతీయుల పట్ల సానుకూల ప్రదర్శన కొనసాగించాలి. చదువుకొనడానికి వస్తున్న భారతీయులకు ఓ మంచి సందేశం ఇవ్వాలి. వారికి భరోసా కల్పించాలి. భారత్, అమెరికా దేశాలు ఎప్పటికి సహకార ధోరణినే పాటించాలి. అంతేకాని అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లల విషయం పై పునరాలోచన చేస్తానని, వారికి అమెరికా పౌరసత్వం కల్పించడం వల్ల ఇక్కడి పౌరులుగా గుర్తించబడుతున్నారని ఇది సమూలంగా మార్చాలానే తలంపుతో ఉన్నారు. ట్రంప్‌కు పౌరసత్వ విషయం ప్రధానం కాకూడదు. ఇది అనసరంగా మాట్లాడితే న్యాయ పరమైన చిక్కులు వస్తాయి. అప్పుడు మళ్ళీ వ్యవహారం ముందుకు వస్తుంది. అమెరికా రాజ్యాంగాన్ని మార్చడం చాలా కష్ట సాధ్యం. అధ్యక్షునికి విశేషమైన అధికారాలు వున్నప్పటికి ఫెడరల్‌కోర్ట్‌సమీక్షిస్తూ ఉంటుంది.




ఇంకా కొన్ని అనాలోచిత చర్యలు విడనాడాలి. రెండోసారి పగ్గాలు చేపడుతున్నారు కనుక అమెరికా పౌరులు అయితేనేం, విదేశీ పౌరులు అయితేనేం వారికి భద్రత కల్పించాలి. అక్రమ వలసలు ఏ మాత్రం ఉండరాదు. అమెరికా రావాలంటే గుర్తింపు పాస్‌పోర్ట్ చాలా అవసరం. అమెరికా విదేశీ పర్యాటకుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరుతోంది. అంతేందుకు ఎక్కువగా టాక్స్ కట్టేది విదేశీయులే. అందులో భారత్ వాటా హెచ్చు. ఇవన్నీ మాములే. అయితే అమెరికా పౌరసత్వ విషయం తీసుకుంటే అమెరికా గడ్డపై జన్మించిన ఎవరికైనా విదేశీయులు, స్వదేశీయులు కావొచ్చు. వారికి అమెరికా పౌరసత్వం వస్తుంది. విదేశీయులకు అటువంటి పౌరసత్వం ఇవ్వం అనడంసబబు కాదు. ఇది పునః పరిశీలించుకోవాలి. అమెరికాలో జన్మించిన వారికే చట్ట సభలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నపుడు, పౌరసత్వ విషయం ఆలోచించ వలసిన అవసరం లేదు. ప్రస్తుతం భారత మూలాలువున్న వారు వివిధ పదవులలో రాణిస్తున్నారు. పౌరసత్వం అంశం పరిగణలోకి తీసుకున్నపుడు విదేశీయులకు ఏ పదవీ ఇవ్వరాదు, అసలు ఎన్నికలలో పోటీ చేయరాదు కూడా. కనుక ట్రంప్ ఈ విషయం ఆలోచించాలి. స్వచ్ఛమైన అమెరికా పౌరులకే పోటీ చేసే అవకాశం, పదవులు అని ప్రకటిస్తే అది అమెరికా మనుగడకే ప్రమాదం. కనుక అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించాలి. ట్రంప్ చేయాల్సిన పనిఇది కాదు. పరిపాలనలో సంస్కరణ లు,విదేశాలతో చక్కని దౌత్యం,ఎగుమతులు, దిగు మతులు విషయంలో సరళికరణ,చిన్నదేశాలను ఆదుకోవడం చేయాలి. ●

# ప్రజావాక్కు



## సినీ నిర్మాతకో న్యాయం, రైతన్నకో న్యాయమా?

సినీ నిర్మాత నేను 500కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి సినిమా తీసాను. టికెట్స్ ధర పెంచుకుంటే నష్టపోతాను అని చెప్పగానే టికెట్స్ ధరలు పెంచుకునే విధంగా వెంటనే అనుమతి ఇస్తున్న ఈప్రభుత్వాలు సంవత్సరమంతా కష్టపడే ఒక రైతన్న ఎకరాకు యాభైవేల రూపాయలు నుండి లక్ష రూపాయలు వరుకూ పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికొచ్చే టైంకు ప్రకృతివైపరీత్యాలకు అంటే వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టం వచ్చేలా ఉంది. క్వింటాలుకు కనీసం 100రూపాయలైనా పెంచమంటే ఈ ప్రభుత్వాలు ఎందుకుపెంచరు? సంవత్సరమంతా కష్టపడే కర్షక రైతుగురించి ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. నిర్మాత కోన్యాయం, రైతన్న కో న్యాయమా? ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈవిషయం గురించి ఆలోచించి రైతన్నలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, ప.గోదావరి జిల్లా

## దుమ్ము కొట్టుకుంటున్న అర్జీలు!

రాష్ట్రపాలక కూటమి నేతలు ప్రజా వేదిక,ప్రజా దర్బార్, ప్రజావాణి అంటూ తమసమస్యల పరిష్కారంకోసం ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను స్వీకరిస్తున్నారు. ఆ పైన హల్లో లోకేష్ అని ఒక ఈ మెయిల్ ఐడి ఇచ్చి విన్నపాలు పంపమన్నారు. ఇలాంటి విన్నపాలు వేలసంఖ్యను దాటి లక్షలకు చేరుకుంటున్నాయి. అయినా పరిష్కారంఅయిన విన్నపాలు మాత్రం బహు స్వల్పం. మరి రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న ప్రజా విజ్ఞప్తులకు మోక్షం ఎప్పుడు? ఈ సమస్యలు పరిష్కరించడానికి స్థానిక అధికార యంత్రాంగం, పాలక పార్టీల నేతలు చేష్టలుడిగి,గోళ్ల గిల్లుకుంటున్నారా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## ప్లాస్టిక్ బ్యాగులు వద్దు

పర్యావరణ పరిరక్షణ కొరకుప్లాస్టిక్ బ్యాగులు వద్దు బట్టల బ్యాగులు ముద్దు అని అంటే బాగుంటుంది. కానీ ఏ రాజకీయ నాయకులూకూడా ప్లాస్టిక్ బ్యాగులను అరికడదామని చట్టం తీసుకరావాలి. ప్లాస్టిక్ బ్యాగులు అమ్మే దుకాణాల పైన వాడే వారి పైన మాత్రమే జులుం ప్రతాపం చూపిస్తున్నారు. ఒకవేళ రాజకీయ లంచగొండి తనం లేకపోతే ఈ రోజు నా దేశం అమెరికాను మించి ఉండేది ఎప్పుడో అభివృద్ధిలో అమెరికాను దాటిపోయేది.

-సింగు లక్ష్మీనారాయణచింతకుంట, కొత్తపల్లి,కరీంనగర్

## ప్రశ్నపత్రాలు నేరుగా పాఠశాలలకు చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో తేది 11.12.2024 నుండి ఒకటవ సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అయితే ఈ పరీక్షల ప్రశ్నాపత్రాలను ఏ రోజుకు ఆ రోజు ప్రధానోపాధ్యాయులు మండల రిసోర్స్ సెంటరుకి వచ్చి తీసుకువెళ్లాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఏకోపాధ్యాయపాఠశాలలుఅధికంగా ఉన్నవి. అంతేగాక ఉపాధ్యాయులుఎఫ్.ఎల్.ఎన్ శిక్షణా కార్యక్రమాలలో ఉన్నందున స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత ఉంది. రోజూ ప్రశ్నాపత్రాలు తీసుకోవడానికి మండల్ రిసోర్స్ సెంటర్లకు, స్కూల్ కాంప్లెక్స్‌లకు పోయి రావటం ప్రధానోపాధ్యాయులకు ముఖ్యంగా సింగిల్‌టీచర్లకువీలుపడదు. కాబట్టి ఉపాధ్యాయుల విజ్ఞప్తి పరిశీలించి పరీక్షల ప్రశ్నాపత్రాలను స్కూల్ కాంప్లెక్స్ స్థాయికి చేర్చి అక్కడనుండి పాఠశాలలకు నేరుగా పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## అతి వద్దు

ఇటీవల కాలంలో సినీమా వాళ్ల విషయంలో అటు ప్రజలు ఇటు మీడియా అతి చేస్తున్నారు. చిన్న విషయాలను కూడా పెద్దగా చేసి పదే పదే టీవీలో వైరల్‌గా చూపుతున్నారు. వాళ్ల వ్యక్తిగత జీవితాల్లో ఏచిన్నసంఘటన జరిగినాదాన్ని బహిర్గతం చేస్తున్నారు. లేనిపోని గాసిప్స్ సృష్టిస్తున్నారు. ఇక సోషల్ మీడియా మరింత దిగజారుడుగా మారింది. ఉన్నవి లేనట్టు లేనివి ఉన్నట్టు చూపించడం దాని ప్రత్యేకత. మోహన్ బాబు మంచు విష్ణుల మధ్య జరుగుతున్న వివాదాన్ని ఎందుకు అంత రచ్చ చేస్తున్నదిమీడియా. అదివారి కుటుంబ సభ్యులకు మధ్య జరిగేసమస్య. దానికి అంత ప్రాముఖ్యం రాద్ధాంతం ఎందుకు? దానివల్ల ప్రజలకు ఏమైనా ఉపయోగమా? అని ఆలోచించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## అసలు సమస్య రెవెన్యూ రికార్డులతోనే!

రాష్ట్ర రెవెన్యూ మంత్రిగారు రెవెన్యూ శాఖలో అవకతవకలపై వచ్చిన ఫిర్యాదులన్నిటినీపరిష్కరిస్తామని చెబుతున్నారు. అసలు సమస్య రెవెన్యూరికార్డుల్లో మార్పులు,చేర్పులు ఎప్పటికప్పుడు నమోదు కావడం,ఆ మార్పులను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరగాలి,కానీ అవేమీ,ఎక్కడా జరగడం లేదు? రెవెన్యూ రికార్డుల నిర్వహణలో పాలకులకు సరైన అవగాహన లేకపోవడంతో రెవెన్యూసిబ్బంది ఆడిందిఆట,పాడింది పాటగా తయారయింది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

# వలసల జిల్లా నుంచి వడివడిగా రేవంత్ అడుగులు

మన్నారం నాగరాజు

ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు కెసిఆర్‌ను ఎంపీగా గెలిపించి ఆశీర్వదించారు. తెలంగాణ ఉద్యమానికి ఆర్థిక, రాజకీయ, మానసిక బలాన్ని ఇచ్చిన ప్రధాన ఘట్టాలలో మహబూబ్‌నగర్ ప్రజలు ఉన్నారు. ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా 9సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏమీ ఒరగలేదన్నది నగ్నసత్యం. ఏడాది క్రితం నవంబర్ 30, 2023 లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో వరుసగా రెండుసార్లు విజయం సాధించి హ్యాట్రిక్ పై కన్నేసిన బిఆర్ఎస్ సర్కార్‌ను ఓడించి మొదటిసారి కాంగ్రెస్ విజయం సాధించింది. ఇంకా చెప్పాలంటే రాజకీయ అపర చాణక్యుడిగా, తెలంగాణ గాంధీగా పేరున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సామాన్య నాయకుడు రేవంత్ రెడ్డి ఓడించారని చెప్పాలి. రేవంత్ రెడ్డి ఒక యువ, డైనమిక్ నాయకుడిగా తెలంగాణ ప్రజల కోసం కొత్త ఆశలునింపారు. రాజకీయ ప్రబల నాయకుడిగా ఆయనకు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజల అవసరాల గురించి మంచి అవగాహన ఉన్న నాయకుడు కేసీఆర్‌తో ఢీ అంటే ఢీ అని కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కింది. కనీసం మంత్రిగా కూడా పనిచేయని ఆయన సీఎం పీఠమెక్కారు. డిసెంబర్ 7 హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రేవంత్ రెడ్డి అనే నేను అంటూ ప్రమాణస్వీకారం చేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇలా కాంగ్రెస్ పాలనాపగ్గాలు చేపట్టి, రేవంత్ సీఎంగా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తోంది. అయితే, ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పాలన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నది. ఒక్క సంవత్సరంలో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారంటూ ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లు, రేవంత్ సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ విజయోత్సవాలకు పోటీగా నిరసనలకు సిద్ధమయ్యాయి ఈ రెండు పార్టీలు. ఇలా తాము ఎంతో చేసామని కాంగ్రెస్ సర్కార్ అంటుంటే... ఏమీ చేయలేరని బిఆర్ఎస్, బిజెపి అంటున్నాయి. ఈ క్రమంలో అసలు ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ పాలన ఎలా సాగింది? సాధించిన విజయాలు ఏమిటీ? ఎదురైన అడ్డంకులు ఏమిటీ? ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారనే అంశాలపై సుదీర్ఘంగా చర్చిద్దాం. ఇకదేశంలో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన చరిత్ర, సాంస్కృతిక వైభవం, రాజకీయ ప్రాధాన్యతతో దేశానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. 2024లో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత,రాష్ట్రం అభివృద్ధిలో అనేక కొత్తదారులు తొక్కుతూ ముందుకు సాగుతున్నది. వలసలజిల్లాగా పేరొంది మహబూబ్ నగర్ నుంచి తన రాజకీయ పోరాటం ప్రారంభించిన రేవంత్ రెడ్డి అనతి కాలంలో రాష్ట్రంలో ముఖ్యనేత అయ్యారు. ఇటీవల ఎన్నికల్లో పార్టీని గెలిపించి సీఎం అయ్యారు. అయితే, ఆయన ఏడాది పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు చూస్తే భాషపైన కూడా అవహేళన చేశారు. ఇది సహేతుకంకాదు. ఒక పరిపాలకుడిని పాలన కోణంలోనే చూడాలి. అడ్మినిస్ట్రేషన్ విధానంగానే విశ్లేషణ చేయాలి. ఏడాది కాలంలో స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ ఇవ్వలేనన్ని అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి,నిరుద్యోగాల ఆక్రందనలు, ఆర్తనాదాలను ఆకలింపు చేసుకొని ముందుకు నడిచింది. వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఆరుగాలం కష్టపడిన రైతన్న సన్నబియ్యంకి బోనస్ ఇవ్వడం మనమంతా కండ్లారా చూశాం. 1947 నుంచి ఏ రాష్ట్రానికి సాధ్యం కాని అత్యధిక వరి ఉత్పత్తి కారణం. అది కూడా మన కాళేశ్వరరావు నిర్మించిన ప్రాజెక్టు నుంచి చుక్క నీరు వాడకుండా అంటే గొప్ప విషయం అవుతుంది కదా. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చెరువుల పూడికతీత పేరు మీద చెరువుల పునరుద్ధరణ చేస్తాం అనుకున్నం. కానీ, కేసీఆర్ అనుచరులు, కార్యకర్తలంతా తెలంగాణలో ఉన్న చెరువులన్నీ కబ్జాలు చేసి కాంక్రీట్ జంగల్ మార్చేసిన ఉదంతాలన్నీ ప్రత్యక్షంగా చూశాం. 40 సంవత్సరాల తరువాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేత ప్రభుత్వం అడుగులు వేసింది. అందుకోసం ప్రత్యేకంగా హైడ్రా వంటి సంస్థలు ఏర్పాటు చేసింది. ఇక 50 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చి ఆ మేరకు స్పష్టమైన అడుగులు వేసింది. ఇక దాంతోపాటు, హైదరాబాదు వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా 50 సంవత్సరాల భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన భారతదేశపు తొలి నగరం హైదరాబాద్ అనే విషయం అందరికీ తెలిసిందే. భారతదేశంలో మొదటి పరిశ్రమ ఆధారిత స్కిల్ యూనివర్సిటీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇక దక్షిణ భారతదేశంలో అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలని సంకల్పించుకోవడం అంటే ఇక్కడి యువతను ప్రభుత్వం ఎంతమేర పట్టించుకుంటున్నదో తెలుస్తున్నది. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, రూ.500గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్ ద్వారా నెలకు దాదాపు రూ.10,000 ఆదా అవుతున్నది. రైతులకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా. హైదరాబాద్‌లో పెట్రోల్,డీజిల్ బస్సులను పూర్తిగాతొలగించి 3,000 విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం కొత్తప్రభుత్వం చిత్తశుద్ధితో సాధ్యమైంది. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్దగాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీస్మారక నిర్మాణం నిర్ణయం ఆమేరకు అడుగులు వేస్తున్నది. హైదరాబాద్ ప్రజల అవసరాల కోసం గోదావరి నుంచి త్రాగునీరు సరఫరా చర్యలు తీసుకుంటున్నది. భవిష్యత్ నగరప్రణాళికలు సిద్ధం భారత్ లోనే అత్యాధునిక నగరంగా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌తోపాటు నాలుగో నగరంగా అభివృద్ధి ఏర్పాటు చేస్తున్నది. రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల కోసం ఆహార, కాస్మెటిక్ బడ్జెట్‌లు 10సంవత్సరాల తర్వాత పెంపు చేపట్టింది. మహిళా స్వయంసహాయక సంఘాలకు, పారిశ్రామికవేత్తలకు రుణాలు, లక్షమంది మహిళా కోటీశ్వరులను సృష్టించే లక్ష్యంగా పెట్టుకున్నది. సమగ్ర కుల జనగణన విధానాలు, కేటాయింపుల సమీక్ష చేస్తున్నది. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచస్థాయి రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టాలని వేగంగా అడుగులు వేస్తున్నది. అవినీతితో కూడిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా జాతీయసంస్థ ఎన్ఐసీకి అప్పగించి ముందుకువెళుతున్నది. భవిష్యత్ తరాలకు హానికరం కాకుండా మాదకద్రవ్యాలపైపోరాటం మొదలుపెట్టారు. తొలిసంవత్సరంలోనే గరిష్ఠ పెట్టుబడుల ఆకర్షణ విదేశీ,దేశీయ, ప్రజాపెట్టుబడులు చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్లకోసం 400,000ఇళ్లకు ఆమోదం తెలపడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ. 10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్‌కేర్ అవకాశం కల్పించారు. ప్రజావాణిలో రూ.5లక్షల ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టారు. ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు చేపిస్తున్న పరిస్థితి అందరికీ కనిపిస్తున్నది. చివరగా చెబుతున్న విషయం ఏమిటంటే, ప్రతి రోజూ 18 గంటలు పని చేసే ముఖ్య మంత్రి ఈ దేశంలో ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. ప్రజల సమస్యలను వినే శ్రద్ధ, పరిపాలనలో మెరుగుల కోసం ఫీడ్ బ్యాక్ తీసుకునే వినమ్రతవల్ల తెలంగాణ ఇప్పుడు నిజమైన భవిష్యత్ రాష్ట్రంగా ఎదుగుతోందన్నది అందరూగుర్తెరగాలి. ●

మన వేదిక

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## ఒంగోలులో ఘనంగా సౌత్‌ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

**ఒంగోలు, ప్రభాతవార్త**

సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూమ్‌ను ఒంగోలులో గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బియన్ విజయకుమార్, మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి భవాని, ప్రముఖ సినీనటి కుమారి శ్రీలీలలు పాల్గొని ప్రారంభించారు. ముందుగా నటి శ్రీలీల జ్యోతిప్రజ్వలనచేసి సరికొత్త షోరూమ్‌ను శుభారంభంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలులో ఇంత పెద్ద షోరూం ప్రజలకు అందుబాటులో రావడం సంతోషకరమన్నారు. జిల్లా వాసులు సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ సేవలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం షాపింగ్‌మాల్ సంస్థ డైరెక్టర్‌లు సురేష్ సీర్ణ, అభినయ్, రాకేష్, కేశవ్‌లు ఒంగోలు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పరిసర ప్రాంతంలో వస్త్రప్రియులకు మంచి విశేష సేవలు







అందిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ అంకితభావాన్ని ప్రశంసిస్తున్న కొనుగోలు దారులందరికి డైరెక్టర్‌లు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు భారతీయ సంప్రదాయ కలెక్షన్‌లకు తమ షోరూం విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యస్థానంగా కొనుగోలుదారులకు తప్పక అభిమానిస్తారన్నారు. అన్ని రకాల వస్త్రాలు ధరలోనూ, నాణ్యతలోనూ, వస్త్రప్రియుల అభిరుచులకు ప్రతిబింబిస్తూ వారిని అలరించడంలో తమదైన ప్రత్యేకతను కలిగిఉందన్నారు.



## ఈనెల 18న మైనారిటీల హక్కులు ప్రభుత్వాల వైఖరిపై సదస్సు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో " మైనారిటీల హక్కులు ప్రభుత్వాల వైఖరి " అంశంపై ఈ నెల 18 న ప్రపంచ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో సదస్సుకు ప్రధానవక్తగా ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణరావు హాజరవుతున్నరని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముస్లిం సంఘాల నాయకులు సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశంలో ముస్లిం మైనారిటీ సమూహాలమీద, మణిపూర్ ఆదివాసుల మీద మతోన్మాదులు భౌతిక దాడులకు తెగబడుతూ మానప్రాణాలు హరించి వేస్తున్నా కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం మౌనం వహించడం బాధకరమని తెలిపారు. ఇస్లాంపేట ముస్లిం కమ్యూనిటీ హాల్ లో సదస్సు జరగబోయే ఈ సదస్సుకు లౌకిక ప్రజాస్వామిక వాదులందూ హాజరు కావలసినదిగా కోరారు. ఈ సమావేశంలో సీనియర్ ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్, ముస్లిం సామాజిక కార్యకర్త పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫి, అవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## విమాన ప్రయాణీకుల డిజి యాత్ర అమలుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

దేశంలో డిజి యాత్ర సేవలు పూర్తిగా అందిస్తున్న.. అమలులోవున్న.. ప్రతిపాదింపబడిన విమానాశ్రయాలు.. డిజి యాత్ర నమోదు చేసుకున్న ప్రయాణీకులు.. వినియోగదారుల పెంపు.. ప్రయాణీకుల సరైన డేటా భద్రత గురించి పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయక మంత్రి మురళీధర్ మొహోల్ సమాధానమిస్తూ విమాన ప్రాయాణీకులకు సులభతర సౌకర్యవంత ప్రయాణం అందించేందుకు పౌర విమానయాన శాఖ వారు రూపొందించిన యాప్ "డిజి యాత్ర" అని, భౌతిక పత్రాల అవసరం లేకుండా చెక్ పోస్టుల / తనిఖీ కేంద్రాల వద్ద అతి త్వరగా ప్రయాణీకుల గుర్తింపును ధృవీకరించడానికి ముఖ గుర్తింపుతో చేసే సదుపాయమని తెలిపారు. దేశంలో ప్రస్తుతానికి ఈ డిజి యాత్ర సదుపాయం 24 విమానాశ్రయాలలో వుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం , విజయవాడ విమానాశ్రయాలలో ఈ సదుపాయం వున్నదని తెలిపారు. 2022 డిసెంబర్‌లో డిజి యాత్ర యాప్ ప్రారంబించిన నాటినుండి 80 లక్షల మంది ప్రయాణీకులు దీని వాడకానికి నమోదుచేసుకున్నారని తెలిపారు. డిజి యాత్రకు విస్తుత ప్రచారం కల్పించుటకు విమానాలలో ప్రకటనలు, విమానాశ్రయాల వద్ద బ్యానర్లు - వీడియోల ప్రదర్శనలతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రచారం కూడా నిర్వహించబడుచున్నదని తెలిపారు. ప్రయాణీకుల డేటా మొత్తం వారి స్మార్ట్ ఫోన్లలో వుంచబడుతుందని, ధృవీకరణ తరువాత విమానం బయలుదేరిన 24 గంటలలో సిస్టం నుండి తొలగించబడుతుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.




## పోతురాజు కాలువ అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలి

- పోతురాజుకాల్వ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి
- కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్ గౌస్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ఒంగోలు పోతురాజు కాలువ ఆధునికరణకు నిధులు మంజూరు చేసి వెంటనే కాలువ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గౌస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేశారు. స్థానిక 60 అడుగుల రోడ్డులో పోతురాజు కాలువ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త మధ్యలో కూర్చొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని మురుగునీరు బయటకు వెళ్ళటానికి ఉన్న రెండు మార్గాలలో పోతురాజు కాలువ ప్రధానమైనదని, ఒకప్పుడు ఒంగోలు నగరానికి ఉత్తరం వైపు ఉన్న ప్రాంతాల మురుగునీరు బయటకు వెళ్ళటానికి ప్రధాన కాలువగా పోతురాజు కాలవ ఉందని, అయితే కాలానుగుణంగా పెరిగిన జనాభా కారణంగా పోతురాజు కాలువ ఒంగోలు మధ్యలోకి వచ్చిందని, దాదాపు 40 కాలనీలలో ఐదువేల మంది కుటుంబాలు పోతురాజు కాలు చుట్టుపక్కల నివసిస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 100 కోట్లు అంచనా వేయగా 72 కోట్లకు నిధులు మంజూరు చేశారని, గతంలో వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో 66 కోట్లకు టెండర్ ఖరారు చేసిందని, కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి కనీసం పూడిక తీయకుండా ముఖం చాటేశారన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే గత ప్రభుత్వం హయాంలో పోతురాజు కాలువ అభివృద్ధి విషయంలో 42 కోట్లు అవినీతి జరిగిందని చెప్పి ఆరోపిస్తున్నారన్నారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి వెంటనే చర్యలు చేపట్టకపోతే పోతురాజు కాలువ పక్కన ఉన్నటువంటి ఐదు వేల మంది కుటుంబాలతో నిరసన కార్యక్రమాలకు దిగుతామని గౌస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రసూల్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరా శ్రీనివాసరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రవుఫ్, కరీం బేగ్, యువజన కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు రాయపాటి గిడియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టి జోసెఫ్, షేక్ మస్తాన్ వలి, దంటుప్రోలు ప్రసాద్, షేక్ కరీం బాషా తదితరులు పాల్గొన్నారు



## మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీవో ఉపాధి హామీ సిబ్బంది

**టంగుటూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మంత్రి నివాసం వద్ద టంగుటూరు మండల ఉపాధి హామీ పథక ఏపీవో మండల అభివృద్ది అధికారి ఆర్.దేవసేన కుమారి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి సన్మానించారు. పనులు కల్పించే విషయంలో ప్రతి ఒక్కరు ఏపీవో గుర్తించి పనులను కల్పించాలని తెలియజేశారు.





ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## డీఈఓ సీసీ అవినీతిపై విచారణకు ఆదేశించిన ఆర్జేడీ

**ఒంగోలు,ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి సీసీగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్న మైనంపాడు డైట్ కాలేజీ జూనియర్ అసిస్టెంట్ జి.పాండురంగారావు అవినీతి అక్రమాలపై విచారణకు ఆదేశిస్తూ పాఠశాల విద్యా గుంటూరు ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని డీఈఓ కిరణ్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఏపీటీఎఫ్ నాయకులు ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఏపీటీఎఫ్ నాయకులు ఆర్జేడీకి ఇచ్చిన ఫిర్యాదులో డీఈఓ పేరు చెప్పి పాండురంగారావు ప్రైవేటు స్కూల్స్ దగ్గర భారీగా వసూళ్లు చేస్తున్నాడని, డీఈఓ ఇటువంటి విధానాలను అరికట్టాల్సిందిపోయి మాక్యాంపు క్లర్క్‌కు సాధారణమైన ఖర్చులు ఉంటాయని, అతనిని చూసుకోండి అని చెప్తున్నారని, కావున ఈ విషయంపై నిగడమైన విచారణ జరిపి డిప్యూటేషన్ డీఈఓ కార్యాలయంలో పని చేస్తున్న పాండురంగారావును తిరిగి అతను పని చేస్తున్న డైట్ మైనంపాడుకు పంపి విచారణ జరిపించాలని కోరుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### బీఎడ్ కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోట అడ్మిషన్ల ప్రవేశ

## అక్రమాలపై విచారణ చేపట్టాలి

- రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని
- అగ్రవర్ణాల్లోని నిరుపేదల విద్యార్థులు ప్రభుత్వ ఉన్నతాధికారులకు అభ్యర్ధన

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఎడ్ కళాశాలల్లో 2023-24 విద్యాసం వత్సరానికి గాను బీఎడ్ కళాశాలలు నిర్వహించిన ఈడబ్ల్యూఎస్ కోటా 10శాతం సీట్ల ప్రవేశాల్లో చోటు చేసుకున్న భారీ అక్రమాలపై వెంటనే విశ్రాంత జడ్జితో న్యాయ విచారణ జరిపి అందుకు బాధ్యులైన బీఎడ్ కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు అగ్రవర్ణాల్లోని నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ ఉన్నతాధికారులకు విన్నవించుకున్నట్లు సమాచారం. అయితే ఈఈడబ్ల్యూఎస్ ప్రవేశాల కుంభకోణం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతనంగాఏర్పడిన ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలోని 110 బీఈడీ కళాశాల్లో సుమారు 92 కళాశాలల్లో చోటు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈడబ్ల్యూఎస్ కోటా కింద జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు నిరుపేద విద్యార్థులతో పాటు ఒంగోలులోని మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి.శివాజీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అగ్రవర్ణాల్లోని నిరుపేద విద్యార్థులకు సంఘీభావంగా అగ్రవర్ణాల్లోని నిరుపేద విద్యార్థులకు సాయం చేయాలని కోరుతూ ఇటీవల ఉన్నతాధికారులకు మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి.శివాజీ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఏపీలో సుమారు 411 బీఈడీ కళాశాలలు ఉండగా ఒక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 110 బీఈడీ కళాశాలలు ఉండటం విశేషం. ఇటీవల కాలంలో అగ్రవర్ణాల వారిలోని నిరుపేదలకు కూడా ఉన్నత విద్యను సులభంతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎకనామికల్ వీకర్స్ సెక్షన్ కోటా(ఈడబ్ల్యూఎస్) కిందవిద్య, ఉద్యోగ రంగంలో పది శాతం రిజర్వేషన్ కల్పించింది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా రాష్ట్రాల పరిధిలోని విద్యాసంస్థల్లోనూ ప్రవేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈడబ్ల్యూఎస్ కోటా కింద 10 శాతం రిజర్వేషన్లు వినియోగించుకోవచ్చు. అయితే మన రాష్ట్రంలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని డీఈడీ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి వారి ఇష్టారాజ్యంగా ఈడబ్ల్యూఎస్ సీట్లను భర్తీ చేశారని ఆరోపణలు వస్తున్నాయి. ఎడ్‌సెట్ 2023 నోటిఫికేషన్ నందు కూడా ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ కోటాను స్థానికుల చేత భర్తీ చేస్తామని ప్రకటించి ఆ తరువాత కమీషన్లకు కక్కుర్తి పడి అప్పటి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రరాష్ట్ర ఉన్నత మండలి అధికారులు, ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్ధులను ఈడబ్ల్యూఎస్ కోటా కింద అక్రమంగా బీఈడీ ప్రవేశాల కోసం అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల కంటే అధికంగా కళాశాలలు ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో గల సుమారు 92 బీఎడ్ కళాశాలలు భారీ అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కళాశాలల్లో మొత్తం ఈడబ్ల్యూఎస్ సీట్లు సుమారు 1100 ఉన్నాయి. ఇందులో 850 సీట్లకు పైగా ఈడబ్ల్యూఎస్ కోటా కింద ఆయా కళాశాలల యాజమాన్యాలు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్ధులకు ప్రవేశం కల్పించడం జరిగింది. ఈడబ్ల్యూఎస్ కోటా కింద ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, చత్తీస్‌గడ్, సిక్కిం, నాగాలాండ్ విద్యార్థులతో ఈ కళాశాలలో భర్తీ చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటా ఇవ్వకూడదనే మార్గదర్శకాలు ఉన్నా ఈ కోటాకు వీరు అర్హులు కాదని తెలిసినప్పటికి ఏపీఎస్‌సీహెచ్‌ఈ అధికారులు బీఈడీ కళాశాలల యాజమాన్యాల నుంచి కోట్లాది రూపాయలు తీసుకుని అనర్హులు అయిన ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇందులో కూడా ఈ కోటా కింద ఆయా రాష్ట్రాల్లోని ఓసీలకు సీట్లు ఇవ్వకుండా పలు కళాశాలల యాజమాన్యాలు ఆయా కళాశాలల్లో స్థానికంగా నెట్ సెంటర్లలోనూ దొంగ సర్టిఫికేట్లు తయారు చేసే ఆయా రాష్ట్రాల్లోని సప్తవర్ణశోభిత వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ దళిత మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులను ఈడబ్ల్యూఎస్ కోటా కింద చేర్చుకున్నట్లు సమాచారం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అనేక బీఈడీ కళాశాలల యాజమాన్యాలు ప్రిన్సిపాళ్లు, స్థానికంగా ఉన్న ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా వారి కళాశాలల నందు ఉన్న కంప్యూటర్ల సాయంతో ఆయా రాష్ట్రాలకు చెందిన నకిలీ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లు తయారు చేయించి యధేచ్ఛగా అక్రమ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారానికి నడుం బిగిస్తున్నట్లు ఆరోపణలను ఉన్నాయి. ఈ విషయంలో పలువురు తెలుగు ఓసీ విద్యార్థులు మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శివాజి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీనిపై శివాజీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ అక్రమ అడ్మిషన్ల వ్యవహారాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించకపోతే తమకు అందుబాటులో ఉన్న తెలుగు విద్యార్థులతో కలిసి ఉద్యమించనున్నట్లు మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శివాజి, ఆర్గనైజేషన్ సభ్యులు జోసఫ్‌లు డిమాండ్ చేశారు. ఏదీ ఏమైనా బీఈడీ కళాశాలల దందా జిల్లాలో కొనసాగుతున్నట్లు సమాచారం.

## అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన పోలీసులు

- 98 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి స్వాధీనం

**చీరాల టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

ఆంధ్ర, తెలంగాణాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగను చీరాల పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ విషయంపై డీఎస్పీ మహ్మద్ మెయిన్ స్థానిక ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లోవిలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈస్ట్ గోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామానికి చెందిన కస్తూరి అప్పన్న అలియాస్ వీరప్పన్న అనే అంతర్ రాష్ట్ర దొంగ ఇటీవల బాపట్ల జైలు నుండి విడుదల అయ్యాడు.ఇతనిపై ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో సుమారు 72 కేసులు నమోదయ్యాయన్నారు. అయితే ఈ ముద్దాయి రాత్రి వేళలో రైల్వే ట్రాక్ సమీప ప్రాంతాల్లో నివసించే ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతుంటాడన్నారు. ఈ తరుణంలో బాపట్ల జిల్లాలో పలు చోట్ల వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని ఆయన ఆదేశాల మేరకు డీఎస్పీ ఎండీ మెయిన్ పర్యవేక్షనలో చీరాల వన్ టౌన్ సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంరలో రెండు టీంలను ఏర్పాటు చేసి ముద్దాయి గురించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. చీరాల పోలీసు స్టేషన్ కూడా 5 చోరీ కేసులు నమోదు అవటం జరిగిందన్నారు. దీంతో తమ సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక టీంలతో గాలిస్తూ ఉండగా గురువారం టూ టౌన్ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బంది అందుపులోకి తీసుకుని అరెస్టు చేశారని అన్నారు. అతని వద్ద నుండి ఐదు కేసులలో చోరికి పాల్పడిన 98 గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి గల సుమారు 7.41 లక్షల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేసులను త్వరగా చేధించి




ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ఐదు కేసులలో దొంగిలించిన సొత్తును రికవరిలో ప్రతిభ కనపరిచిన వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావును, ఎస్సై కే.కమలాకర్, హెచ్‌సీలు తన్నీరు శ్రీనివాస రావు, అచ్చయ్య, ప్రసాద్, బీసీలు బాలచంద్ర, కృష్ణ, వెంకటేశ్వర్లు, నాగూర్ భాషాలు పలువురును జిల్లా ఎస్పీ తుషార్ డ్యూటీ ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు.

## జడా ఆధ్వర్యంలో ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి 68వ జన్మదిన సందర్భంగా జనసేన జిల్లా ప్రచారకమిటి కోఆర్డినేటర్ జడ బాలనాగేంద్రయాదవ్ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మాతాశిశువైద్యశాలలో గర్భిణీలు, డెలివరీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీచేశారు. 44వ డివిజన్‌లోని ఉమామనోవికాస కేంద్రంలో మానసిక విద్యార్థుల నడుమ కేక్‌కట్‌చేసి వారితో కలిసి భోజనాలు చేశారు. బొమ్మరిల్లులో పేద పిల్లల మధ్య కేక్‌కట్‌చేసి వారికి దుస్తులు, సబ్బులు, చాక్లెట్‌లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగా రామానాయుడు, కరేటి కిరణ్ కుమార్, బొమ్మినేని మురళి, బ్రహ్మానాయుడు, గందం నరేష్, మేళం శ్రీను, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, పురిణి ప్రభావతి, రమణమ్మ, నిర్మలా పాల్గొన్నారు.



## కార్యకర్తలకు నాయకులు అండగా నిలవాలి

- జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా నారాయణదే విజయం
- జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ
- రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో నడిపిస్తున్నారు
- చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారు
- ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు
- కార్యకర్తకు అండగా ఉంటా
- దద్దాల నారాయణయాదవ్
- దద్దాల నారాయణ విజయం కోసం పని చేస్తాం
- కదిరి బాబురావు
- సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలి
- మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి






**కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

వైసీపీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలబడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కనిగిరి పవిత్ర కళ్యాణ్ మండపంలో కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం స్థాయి వైసీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరానవు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ నడపటం సిగ్గుచేటని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయని తెలిపారు. ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆమోదంతో ప్రభుత్వాలు ఓడిపోయిన సంఘటనలు అనేకమని, కానీ మిషన్ల ద్వారా ఓడిపోయిన దాఖలాలు ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని ఎద్దేవ చేశారు. 2029లో జగనన్న తిరిగి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఒంగోలు జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా కనిగిరి కొండపై వైసీపీ జెండా ఎగురుతుందని దద్దాల నారాయణ అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ జగనన్న తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నికైతేనే ప్రజారంజక పాలన అమలువుతుందన్నారు. నాయకులందరూ కలిసి దద్దాల నారాయణ అఖండ మెజార్టీతో గెలిపిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులకు ప్రజలకు అండగా ఉండి కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్, జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, చప్పిడి సుబ్బయ్య, లక్ష్మీకాంతం, ఒకే రెడ్డి, ఎంపీపీలు లక్ష్మి, గాయం సావిత్రి మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు, డాక్టర్ పెరుగు మురళి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, ఎస్వీఎస్ గోవర్ధన్‌రెడ్డి, రాచపూడి మానిక్యాలరావు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, నారాయణ, సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్‌రెడ్డి, చింతగుంట్ల కిషోర్, గొబ్బెళ్ల శ్రీను, కృష్ణారెడ్డిలు, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కోతలు వాయిదా వేసుకోండి



**దొనకొండ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

జిల్లా జాయింట్ కలెక్టర్ ,జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు గురువారం దొనకొండ మండలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువ క్రింద సాగు చేసిన వరి రైతులకి తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా కోతలని ఒక వారం పాటు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలియజేస్తున్నారు. ఈ స ంవత్సరం సుమారు 600ల ఎకరాల్లో వరి సాగు చేశారని ప్రస్తుతం కోత దశకి వచ్చిందన్నారు. చందవరం,బట్టెపాడు,దేశిరెడ్డిపల్లె,పి.లక్ష్మీపురం గ్రామాల్లో సాగు చేశారని హార్వెస్టర్‌ల ద్వారా ఇప్పటికి 40 ఎకరాల్లో కోసి పచ్చి విత్తనాలను బస్తా రూ.1400 అమ్ముతున్నట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం కనీసం మద్దతు ధర కి ంటాల్ రూ.2,300 లు ఉందని తొందరపడి మధ్యవర్తులకి అమ్మకోవద్దని సూచించారు. తుఫాన్ తగ్గిన వెంటనే వరి కోతలు ప్రారంభించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. త్వరగా వరి కొనుగోలు కేంద్రాన్ని చందవరం రైతు సేవా కేంద్రంలో ప్రారంభిస్తారని తెలిపారు. వ్యవసాయ అధికారి వెంట వ్యవసాయ సహాయకులు సురే ంద్ర విన్ని బాబు,రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం షాపులు నిర్వహణ

### – బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**దొనకొండ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించుటలో భాగంగా దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దొనకొండ మండలంలోని వెంకట పురం గ్రామంలో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తున్న శ్రీనివాసులు అను వ్యక్తి వద్ద నుండి 180 యంఎల్ పరిమాణం గల 12 ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవటం జరిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది ఈ దాడులలో దర్శి ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ శ్రీ రఘు సత్యనారయణ మరియు హెడ్ కానిస్టేబుల్ కె.ఏడుకొండలు ,కానిస్టేబుళ్ల ,ఎస్‌కె కాసింపీరా ,సాయిబాబులు పాల్గొనటం జరిగింది. దర్శి ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని 5 మండలాలలోని అన్ని మద్యం షాపులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఎక్కడ కూడా ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువగా అమ్మటం లాంటి జరగడం లేదు .గ్రామాలలో ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసినట్లైయితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత



**సింగరాయకొండ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

మండలంలోని శానంపూడి గ్రామంలో అక్రమంగా మద్యం అము ్మతున్న కూతల భాస్కర్‌రావును గురువారం పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ శివకుమారి తెలిపారు. భాస్కర్ వద్ద ఉన్న ఎనిమిది మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై రాజశేఖర్ నాయుడు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# నేడు కృత్తిక దీపోత్సవం



**సింగరాయకొండ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్దిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం కృత్తిక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి.కృష్ణవేణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## నీటి పారుదల సంఘం చెరువు ఎన్నికలకు సిద్ధం



**సింగరాయకొండ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

మండలంలో ఈ నెల 14 వ తేదీన జరగనున్న ఏడు నీటిపారుదల సంఘాల చెరువులు ఎన్నికలకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తహశీల్దార్ టి.రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన జరిగే సాగునీటి సంఘం ఎన్నికలను పాకల,పాకల-2 బింగినపల్లి,కలికివాయి,కనుమళ్ళ ,సోమరాజుపల్లి 1,2 గ్రామాలలో నీటి సంఘం చెరువులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డును ఎంత తీసుకొని ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ బూత్ వద్దకు రావాలని అన్నారు. ఈ ఎన్నికలలో ఛైర్మన్ ,వైస్ ఛైర్మన్ సహకార సంఘం సభ్యులు ఎన్నికను అదే రోజు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. గతంలలో రీ సర్వే జరిగిన గ్రామాలలో తప్పులను సరి చేసేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత మూడు రోజులలో జరిగిన రెవెన్యూ సదస్సులకు 56,32,8 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లో జరిగే నీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రైతులు ఏమైనా భూ సమస్యలు ఉంటే తీసుకోని వస్తే తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## అంగన్‌వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

గతంలో అంగన్‌వాడీలకు 42రోజుల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి రేణుకాదేవీ అన్నారు. ఏపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు, ఏపి ప్రగతిశీల అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (ఐఎఫ్‌టియు) నాయకుల పిలుపు మేరకు జిల్లా అధ్యక్షురాలు టి రేణుకాదేవీ ఆధ్వర్యంలో గురువారం మార్కాపురం ఐసిడిఎస్ అధికారిణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి రేణుకాదేవీ మాట్లాడుతూ అంగన్‌వాడీలు రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల యాప్‌లు తెచ్చి పనిభారం పెంచారన్నారు. ఫోన్‌లు పనిచేయడం లేదని నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని కానీ గత 5సంవత్సరాలుగా అంగన్ వాడీలకు వేతనాలు పెరగలేదని కేంద్రం నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని తెలిపారు. దీంతో అంగన్ వాడీ కార్యకర్తలు అప్పులపాలవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో 2023 డిసెంబర్ 12 నుండి 42రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా యూనియన్లు చర్చలకు పిలిచి వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని మినిట్స్ కాపీ ఇచ్చారన్నారు. సమ్మె మినిట్స్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వంను పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం కాలేదని అన్నారు. కావున సమ్మె ప్రారంభించి 2024 డిసెంబర్ 12 నాటికి సంవత్సరం అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీల 42రోజుల సమ్మె ఒప్పందంలో అంగీకరించిన అంశాలు అమలు చేయాలని ఆమె కోరారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, సర్వీసులో ఉండి చినిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు రూ.20వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన సూచనలు రూపొందించి అమలు చేయాలని ప్రీస్కూల్ బలోపేతం చేయాలని, ఆమె డిమాండ్ చేశారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలన్నారు. సంవత్సరంలోపు పిల్లలందరూ అంగన్‌వాడీ సెంటర్లలో ఉండాలనే జీవోను ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రంస్నాక్స్ ఇవ్వాలని,సాధికార సర్వేలోప్రభుత్వఉద్యోగులు అనేపదాన్ని తొలగించాలని, సమ్మెకాలంలో పెట్టిన కేసులను రద్దు చేయాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## డవలప్‌మెంట్ గోల్స్‌పై అవగాహన కార్యక్రమం




**బల్లికురవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్‌మెంట్ గోల్స్ అనే కార్యక్రమంపై మండలంలోని అందరూ మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి అగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుసుమకుమారి కార్యక్రమ లక్ష్యాలను దిశానిర్ధేశం చేశారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం



**బల్లికురవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మానవాళి మనుగడకు క్రీస్తు బోధనలు అనుసరణీయమని తహశీల్దార్ ఎం.రవినాయక్ అన్నారు. మండలంలోని గుంటుపల్లి గ్రామంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. శాంతి మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ప్రపంచాన్ని జయించవచ్చని అన్న క్రీస్తు బోధనలు నేటి యువతరం అనుసరించాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జీ మల్లినీడి గోవిందరావు మాట్లాడుతూ ప్రేమ, అభిమానం వాత్సల్యం క్రీస్తు బోధనల సారాంశమని సర్వమానవత్వానికి జీసస్ త్యాగనీరతి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కుసుమకుమారికి ఘన సన్మానం



**బల్లికురవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కే.కుసుమకుమారిని గురువారం ఘనంగా సన్మానించారు. మండలంలోని గుంటుపల్లి గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీనజన సంస్కర్తగా ఏసుక్రీస్తు ప్రజల అందరి మనసులలో దేవుడిగా నిలిచిపోయారన్నారు. ప్రేమ, అభిమానం, వాత్సల్యం, క్రీస్తు బోధనల సారాంశం అని, నేటి యువతరం క్రీస్తు మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజాభివృద్దిలో తమ వంతు పాత్రను పోషించగలుగుతారన్నారు. ఈ క్యాక్రమంలో పాస్టర్ల సంఘం అధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు యోహాను తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**బల్లికురవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

సెమీ క్రిస్మస్ వేడుకలు, గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. క్రైస్తవ గీతాలాపనలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా క్రైస్తవ సోదరులు క్రీస్తు జననం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి రోజు పండుగ వాతావరనంలో పులకించి పోతున్నారు. ఈ క్రమంలో భాగంగా గురువరాం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో తహశీల్దార్ ఎం.రవికుమార్, ఎంపీడీఓ కుసుమకుమారి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ మల్లీనీడి గోవిందరావు తదితరులు హాజరై పాస్టర్ల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానవాళి మనుగడకు క్రీస్తు బోధనలు ఎంత అనుసరనీయమని వివరించారు.

## స్కూళ్లల్లో డ్రాప్‌అవుట్స్‌పై దృష్టి పెట్టాలి

### – ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి



**సంతమాగులూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండల వ్యాప్తంగా బడి బయట ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ప్రభుత్వ పాటశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు దిశానిర్ధేశం చేశారు గురువారం ఆమె మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏల్చూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ బాలికల విద్యాలయం, ఎంపీపీఎస్ హిందూ స్కూల్‌తో పాటు కేరళ స్కూళ్లను ఎంఈఓలు వి.కోటేశ్వరరావు, డి.దినేష్ కుమార్‌లతో కలిసి కమీషన్ సభ్యురాలు పద్మావతి సందర్శించారు. ఆయా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. డ్రాపౌట్స్ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతులకు వెళ్లి విద్యార్ధుల చదువు సామర్థ్యాలను పుస్తక పఠనం ద్వారా తెలుసుకొనే ప్రయత్నం చేశారు. అలాగే విద్యార్ధులతో ముఖాముచ నిర్వహించిన పద్మావతి.. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్న తీరు, సరుకుల నిల్వలపై ఆరా తీశారు. విద్యార్ధులతో కలిసి భోజనం చేసి, ఆహార పదార్ధాలు బాగున్నాయని వంట ఏజెన్సీ నిర్వాహకులను అభినందించారు. అక్కడి నుండి పుట్టావారిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రం, మన బాల భారతి, బాలాజీ హైస్కూల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ బోర్డు, ఫిర్యాదుల బాక్స్ ప్రదర్శించాలని సూచించారు. దీంతో పాటు పాఠశాలల చుట్టూ ప్రహారి గోడలు, భద్రతా వలయాల ఏర్పాటుకు యాజమాన్యాలకు తెలపాలని ఎంఈఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా డిప్యూటీ డీఈఓ ఏ.శ్రీనివాసరావు, సంతమాగులూరు పీహెచ్‌సీ వైద్యాధికారి న్మిల్ కుమార్, ఎస్‌డబ్ల్యూ నూతలపాటి వీరాంజనేయులు, హెచ్‌ఎం దారా బాలయ్య, ఎస్‌ఓ శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే భూ సమస్యల పరిష్కారం



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని గజ్జలకొండగ్రామంలో గురువారం తహశీల్దార్ చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ప్రజలద్వారా స్వీకరించిన భూ సమస్యల అర్జీలను పరిశీలించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే తహశిల్దార్ చిరంజీవి పరిష్కరించారు. గజ్జలకొండ గ్రామవాసి సిందే చిన్న వెంకోజీ తండ్రి చిన్న వెంకోజీ వారికి సర్వే నెంబరు 343లో విస్తీర్ణం 0.57సెంట్ల భూమి ఉందని అయితే సదరు భూమిలోకి పోనీవకుండా నారు వెంకటేశ్వర్లు, దుగ్గంపూడి వెంకటేశ్వర్లు అను వారు అడ్డుపడుతున్నారని పొలానికి దారి సమస్యను తీర్చాలని కోరుతూ రెవెన్యూ సదస్సు నందు అర్జీ దాఖలు పరచగా వెంటనే మార్కాపురం తహశిల్దార్ కె చిరంజీవి సదరు వ్యక్తులను భూమివద్దకు పిలిపించి మండల సర్వేయర్ ద్వారా సర్వే నెంబరు 339, 340, 434లోని భూమిని కొలిపించి అర్జీదారునికి దారి చూపించి రస్తా సమస్య పరిష్కరించారు. ఎప్పటి నుంచో పొలానికి దారి లేక, సమస్య తీరక తరచూ గొడవలు పడుతూ ఎవరికి విన్నవించినా పరిష్కారం కాని సమస్యను రెవెన్యూ సదస్సు ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించిన తహశిల్దార్ కె చిరంజీవికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులు సామాన్యులకు ఎంతగానో దోహద పడుతున్నాయని పలువురు తెలిపారు.

## చోళ్ళవీడు రెవెన్యూ సదస్సుకు హాజరుకానున్న ఎమ్మెల్యే ముత్తుముల

### – మండల టీడీపి అధ్యక్షులు యోగానంద్



**రాచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని చోళ్లవీడు గ్రామంలో నేడు జరిగే రెవెన్యూ సదస్సులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరుకానున్నారని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కె యోగానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు చోళ్ళవీడు గ్రామంలో రెవెన్యూసదస్సు ప్రారంభమవు తుందని పంచాయితీ పరిధిలోని రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలు మరియు స్థానిక సమస్యలు ఏవైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవాలని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు కూడా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.కాబట్టి తెలుగుదేశం, బిజేపి, జనసేనా పార్టీ శ్రేణులు అందరూ రెవెన్యూ సదస్సులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు.

## పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### – డీడీఏడీఆర్‌సీ ఎస్ రామ్‌మోహన్‌రావు



**మద్దిపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయవలెనని డీడీఏడీఆర్‌ఏసీ ఒంగోలు అధికారి ఎస్.రామ్మోహన్‌రావు పొగాకు రైతులకు సూచించారు. గురువారం మండలంలోని నాగన్నపాలెం గ్రామంలో పొగాకు పంటకు బదులుగా ఇతర పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డీడీఏ డీఆర్సీ ఒంగోలు ఎస్.రామ్మోహన్‌రావు పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మినుము, కంది పంటలను సాగు చేసుకోవాలని వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందచవ్చని రైతులకు తెలియజేశారు. మండలంలో పొగాకు విస్తీర్ణం పెరుగుదల వలన మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ఖర్చు, ధరలు తగ్గుదల, పొలం కౌలు ధరలు విపరీతంగా పెరుగుట వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలియజేశారు. కావున పొగాకు విస్తీర్ణం తగ్గించాలని, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. మండల వ్యవసాయాధికారి కే.రమేష్‌బాబు, డీఆర్సీ ఒంగోలు శైలజ, వీఏఏ చాందిని మాట్లాడుతూ శనగ పంటకు వచ్చు ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి 8 గ్రాములు చొప్పున విత్తన శుద్ధి చేయాలన్నారు. శనగ పంటకు తుప్పు తెగులు వచ్చినప్పుడు కాంటాక్ట్ ఆఫ్ 400 ఎకరానికి పిచికారి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది, చాందిని , పొగాకు సాగు చేయు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కెనవారిపాలెం గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సు



**సంతమాగులూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని మక్కెన వారిపాలెం గ్రామంలో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి మక్కెన రమేష్ రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పీపీ రాఘవరావు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ బి.విజయభాస్కర్‌రెడ్డి, మండల ఎవెన్యూ ఇన్స్పెక్టర్ టీవీ రామారావు, గ్రామ రెవెన్యూ అధికారి వివి కాశిరెడ్డి, గ్రామ సర్వేయర్ శివశంకర్, గ్రామ సర్పంచ్ దారా సుజాత, గ్రామ ఎంపీటీసీ పాలెపోగు వీరయ్య రైతులు పాల్గొన్నారు. 12 మంది రైతులు అర్జీలు అధికారులకు ఇచ్చారు.

## రైతులకు మేలు చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### – గత వైసిపి పాలనలో రైతులకు చేసిందేమీ లేదు

### – కృష్ణంశెట్టిపల్లె రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

రైతులకు మేలు చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణంశెట్టిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులకు చేసిందేమీ లేదని లాండ్ టైటిలింగ్ యాక్ట్, మోటార్లకు మీటర్లు బిగించి రైతులను నయవంఛన చేశారన్నారు. నాడు రైతులు పడిన కష్టాలను పరిష్కారం చేసేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతి ఒక్కరు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి పరిష్కారం చేస్తామని అన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలిజబెత్, మాజీ ఎంపిటిసి పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, మండల తహశిల్దార్ ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పలువురు టిడిపి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మిరప పంటను పరిశీలించిన ఉద్యానవన శాఖాధికారిణి విష్ణుప్రియ



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని వెంగళరెడ్డిపల్లి గ్రామంలోని రైతులు సాగు చేసిన మిరప పంటను ఉద్యావన శాఖాధికారిణి విష్ణుప్రియ గురువారం పరిశీలించారు. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో పంట పొలాలలో నీటిని నిల్వ లేకుండా కాలువల ద్వారా బయటకు పంపాలని, వర్షాల నేపథ్యంలో కోతకు సిద్దంగా ఉన్న పంటను వర్షాలు లేని రోజు కోసుకొని జాగ్రత్తపడాలని రైతులకు తెలియజేశారు. అలాగే పైపాటుగా యూరియా, 19:19:19, 13. 04..45లను మొక్కలకు అందించాలని సూచించారు. మిరప పంటలో తామర పురుగు మరియు తెల్లదోమ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. పురుగుల నివారణ కోసం పొలంలో ఎకరాకు 30 నుంచి 40 బులుగు మరియు పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వీటి నివారణ కోసం పిప్రోలిన్ లేదా స్ఫైనోసాడ్‌లను పిచికారి చేయాలని సూచించారు. అలాగే శిలీంద్రాల వలన వచ్చే ఆకుమచ్చ మరియు కాయమచ్చలు తగ్గించడం కోసం ఎం45ను పిచికారి చేయాలని తెలిపారు. సూక్ష్మపోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు 5గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మల్టీ కె మరియు 19:19:19లను మొక్కలకు పిచికారి చేయాలని తెలిపారు. మిరప పంటలో బొబ్బర తెగులు నియంత్రించడానికి సమీకృత తెగులు నిర్వహణ చేపట్టాలి అన్నారు. పంటలో నీఇ మరియు ఎరువుల యాజమాన్యాన్ని చక్కగా చేపట్టాలని సూచించారు. మిరప పంట సాగు చేసే రైతులు పంటల భీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. రబీ సీజన్‌లో మిరప పంట సాగుచేసే రైతులు అందరూ దిగుబడి ఆధారిత పంటల భీమా పథకం ద్వారా ఎకరాకు రూ.525లు ప్రీమియంను కామన్ సర్వీస్ సెంటర్, మీసేవాల ద్వారా చెల్లించాలని తెలిపారు. బ్యాంక్ ద్వారా పంట సాగుకు లోన్ తీసుకుని ఉంటే బ్యాంకు ద్వారా ప్రీమియం చెల్లించవచ్చని సూచించారు. పంట భీమాకు ఈనెల 15వ తేదీలోపు చెల్లించాలని వివరాల కోసం రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నూర్, శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

### – ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**గిద్దలూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలను మార్చినాటికి 100పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం వైద్యశాఖ అధికారి (సిఈ) సుధాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైసిపి హయాంలో వైద్యశాలలో నాసిరకంగా జరిగిన నిర్మాణాల గురించి వైద్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని తెలిపారు. అనంతరం ఉన్నతాధికారులు, వైద్యులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశమై వైద్యశాలలో జరగవలసిన అభివృద్ధిపై చర్చించారు. వైద్యశాలలో మార్చినాటికి 100పడకలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో బెల్ట్‌షాపులపై దాడులు



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

గిద్దలూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ జయరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో అనధికారకంగా మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ జయరావు మాట్లాడుతూ గిద్దలూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో అనధికార మద్యం అమ్మకములు, నాటుసారా మరియు గంజాయి అమ్మకంలకు సంబంధించి అనుమానిత ప్రదేశములలో మరియు అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. పై వాటికి సంబంధించిన వివరములు అందించినచో వారి వివరములు గోప్యంగా ఉంచి సదరు బెల్ట్ షాపు నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర జవాన్ సుబ్బయ్య మృతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంతాపం

### – జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

**మార్కాపురం ,డిసెంబర్ 12,ప్రభాతవార్త**

భరతమాత ముద్దుబిడ్డ దేశ రక్షణ కోసం గత 23 సంవత్సరాలుగా సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ తీవ్రవాదులు అమర్చిన ల్యాండ్ మైన్ నుండి తన తోటి సైనికులు 30 మంది ప్రాణాలు కాపాడి అమరుడైన ప్రకాశంజిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట సుబ్బయ్య మృతికి కాం గ్రెస్ పార్టీ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మృత్యువులో నూతన తోటి వారిని ఆదుకోవాలని ధైర్య సాహసాలను ప్రదర్శించి వారిని అప్రమత్తం చేసి 30 మంది ప్రాణాలను కాపాడిన సుబ్బయ్య కేంద్ర ప్రభుత్వం పరమ వీర చక్ర అవార్డు ఇవ్వాలని ఒక సామాన్య రైతు కుటుంబమైన ఆ కుటుంబానికి వారి భార్య ,బిడ్డలకు,వారి తల్లిదండ్రులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోదికంగా ఆర్థికంగా రెండు కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని వారి పిల్లల చదువుకు అయ్యే ఖర్చును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా భరించాలని సుబ్బయ్య సతీమణికి స్పెషల్ పెన్షన్ ఇవ్వాలని ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అలాగే వారు కోరుకునే చోట ఐదు సెంట్ల ఇళ్ల స్థలాన్ని,ఇంటిని నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షేక్ సైదా తెలిపారు.

## ఐటిఐ విద్యార్థులకు డిప్లమాపై అవగాహన సదస్సు



**కంభం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్, ఒకేషనల్ విద్యార్థినీ విద్యార్థులకు గురువారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జంకె సాయిబాబా ఐటిఐ మరియు డిప్లమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జంకె సాయిబాబా విద్యార్ధుల నుద్దేశించి మాట్లాడుతూ సర్వేయింగ్ మరియు మెటీరియల్ టెస్టింగ్ ల్యాబొరేటరీ మొదలగు పలు అంశాల గురించి వివరించారు. తమ కళాశాలయందు గల అడ్వాన్స్‌డ్ పరికరాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఐటిఐ, డిప్లమా కోర్సుల యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాలు, కోర్సుల అనంతరం లభించే ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది రమణ, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు శ్యామ్, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసిరోడ్డుకు శంఖుస్థాపన చేసిన టీడీపి నాయకులు


**బేస్తవారిపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



బేస్తవారిపేట పంచాయితీ పరిధిలోని సత్రం బజార్ జెండా చెట్టు దగ్గర నుండి పోలేరమ్మ దేవాలయం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డుకు గురువారం బేస్తవారిపేట టిడిపి నాయకులు శంఖుస్థాపన చేశారు. ఎన్నికల ముందు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పోలేరమ్మ దేవాలయం వద్దకు సిసిరోడ్డును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు నూతనంగా సిమెంట్ రోడ్డును మంజూరు చేయడంపట్ల పంచాయితీ ప్రజలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు ఎల్లప్పుడు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట పట్టణ టిడిపి అధ్యక్షులు సైదులు, మాజీ సర్పంచ్ మట్ట రమేష్, మాజీ వార్డు సభ్యులు భూతపాటి అమృతరాజు, సందు రమేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

## వేలూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**బేస్తవారిపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



బేస్తవారిపేట గ్రామంలోని శ్రీ చంద్రమౌళేశ్వర ఫంక్షన్ హాలులో గురువారం జరిగిన వేలూరి సరోజినీ కుమారుడి వివాహ వేడుకలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి వేలూరి సరోజినీ కుటుంబ సభ్యులు సాదారంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నూతన వధువరులైన రమేష్ రెడ్డి, స్రవంతిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు

**హనుమంతునిపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కే.దిలీప్ కుమార్ అన్నారు. మండలంలోని ముప్పళ్ళపాడు గ్రామ పంచాయతీలోని విరగారెడ్డి పల్లి గ్రామంలో తహశీల్దార్ బి.దిలీప్ కుమార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో 3 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సదస్సుకు వచ్చిన అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొటికల అంకాలమ్మ, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి బెంజిమెన్ గ్రామ సర్వే అధికారి అజీష్ దేవాదాయ శాఖ ఈవో రాయల్ల శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో ఎంపీపీ గాయం సావిత్రి

**హనుమంతునిపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని గాయంవారిపల్లి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇట్టెం కృష్ణ కుమార్తె ఓణీల వేడుకలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వమ్మ దంపతులు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి

**హనుమంతునిపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



గురువారం కనిగిరి పట్టణంలోని స్థానిక పవిత్ర కళ్యాణ మండపం నందు వైసీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కనిగిరినియోజకవర్గ స్థాయి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే 2029లో మళ్లీ మన జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గనివానిపాడు, బోడపాడు రెవెన్యూ సదస్సుల్లో 12 అర్జీలు

**కొనకనమిట్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలోని గనివానిపాడు గ్రామ రెవెన్యూ సదస్సులో 5, బోడపాడు రెవెన్యూ సదస్సులో 7 అర్జీలు చొప్పున భూ సమస్యలు పరిష్కరించాలని ప్రజల నుంచి వచ్చాయని తహశీల్దార్ ఏ.సురేష్ తెలిపారు. గురువారం ఆయా గ్రామాల రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై ప్రజల నుంచి తీసుకున్న అర్జీలకు వీలైనంత త్వరగా పరిష్కారం లభించినప్పుడే సార్ధకత ఉంటుందన్నారు. అర్జీదారులు ఇచ్చిన వినతులను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవరెడ్డి, వీఆర్వో ఎస్.శ్రీనివాసరెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, గ్రామ సర్వే శివశంకర్‌రెడ్డి, పలువురు వీఆర్వోలు, సర్పంచ్‌లు పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పారా వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల నిర్వాహకులపై బైండోవర్ కేసులు

**కురిచేడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో గతంలో బెల్టు షాపులు నిర్వహించిన వ్యక్తులపై గురువారం నాడు బైండోవర్ కేసులు నమోదు చేశారు. మండలంలోని ఐదుగురు వ్యక్తులను కురిచేడు తహశీల్దార్ రజనికుమారి ముందు హాజరు పరిచి బైండోవర్ చేయించారు. రూ.2లక్షల పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు దర్శి ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## రేపే నీటి ఆయకట్టు సంఘాల ఎన్నికలు

**కురిచేడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని ఆయకట్టు నీటి సంఘాల ఎన్నికలు 14వ తేదీ జరగనున్నట్లు తహశీల్దార్ రజనికుమారి గురువారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆరు మేజర్ చెరువులు అయిన పడమరవీరాయపాలెం, కల్లూరు, పడమరనాయుడుపాలెం, ముష్టగంగవరం, పడమర వీరాయపాలెం, బయ్యవరం గ్రామాలకు చెందిన మేజర్ చెరువులకు, కల్లూరు, ఆవులమంద, పడమర నాయుడుపాలెంకు చెందిన 3 మైనర్ చెరువులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు ఎన్నికల్లో పాల్గొనాలని తెలిపారు.

## నూతన గృహాల కొరకు దరఖాస్తులు స్వీకరణ

**కురిచేడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

నూతనంగా ఇల్లు నిర్మించుకోదలచిన పేద ప్రజలు నుంచి హౌసింగ్ డిపార్టుమెంట్ వారు దరఖాస్తులను ఆహ్వానించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గల వివిధ సామాజిక వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా పీఎంఏవై 2.ఓ పథకం కింద ఇల్లు కట్టుకోవడానికి సిద్దంగా ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఔత్సాహికులు వారివారి గ్రామ సచివాలయంలో లేదా కురిచేడు హౌసిర్ ఏఈ కార్యాలయంలో గాని పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ ఈనెల 31వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొత్తగా ఇల్లు నిర్మించుకోవడానికి సిద్దంగా ఉన్న వారు ఆ స్థలంలో గతంలో ఎటువంటి నిర్మాణం ఉండకూడదని తెలిపారు. భార్య భర్తల ఆధార్ కార్డులు, భార్యభర్తల అకౌంట్ నకలు, రేషన్ కార్డు నకలు, స్థల ధృవీకరణ పత్రం, ఎస్టీ, ఎస్సీ ఓబీసీ కులాలకు చెందిన వారు అయితే కుల ధృవీకరణ, ఆధార్ ధృవీకరణ పత్రం, ఉపాధి హామీ జాబ్ కార్డు తదితర పత్రాల నకళ్ళను సమర్పించాలని తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలపై విద్యుత్ అధికారులు దృష్టి

**మర్రిపూడి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు పెరిగిపోవడంతో ఆ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. చోరీల నివారణకు తీసుకోవాల్సిన చర్యలకు ఉపక్రమించారు. దొంగలు సులభంగా ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టకుండా ఉండేందుకు యాంటీ తెఫ్ట్ బోల్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ బోల్టులను ఏర్పాటు చేయడం ద్వారా దొంగలు రాగి తీగను దొంగిలించడం చాలా కష్టతరమవుతుంది. దీంతో పాటు రైతులకు చోరీలు నివారణపై అవగాహన కల్పించనున్నట్లు ఏఈ సుబ్బారెడ్డి చెప్పారు. రైతులు వీలైనంత వరకు రాత్రులు పొలాలల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పర్యవేక్షించాలని సూచించారు.

# గ్రానైట్ అక్రమ రవాణా

**మర్రిపూడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



మర్రిపూడి మండలంలోని పలు ప్రధాన రహదారులలో గ్రానైట్ అక్రమ రవాణా సాగుతోంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ రవాణా దారులు ఈ మార్గాలను ఎంచుకున్నారు. ఉప్పలపాడు, నుంచి చీమటమీదుగా జువ్విగుంట, కూచిపూడి, కనిగిరి మీదుగా ఎస్పై చెన్నై, బెంగుళూరు వంటి నగరాలకు గ్రానైట్ రాళ్ళను తరలిస్తున్నారు. గత వారం రోజుల క్రితం మైనింగ్ అధికారులు బెంగుళూరు తరలిస్తున్న గ్రానైట్ లోడ్ లారీని ఆకస్మికంగా పట్టుకున్నారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌కు అప్పగించారు.

## ఏ వన్ గ్లోబల్‌లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

**మార్కాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**




ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్టీల్ స్ట్రిప్స్ వీల్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జాషంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ కళాశాలలో నైపుణ్యతతో కూడిన విద్య అందించడంతో పాటు భవిష్యత్తులో మరింతగా ఎదిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రాంగణ ఎంపికలతో విద్యార్థుల ఉన్నతికి యాజమాన్యం తోడ్పడుతుందని అన్నారు. కళాశాల లో చదివిన ప్రతివిద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే ఆకాంక్ష అని పేర్కొన్నారు. స్టీల్ స్ట్రిప్స్ కంపెనీ ప్రతినిధులు అలోక్ పాండే, లక్ష్మీ నరసింహం, రాకేష్ సింగ్‌లు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం ప్రాంగణ ఎంపికలు చేసే విధంగా ఒప్పంద అంగీకార పత్రం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మీర్జా మసూద్ అలీబేగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ లత, సీఎస్సీ విభాగం హెచ్‌ఓడీ షేక్ మొహమ్మద్ రఫీ, డీన్ శివకుమార్, మీరావలి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రితో దామచర్ల సత్య భేటీ
- చిన్నగంజాం తీరం ఓడల తయారీకి అనుకూలం
- గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ ఏర్పాటుకు అనువైన తీరం
- అందుబాటులో ఆక్వా, ఉప్పు, గ్రానైట్, భారీ పరిశ్రమలు
- పరిశ్రమల నిర్మాణానికి అద్భుత అవకాశాలు

**పొన్నలూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో పర్చూరు నియోజకవర్గం లోని చిన్నగంజాం మండలం సమీపంలోని మోటుపల్లి- పెద్దగంజాం సువిశాల సముద్ర తీర ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమ, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కేంద్ర నౌకాయాన మంత్రి శరబానంద సోనోవాల్‌ను కోరారు. ఈ మేరకు దామచర్ల సత్య గురువారం నాడు ఢిల్లీలో కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి శరభానంద సోనోవాల్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు, సాగరమాల ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి ప్రాధాన్యత పనులను త్వరితగతిన మొదలు పెట్టేలా చూడాలని కోరారు. చిన్నగంజాం పరిధిలోని మోటుపల్లి- పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం ఓడల తయారీ పరిశ్రమకు గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ యూనిట్ అనువైన ప్రాంతంగా ఉందని, భౌగోళికంగా అనువైన ప్రాంతని, ఇక్కడ సహజ వనరులు, చదువుకున్న యువత, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అంతే కాకుండా సెంట్రల్ ఇన్ల్యాండ్ వాటర్వేస్ ద్వారా గుర్తించబడిన అంతర్గత జలమార్గాల అభివృద్ధి, మారిటైమ్, షిప్బిల్డింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సీఈఎంఎస్ బలోపేతం తదితర అంశాలపై మంత్రితో చర్చించారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక పోర్టు కమ్ షిప్‌యార్డు మంజూరు చేయాలని కోరారు. బకింగ్ హోమ్ కాలువ వలన దేశీయ జలమార్గాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని, దేశ అంతర్జాతీయ రవాణా వ్యవస్థ ద్వారా దక్షిణాషియా, చైనా, మధ్య తూర్పు దేశాలకు సరుకు రవాణా చేయడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ సముద్ర మట్టం లోతు, స్థిరమైన ఇసుక, అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆక్వా సాగుకు బాపట్ల జిల్లా పెట్టింది పేరని, రొయ్యల సాగు, ఉప్పు సాగుకు ఆశాజనకంగా ఉందని దేశ విదేశాలకు ఎగుమతులకు ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో అనుకూలమన్నారు. పోర్టు అభివృద్ధి జరిగితే ఇక్కడ ప్రసిద్దిగాంచిన గ్రానైట్ ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గేట్వే పోర్టు, మూలపేట పోర్టులు, రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరారు. వీటన్నింటికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్

**పొన్నలూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న మాజీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డిని గురువారం నాడు ఆయన నివాసంలో కలిసి మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేషన పరామర్శించారు. అనంతరం చెన్నిపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు తన్నీరు మాల్యాద్రి, తండ్రి పెద్ద కొండయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్యతో కలిసి పాల్గొని పెద్ద కొండయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యక్తలు,ఆయాలకు దరఖాస్తుల స్వీకరణ

**యర్రగొండపాలెం,డిసెంబర్12,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం ప్రాజెక్టు పరిధిలోగల అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాల పోస్టుల భర్తీకై యర్రగొండపాలెం ఐసిడిఎస్ సిడిపిఓ యం.పద్మవతి నోటిఫికేషన్ విడుదల చేశారు.అంగన్‌వాడీ కార్యకర్త,ఆయా పోస్టులకు ధరఖాస్తు చేసుకునేవారు తప్పని సరిగా 10వ తరగతి ఉత్తీరుణలై ఉండాలని, వివాహిత మహిళై ఉండాలన్నారు. 2024జూలై 1వ తేదీ నాటికి 21సంవత్సరం నిండి 35సంవత్సరాల లోపు ఉండాలి ఎస్సీ,ఎస్టీ,నోటిఫైడ్ కేంద్రాలకు ధరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి కలిగిన అభ్యర్థినులు లేని యెడల 18సంవత్సరాల నుండి 30సంవత్సరాలుఉండే వారిని పరిగణలోకి తీసుకోనన్నారు.కార్యకర్తలకు రూ11,500లు మినీ కార్యకర్తకు,ఆయాలకు రూ7,000గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఫ్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్,ప్రీస్కూల్ మేనేజిమెంట్ ట్రైనింగ్ ఈసిఐ వర్కర్‌గా ఆనుభవం ఉన్నవారికి 5మార్కులు,భర్త చనిపోయిన వారికి 5మార్కులు కేటాయించడం జరుగుతుందన్నారు.వీరు సంబందిత ధృవీకరణపత్రాలను ఆర్జీతోపాటు జతపరచాలన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ కేటాగిరి వికలాంగులకు కేటాయించిన పోస్టులలో నియామకాలకు రోస్టర్‌ప్రకారం ప్రకటించబడిన ఖాళీలకు సంబంధిత అభ్యర్థినులకు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలన్నారు.అంగవైకల్యం ఉన్న వారు అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణలో ఫ్రీస్కూల్ నిర్వహణలో పిల్లలకు రక్షణ, సంరక్షణలో గృహసందర్శన చేయుటకు తల్లులకు సమావేశాలు నిర్వహించడంలో తగిన సామర్థ్యం కలిగి ఉండాలని పై కార్యక్రమాలను స్వయంగా నిర్వహించవలెనని సిడిపిఓ యం.పద్మవతి పేర్కొన్నారు.ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థినులనిర్ణీత వ్యవధిలోపు ధరఖాస్తులు సమర్పించాలన్నారు.డిసెంబర్ 23వ తేది వరకు య ర్రగొండపాలెం ఐసిడిఎస్ పనిదిన వేళల్లో ఆయా అభ్యర్థినులు ధరఖాస్తును దాఖలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబదించి య ర్రగొండపాలెం మండంలోని ప్రకాష్ నగర్ మిని(ఎస్.టి), పుల్లలచెరువు మండంలోని యర్రబాలెం(బిసి.డి)అక్కపాలెం-ఎస్.టి(ఎస్.టి),త్రిపురాంతకం మండంలోని వెల్లంపల్లి-3 (బిసి.ఎ),అయాలు య ర్రగొండపాలెం మండంలోని చిన్న కొలుకుల (బిసి.బి), వీరభద్రపురం-ఎస్.సి(ఎస్.సి)పుల్లలచెరువు మండంలోని య ర్రబాలెం(ఓసి)నరజాముల తాండ-ఎస్.ట ి(ఎస్.టి),త్రిపురాంకతం మండంలోని హసనపూరం-1(ఓసి),రిజర్వేషన్ ప్రకారం ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## సాగునీటి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**పొన్నలూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఈనెల 14వ తేదీ మండలంలోని చౌటపాలెం, చెరుకూరు, భోగనంపాడు, జెడ్ మేకపాడు, పొన్నలూరులకు జరిగే సాగునీటి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ పి.పుల్లారావు తెలిపారు. గురువారం నాడు తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఆదేశానుసారం సీక్రెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సాగునీటి సంఘానికి ఆరుగురు సభ్యులు ఎన్నుకోవాలని అనంతరం సభ్యులు తమలో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకుంటారని తహశీల్దార్ పుల్లారావు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సదస్సులు

**- తహశీల్దార్ బాలకిషోర్**

**యర్రగొండపాలెం,డిసెంబర్12,ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ బాలకిషోర్ అన్నారు.గురువారం గుర్రపుశాల గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హజరైన తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు భూ సమస్యలకు సంభందించిన అన్ని రికార్డులను ఈ సదస్సులో రైతులకు ఆందుబాలో తీసుకువస్తామన్నారు.రికార్డులలో పేర్ల మార్పులు,భూ సర్వే వివారలు,పాస్ పుస్తకాలు, భూమి ఆన్‌లైన్ వంటి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు.ఆదే విధంగా సదస్సుకు వచ్చిన ప్రతి అర్జీపై పూర్తి స్థాయిలో రెవెన్యూ సిబ్బందితో విచారణ జరిపించి సమస్య పరిష్కరిస్తామన్నారు.అనంతరం పలు సమస్యలపై వచ్చిన ఆర్జీలను ఆయన స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విఆర్‌వో,సర్వేయర్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

**- పొన్నలూరు జర్నలిస్టు యూనియన్ డిమాండ్**

**పొన్నలూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో నాల్గో స్తంభంగా పిలువబడే మీడియా ఆ మీడియాలో పని చేసే జర్నలిస్టులపై సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అయ్యే వారు కొందరు దాడులకు దిగడం హేయమైన చర్య అని పొన్నలూరు జర్నలిస్టులు అన్నారు. వార్తలు కవరేజ్‌కి వెళ్ళిన టీవీ 9, టీవీ 5 జర్నలిస్టులపై అనాగరికంగా దాడి చేసిన సినీ నటుడు మోహన్‌బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్లబ్యాడ్జీలు ధరించి పొన్నలూరులో జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. జర్నలిస్టులకు రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అలాగే తమ ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహశీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు మాల్యాద్రి, అజయ్‌కుమార్, పాలడుగు రజనీకాంత్, షేక్ హుస్సేన్, లక్ష్మీనరసింహం, నేలపాటి బ్రహ్మయ్య, గద్దం మనోహర్, షేక్ అబ్దుల్ గఫూర్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వహిస్తే మన్ననలు

**కొనకనమిట్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వహించి నప్పుడే ప్రజల నుంచి మన్ననలను పొందగలరని కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సృజన అన్నారు. గురువారం గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తూ ఉన్నత వైద్య విద్యం కోసం మంగళగిరి ఎన్నారై హాస్పిటల్, మెడికల్ కళాశాలకు వెళ్లిన సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైందని, వైద్య అధికారి డాక్టర్ పృధ్వి రాజ్ సేవలు అభినందనీయమని అన్నారు. కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్పీ బాలయ్య మాట్లాడుతూ గొట్లగట్టు ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడంతో పాటు, రోగులకు వైద్య సేవలు అందించుటలో డాక్టర్ పృధ్విరాజ్ మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డే నరేంద్ర, ఉప్పలపాడు, హనుమంతునిపాడు పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టరన సుగుణ, సందీప్‌లు, బదిలీ అయినా డాక్టర్ పృధ్విరాజ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలోహెచ్ఈఓ నారాయణరెడ్డి, బాదరయ్య, పీహెచ్ఎన్ శైలజ, సీహెచ్ఓ రంగస్వామి, గౌతమ్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బదిలీ అయిన డాక్టర్ పృధ్విరాజ్‌ను పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకుని కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

## రెవెన్యూ సమస్యలు తక్షణం పరిష్కరించాలి

**మద్దిపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

రైతులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ ఎం.సుజన్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం కొలచనకోట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సృజన్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూసదస్సులో పరిష్కారం కాని సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. భూమి మ్యూటేషన్ 13 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. భూమి కొలతలు 6 మంది ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంతిబాబు, ఆర్ఐ రమణయ్య, గ్రామటీడీపీ నాయకులు మోపర్తి లాల్‌బహదూర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విరిగిన కరెంటు స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం

**- పట్టించుకోని అధికారులు**

**పెద్దదోర్నాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**





పెద్దదోర్నాల పట్టణంలో కరెంటు స్తంభాన్ని టూరిస్ట్‌బస్సు తగలడంతోస్తంభంమొదట్లో(కూకట్లో) విరిగింది. దీంతో ఒక వైపుకు స్తంభం ఒరిగింది. ఎప్పుడు విరిగి పడుతుందో ఏమి ప్రమాదం జరుగు తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం రోడ్డులోని టీటైం సెంటర్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్తంభానికి సపోర్టు లేకపోవడంతో ఎప్పుడైనా కూలే ప్రమాదం ఉంది. దురదృష్టవశాత్తు కూలితే చుట్టు పక్కల ఉన్న రేకుల షెడ్ల మీద కరెంటు స్తంభం పడి రేకుల ద్వారా విద్యుత్ ప్రవహించి పెను ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ముందు జాగ్రత్తగా కరెంటు అధికారులు ఈ సమస్యను గుర్తించి ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉండదు. కరెంటు అధికారులు స్పందించి ఇప్పటికైనా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి : డిఎస్పి నాగరాజు

**రాచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



పోలీస్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని మార్కాపురం డిఎస్పి యు నాగరాజు అన్నారు. రాచర్ల పోలీస్ స్టేషన్‌ను బుధవారం రాత్రి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసులకు సంబంధించిన వివరాలు స్థానిక ఎస్సై పి కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. కేసులు ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా అని ఆరాతీశారు. రికార్డుల నిర్వహణ పోలీసుల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత వీటన్నింటి గురించి తెలుసుకుని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని స్టేషన్‌కు వచ్చేవారిపట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ ప్రక్రియ సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేసి ఇలాగే బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌రామకోటయ్య, స్థానిక పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో కళోత్సవ విజేతలైన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

**సంతనూతలపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



సంతనూతలపాడు హైస్కూల్లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా స్థాయిలో మైనంపాడు డైట్‌లో కళోత్సవ 2024పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థులైన రిషిత, నవదుర్గ, జాహ్నవిలను హెచ్ఎంఎం. ప్రమోద,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. వీరికి గైడ్ టీచరుగా వ్యవహరించిన వజ్రాల మాధవిలతను హెచ్ఎం ప్రమోద ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి - ఎస్సై జి.కోటయ్య

**పీసీపల్లి(కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



భారీ వాహనాలైన ట్రాక్టర్లు లారీలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అతికించుకోవాలని స్థానిక ఎస్సై జి.కోటయ్య అన్నారు. గురువారం మండలంలోని ఇండియన్ గ్యాస్ గూడెం దగ్గర కట్టెల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్దంగా ఉన్న ట్రాక్టర్లను గుర్తించి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కట్టెల లోడ్ రవాణా చేస్తున్న ట్రాక్టర్లకు వెనుక వైపు కూడా లైట్లు ఉండాలని రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనదారుడు కట్టెల లోడుతో వచ్చే ట్రాక్టర్ల వల్ల ఇబ్బందులు పడుతుండటం పలు చోట్ల ప్రమాదాలు జరుగుతుండటం గతంలో అనేక సంఘటనలు జరిగిన దృశ్య ట్రాక్టర్ల యజమానులు పోలీసులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని లేకపోతే నిబంధనలను అతిక్రమించిన ఓనర్లు డ్రైవర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్థానిక ఎస్సై వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

**కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

కనిగిరి ప్రాజెక్టు పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కనిగిరి సీడీపీఓ పి.సరోజిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి ప్రాజెక్టులో పామూరు మండలంఒలని నుచ్చుపొద అంగన్‌వాడీ ఆయా పోస్టు, కనిగిరి మండలంలోని పునుగోడు ఆయా, అంగన్‌వాడీ పోస్టులు జనరల్ ఉన్నాయని తెలిపారు. వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలోని సీఎస్‌పురం మండలంలోని మునగాలవారిపల్లి మినీ అంగన్‌వాడీ కార్యకర్త, ఆర్కేపల్లి-1 ఆయాపోస్టులకు ఈనెల 23వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రామలింగేశ్వరస్వామి భూములు ఆన్‌లైన్ చేయాలని వినతి

**కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

కనిగిరి మండలం పునుగోడు గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో పునుగోడు శ్రీ రామలింగేశ్వర స్వామి భూములు ఆన్‌లైన్ చేయాలని ఆలయ సిబ్బంది తహశీల్దార్ చింతలపూడి అశోక్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నంబల వెంకటేశ్వర్లు, భారేమామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ పారదర్శకంగా చేయాలి

**కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం పారదర్శకంగా చేయాలని జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీరాణి అన్నారు. గురువారం కనిగిరి ఉపాధి హామీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ బృందానికి ఉపాధి హామీ సిబ్బందికి సమన్వయ సమీక్ష సమావేశం ఎంపీడీఓ హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఝాన్సీరాణి మాట్లాడుతూ ఉపాధి మామీ పనుల్లో అవినీతికి పాల్పడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయని, క్షేత్ర స్థాయిలో సామాజిక తనిఖీ బృందానికి, ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రాజారావు, వెంకటస్వామి, ఏపీవో జహంగీర్ భాష, ఎస్ఆర్పీ వెంకటస్వామి పాల్గొన్నారు.

## స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన గుత్తి దంపతులు

**పామూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



హరిహరసుతుడు అయ్యప్ప స్వామి దేవస్థానం నందు బుధవారం నాడు వివిధ మాలలు ధరించిన 700 మంది భక్తులకు అయ్యప్ప దేవస్థాన చైర్మన్ బాలాజీ జ్యూలయర్స్ అధినేత గుత్తి వెంకటరాజ ధర్మపత్ని బుజ్జమ్మ, కుమారుడు అనిల్‌లు బిక్ష ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 12వ తేదీ నాడు శాశ్విత అన్నదానం కింద సమర్పించిన లక్షా నూటపదహార్ల విరాళంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 12న అయ్యప్ప స్వామి , శివస్వామి, కనకదుర్గమ్మల వెంకటేశ్వరస్వామి మాలలు ధరించిన స్వాములతో పాటు పలువురు బీదలకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవస్థాన చైర్మన్‌లు కావిటి సుబ్బయ్య, ప్రధానార్చకులు చిమట పట్టాబి స్వామి, రాచూరి సురేష్ స్వాములు అన్నదాన వితరణ గావించిన వారికి అయ్యప్పస్వామి చిత్రపటంను బహుకరించారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓగూరి నరసింహులు, నరసింగ సాంబయ్య, ఓగూరి ఏడుకొండలు, గుత్తి మల్లిఖార్జున, కంబాల రోశయ్య, ఇనిమెర్ల మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన ఇర్రి కృష్ణారెడ్డి

**పామూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని యువనేత, పామూరు రెండో వార్డు మెంబరు ఇర్రి కృష్ణారెడ్డి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గ పార్టీ ప్రతిష్ఠపై సమీక్షించారు. రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకుని రాగలమని, ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని, 2025 నుండి ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యం గురించి, సదస్సులు నిర్వహించను న్నట్లు తెలిపారు. బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా విద్యుత్‌ను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో ముందుంటు కార్యకర్తలను ఉత్తేజ పరిచేందుకు సైనికుడిలా పని చేస్తానని ఆయన తెలిపారు.

## రైతులను దగా చేసిన సీఎం చంద్రబాబు - బూచేపల్లి

**ఒంగోలు, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను సీఎం చంద్రబాబు దగా చేశాడని దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్లతో సమావేశంలో బూచేపల్లి మాట్లాడారు. రైతులకు ఇస్తామన్న రూ.20వేలు భరోసా డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. పంటలు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించడంలో విఫలమైందన్నారు. నేటికి రైతుల పంటలకు ఇన్సూరెన్స్ చేయలేదన్నారు. మా వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇన్సూరెన్స్‌తో పాటు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పంటలను మద్దతు ధరలకు అమ్మకాలు కొనసాగించార న్నారు. అధికారంలో రైతులకు ఏ విధంగా అయితే అండగా ఉన్నామో ఇప్పుడు కూడా రైతులకు అదే విధంగా అండగా ఉంటామన్నారు. రైతులకు మద్దతుగా రేపు అంబేద్కర్ భవనం నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు, వైసీపీ క్యాడర్ ప్రజలు అం దరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు. త్వరలో జడ్పీ చైర్మన్‌కి ఎసరు అంటూ జిల్లాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. జడ్పీ చైర్మన్ పదవిని దింపడం ఎవ్వరివల్ల కాదన్నారు. మాజీ సీఎంను నేను కలిస్తే నన్ను పట్టించుకోవడం లేదంటూ టీడీపీ నాయకులు తప్పు డు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని కొందరు టీడీపీ సానుభూతిపరులు మాను కోవాలన్నారు. మాజీ సీఎం జగన్ వైసీపీ క్యాడర్‌ను ఎప్పుడు నిర్లక్ష్యం చేయరు, వైసీపీ నాయకులంతే ఆయనకు ఎంతో గౌరవం అన్నారు. జెమిలీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధమ న్నారు. కార్యక్రమంలో ఒంగోలు వైసీపీ ఇన్‌ఛార్జి సి.రవిబాబు, నగర అధ్యక్షులు కటారి శంకర్, వైసీపీ నాయకులు క్రాంతి కుమార్, బి.రామారావు, అంజిరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తాళ్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్త, ఆయాల పోస్టులను రోస్టర్ ప్రకారం భర్తీ చేసేందుకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఐసీడీఎస్ దర్శి ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్ భారతి, తాళ్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతి తెలిపారు. కార్యకర్త పోస్టు తురకపాలెం-1 (ఓసీ జనరల్), ఆయా పోస్టులకు రామభద్రాపురం(ఓసీ జనరల్), తాల్లూరు-1 (ఎస్సీ), తూర్పు గంగ వరం-1 (ఓసీ జనరల్), కార్యకర్త పోస్టుకు 10 వ తరగతి, ఆయా పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హత కలిగిన మహిళలు విద్యార్హత పత్రాలు, నివాస, కుల ధృవీకరణ పత్రాలతో ఈనెల 23వ తేదీ లోపు దర్శి ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

# చంద్రబాబును విమర్శిస్తే తోలు తీస్తా

- తప్పుడు లెక్కలు రాసి దోడ్డిదారిన పదువులు పొందిన వ్యక్తి విజయసాయిరెడ్డి
- వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యం
- భైరవకోనను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా
- ఏపీ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ
- మహిళలు కుట్టు మిషన్లతో ఆర్థిక స్వావలంబన సాధించాలి - ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని విమర్శిస్తే తోలు తీస్తామని, తప్పుడు లెక్కలు రాసి దొడ్డి దారిన పదవులు పొందిన వ్యక్తి విజయసాయిరెడ్డిని, కూటమి ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, తీవ్రమైన చర్యలు ఉంటాయని ఏపీ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ హెచ్చరించారు. గురువారం కనిగిరి అమరావతి మైదానంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటుబల్ ట్రస్టు సహకారంతో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో శైవ క్షేత్రమైన భైరవకోనను రూ.40 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తానన్నారు. వైసీపీ పాలనలో 50 సంవత్సరాలు వెనుకబడిపోయామని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాతే పారిశ్రామిక వేత్తలు ముందుకు



వస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఐదేళ్లలో 50 సంవత్సరాల అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి నియోజకవర్గంలోనే 26 కోట్లతో రోడ్లు వేయించిన ఘనత ఉగ్ర కే దక్కుతుందన్నారు. నిమ్జ్, ట్రిబుల్ ఐటీ, రిలయన్స్ సంస్థలు ఏర్పాటు చేస్తే భారీ స్థాయిలో వలసలు తగ్గుతాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదులో కనిగిరి నియోజకవర్గం 70వేలు దాటిన సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ల శిక్షణ నేర్చుకొని ఉచితంగా మిషన్లు పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. దాతల సహకారంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కార్పొరేట్ వైద్యం అందుతుందని, ఆసుపత్రికి వెళ్లే రోజులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని వెళ్లాలన్నారు. కనిగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని నూకసాని బాలాజీని కోరారు. అనంతరం కుట్టు మిషన్ల శిక్షణ నేర్చుకున్న మహిళలకు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్‌ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, ఐవీ నారాయణరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, సద్గురు మూర్తి, మాజీ ఎంపీపీ నంబల వెంకటేశ్వర్లు, కనిగిరి మండల కన్వీనర్ పిచ్చల శ్రీని వాస్‌రెడ్డి, పార్వతి, వాజీదా, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహాశక్తి మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రాంతీయ సంయుక్త సంచాలకులు గుంటూరు వారు 10గంటలకు స్పందన మీటింగ్ హాల్ ఒంగోలు సమావేశం హాల్‌లో ఉప విద్యాశాఖాధికారులు మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాల విద్యా కార్యక్రమాలపై రివ్వ్యూ చేయడం జరిగింది. సమావేశంలో బి.లింగేశ్వర్‌రెడ్డి ప్రాంతీయ సంయుక్త సంచాలకులు గుంటూరు వారు సమావేశం ఉద్దేశించి మొట్టమొదటిగా బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించవలెను వరుసగా 30 రోజులు బడికి రానిచో విద్యార్థినీ, విద్యార్థులను డ్రాప్స్ లిస్టులో పెట్టవలెను, బాల బాలికలు డ్రాప్ అవుట్ కాకుండా తరచుగా బడికి రాని విద్యార్థులను తల్లిదండ్రులకు ఫోన్ చేసి బడికి వచ్చేటట్లు చేయవలెను. పాఠశాలలోని హాజరు రిజిస్టర్లలోని విద్యార్థుల సంఖ్యకు యుడైస్ సైట్‌లోని విద్యార్థుల సంఖ్యకు సరిపోయేటట్లు చూడవలెను. రెండింటి మధ్య విద్యార్థుల సంఖ్య వేరుగా ఉండరాదు. పదో తరగతి విద్యార్థులు హాజరు 75 శాతం ఉండాలి తరచుగా పాఠశాలకు రాని వారిని పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే వరకు ఉంచడం వలన ఇప్పటి 604 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించకుండా బీఎస్ఈ సైట్‌లో కనపడుతున్నారు. హాజరు సక్రమంగా లేని వారిని చివరి వరకు ఉంచి బోగస్‌లు మెయింటెన్ చేయడం తప్పు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోగస్‌లు ఉన్నచో రేపు సాయంత్రం లోగా తొలగించవలెను. బడికి వచ్చే విద్యార్థులను తొలగించరాదన్నారు. ఈ వియాన్ని ప్రత్యేకంగా గమణించాలని, సమస్యలు లేకుండా అన్ని పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, మండల విద్యాశాఖాధికారులు తమ మండల పరిధిలోని అన్ని స్కూల్ కాంప్లెక్స్, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల బోగస్ రోలుపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్ ల్యాబ్ పాఠశాలల పనితీరు పరిశీలించి పురోగతి సాధించేటట్లుగా చూడాలని, గత నెలలో నేను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగులుప్పలపాడు పాఠశాలను సందర్శించాను, అయినప్పటికి ఈ రోజుకి పాల్యాబ్ పనితీరు 0.04 శాతం ఉందన్నారు. నేను స్వయంగా వచ్చి పరిశీలించిన తరువాత కూడా ఇంప్రూవ్ కాకపోవ డాన్ని అదే క్యాంపస్‌లోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఉంది. మండల విద్యాశాఖాధికారులు తగు ప్రోగ్రెస్ సాధించలేకపోవడంపై కోప్పడి మండల విద్యాశాఖాధికారుల సస్పెన్స్‌కు ప్రపోజల్స్ పంపించాల్సిందిగా డీఈఓ కి చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై కూడా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖాధికారిణి కోరడం జరిగింది. అదే విధంగా ఆలస్యంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులను నేను గుంటూరు నుండి 10గంటల వరకు హాజరవగా మీరు లేటుగా రావడం ఏమిటని కోప్పడడం జరిగింది. ఇక మీదట గిద్దలూరు, వైపాలెం వైపు మండలాల వారికి మార్కాపురంలో రివ్వ్యూ చేస్తానని చెప్పడం జరిగింది. టీచ్ టూల్ అబ్జర్వేషన్ వారికి నిర్ధేశించిన ప్రకారం అబ్జర్వేషన్ పూర్తి చేయాలని, పూర్తి చేయని వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా టార్గెట్ అచీవ్ కావాలన్నారు. బోగస్‌పై ప్రతి మండలం నుండి ఒక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయునితో రివ్వ్యూ చేసి ఎలా చేస్తారు వారి వివరణ తీసుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ బోగస్ రోల్ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పాఠశాలల్లో ఆట స్థలానికి 5 లక్షలు మంజూరు గతంలో చేయడం జరిగిందన్నారు. ఇన్‌టైమ్‌లో ఆటలకు అణువుగా గ్రౌండ్ పూర్తి చేయాలని, అదేవిధంగా కెమిస్ట్రీ ల్యాబ్ కూడా తగు శ్రద్ద వహించి పూర్తయ్యేటట్లుగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఏ సర్వే వెంటనే పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి వారి పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం హాజరు సక్రమంగా వేయాలని, మధ్యాహ్న బోజనంలో బోగస్ రోల్ వేసినచో కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, డీసీబీ సెక్రటరీ శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



గురువారం ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. నగరంలోని బస్టాండ్ నందు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని 24వ డివిజన్ నందు బోను దుర్గా కుసుమాస్ బోటిక్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 4వ డివిజన్ రిక్షాల బజార్ నందు పేలబ్రోలు రామకృష్ణ పరమహంస మనుముడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాశాల క్షేత్రం నందు లింగతోటి రఘు కుమార్తె నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్నారు. నగరంలోని 15వ డివిజన్ భాగ్యనగర్ బాప్టిస్టు చర్చి నందు సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. నగరంలోని పేర్నమిట్ట నందు ఈదర మహేశ్వరరావు, దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని 1వ డివిజన్ త్రోవగుంట నందు నల్లూరి వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ప్రభుత్వమే ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

- ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**ముండ్లమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ప్రభుత్వమే ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామంలో వరి ధాన్యం కలములను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు గత ప్రభుత్వంలో బస్తా రూ.2వేల రూపాయలకు కొనుగోలు చేసింది ఇప్పుడు దళారులు రూ.1400 నుండి రూ.1450 లకు కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతా దోపిడి జరుగుతుందని ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొంటుందని చెప్పి ప్రకటనలు మాత్రమే ఇచ్చింది తప్ప గ్రౌండ్ లెవల్‌లో ఎక్కడ రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయటలేదని కొనుగోలు కేంద్రాలు కేంద్రాలు ప్రారంబించలేదన్నారు. దీని మూలంగా రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పెట్టుబడి కింద రైతు భరోసా ఇచ్చి పంటలు పండిన తరువాత ఆర్‌బీకేల ద్వారా సొసైటీల ద్వారా పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులుఅన్నదాత సుఖీభవ క్రింద ఇస్తామన్న రూ.20వేల రూపాయలు ఇవ్వకుండా పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేసిందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసూఇ రైతులకు మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రైతులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీత, జడ్పీటీసీ రత్నరాజు, నాయకులు బంకా నాగిరెడ్డి, సూదిదేవర అంజయ్య, చింతా శ్రీనివాసరెడ్డి, మేడికొండ జయంతి, ఇరుగులు కొండారెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, గొంది అప్పిరెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాతమెటీరియల్ పంపిణీ

**దర్శి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



దర్శి నగర పంచాయతీ పుచ్చులమెట్టకు చెందిన ఏకేఎన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అట్లూరి రామారావు తల్లి కోటిలింగమ్మ 21వ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గురువారం మొదటి రోజు దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో3,4,5 తరగతులకు చెందిన 90 మంది విద్యార్థులకు రాత మెటీరియల్ ను ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఇచ్చిన మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని విజ్ఞానవంతులు కావాలని కోరారు. పిల్లలకు రాత మెటీరియల్ ఇచ్చిన అట్లూరి రామారావును ఆయన అభినందించారు. అట్లూరి రామారావు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం కేవలం విద్యకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయు రాష్ట్ర నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, బి.అవనీంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సు

**దర్శి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



కట్టా వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ ఇంజనీరు, ఆపరేషన్ సర్కిల్ , ఒంగోలు అధ్యక్షతన గురువారం దర్శి డివిజన్ విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ ప్రమాదం జరగకుండా ప్రతి సిబ్బంది తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఒక విద్యుత్ ప్రమాదం జరగకుండా చూసుకోవాలని ప్రతిజ్ఞ ప్రతి సిబ్బందితో చేయించారు. అలాగే దర్శి డివిజన్ లోని విద్యుత్ బకాయిలను వెంటనే వసూళ్ల చేయాల్సిందిగా తెలియజేశారు. అలాగే గ్రామంలో విద్యుత్ చౌర్యం లేకుండా చూసుకోవాల్సిందిగా, అలాగే గృహ వినియోగదారులు ఎక్కువ మందికి పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ అమర్చుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని వారికి 1 కే డబ్ల్యూకు సబ్సిడీ రూ.30వేలు, 2 కేడబ్ల్యూకు సబ్సిడీ 60 వేలు అలాగే 3 కేడబ్ల్యూకు రూ.78వేలు ప్రభుత్వం ద్వారా ఇస్తారని తెలియజేశారు. అలాగే నిరంతరంగా విద్యుత్ సరఫరా 24/7 అయ్యే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి డివిజన్ ఈఈ పి.శ్రీనివాసులు, ఏపీటీఎస్ సీఐ బీటీ నాయక్, దర్శి డివిజన్‌లోని డీఈఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తేళ్ళ రుషితకు నగదు ప్రోత్సాహం అందజేత

**టంగుటూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తేళ్ళ రిషితకు జమ్ములపాలెం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బెజవాడ శ్రీనివాసరావు రూ.5వేలు ప్రోత్సాహక నగదు అందజే శారు. రిషిత నవంబర్ నెలలో విజయనగరం జిల్లా బోగాపు రంలో జరిగిన రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్‌లో అండర్-14 వాలీబాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచింది. బుధవారం పాఠశాలలో రిషితకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేళ్ళ రిషితకు నగదును జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తొట్టెంపూడి చక్రపాణి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌యం రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.


## బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధం

**దర్శి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దర్శి నగర పంచాయతీ పరిధిలో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయుటను నిషేధించటమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు దర్శి నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణంలోని పొదుపు మహిళా స్వయం సహాయక సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పంచాయతీగా తీర్మానించారు. కావున ప్రజలంతా సహకరించాలని కోరారు. అలా కాక బహిరంగ బల విసర్జన చేసిన వారికి రూ.50 లు మూత్ర విసర్జన చేసిన వారికి రూ.30లు జరిమాన విధించబడునని తెలియజేశారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన అంజిరెడ్డి

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



మాజీ ముఖ్య మంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహ న్‌రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యా లయంలో వైసిపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా అంజి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది సమ యం ఇరువురు మాట్లాడు కున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ నుండి వైసిపిలో కొనసాగిన రాజ కీయ ప్రస్తానాన్ని జగన్‌కు వివరించారు. ఒం గోలులో పార్టీ బలోపేతానికి కృషి చేసిన విధా నాన్ని క్షుణ్ణంగా తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతీఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఖచ్చితంగా అధిష్టానం తీసుకుం టుందని అంజిరెడ్డికి సిఎంజగన్ భరోసాను ఇచ్చారు.

**పబ్లిక్ నోటీసు**

**దిగవు పేర్కొన్న ఆస్తి గురించి అభ్యంతరములను తెలుసుకొనుటకు జారీచేయబడిన నోటీసు**

నా క్లయింట్ దేవరకొండ సుజాత ఇచ్చిన వివరములను అను సరించి క్రింది నోటీసు జారీ చేయటమైనది. దర్శి గ్రామా సర్వే నెంబర్ 757/2ఎ లోని ఎసి.2-25 సెంట్ల ఆస్తి కారుమంచి వెంకట సుబ్బారావు అతని తండ్రి కారుమంచి శ్రీరామమూర్తి యొక్క వీలు నామా నెంబర్ 68/2001 ద్వారా యజమాని అయివున్నాడు. సదరు కారుమంచి వెంకటసుబ్బారావు సదరు ఆస్తిని తానికొండ సుబ్బారావుకు విక్రయపత్రము నెంబర్ 5967/2018 ద్వారా అమ్మి వేశాడు. సదరు తానికొండ సుబ్బారావు సదరు ఆస్తితో పాటు పర్వతనేని మాలకొండయ్య, వెలనాటి స్వాములు యొక్క ఆస్తితో కలిపి మొత్తము ఎసి.3-47 సెంట్లలో గవర్నమెంట్ అనుమతితో ఇంటి స్థలములుగా ఆస్తిని విభజించారు. తదనంతరం, తానికొండ సుబ్బారావు దిగువ పేర్కొన్న షెడ్యూల్‌లోని తన ప్లాట్ నంబర్లు 7,8,9,10లో మొత్తం 751.78 చదరపు గజాలు, ఎస్వై.నెం. 757/2ఎ2 ఆఫ్ దర్శిలో 751.78 చదరపు గజాల డాక్యుమెంట్ నంబర్ 10037/2022 ప్రకారం ఉల్లి నాగూర్‌బాబును జనరల్ పవర్ ఏజెంట్‌గా నియమించారు. నా క్లయింట్ దేవరకొండ సుజాత దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్నలోని ప్లాట్.నెం.8,9,10లను ఉల్లి నాగూర్‌బాబు నుండి కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకొ న్నారు. కాబట్టి పేర్కొన్న ఆస్తిపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నవారు, దయచేసి 15 రోజుల్లోగా క్రింది చిరునామాకు తెలియజేయవలెను.

**షెడ్యూల్:**

జిల్లా-ప్రకాశం జిల్లా, రిజిస్ట్రేషన్-సబ్-రిజిస్ట్రేషన్,దార్స్: మండ లం-దర్శి గ్రామం ఎస్.నెం.757/2ఎ, సబ్ డివిజన్ ఎస్.నెం. 757/2ఎ2, మొత్తం విస్తీర్ణం: ఎసి.2.25 సెంట్లు కింది

**సరిహద్దుల్లో:**

తూర్పు: గర్నెపూడి రాజారావు భూమి
దక్షిణం: సందు రామయ్యభూమి
పడమర: తెల్ల ఇసాకు భూమి
ఉత్తరం: గర్నెపూడి రాజారావు భూమి

**పి.మనోహరమ్మ, అడ్వకేట్**
దర్శి గ్రామం, మండలం, సెల్: 9948965053

13-12pg5exHMNWJQET.qxd:13-12pg5exHMNWJQET.qxd 01/01/01 8:20 AM Page 1



# ఢిల్లీలో ప్రతి మహిళకు రూ.1000



## ఎన్నికల తర్వాత నెలకు రూ. 2100 నేరుగా జమ

## అసెంబ్లీ ఎన్నికలకోసం ఆప్ ప్రభుత్వం నజరానాలు

**న్యూఢిల్లీ,డిసెంబరు 12:** కేంద్రపాలితప్రాంతం ఢిల్లీలో మహిళలకు ప్రతినెల వెయ్యిరూపాయలు నేరుగా లబ్దిచేకూర్చనున్నట్లు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలో జరగనున్న ఎన్నికలకోసం ఇప్పటినుంచే కసరత్తులు మొదలుపెట్టిన కేజ్రీ వాల్ ఎన్నికల్లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమ్ ఆద్మీప్రభుత్వంలో నెలనెలా మహిళలకు 2100 రూపాయలు ప్రయోజనం కల్పిస్తామని వెల్లడించారు. అయితే ఇందుకు సంబంధించి ఎన్నికలు పూర్తయినవెంటనే నెలకు వెయ్యిరూపాయలు ముందుగా వారి ఖాతాల్లో జమచేస్తామని పోలింగ్ తేదీలు మరో పది పదిహేను రోజుల్లో ప్రకటిస్తారని అందుల్ల నగదు బదిలీ వీలుపడదని చెప్పారు. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అతిశి మొర్లేనాతో కలిసి మీడి యాతో మాట్లాడారు. విపక్షంలోని భారతీయ జనతాపార్టీపై ఆరోపణలు గుప్పించారు. ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించిన వెంటనే తనపై కుట్రచేసి జైలుకు పంపించారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఢిల్లీ మహిళలకు గౌరవ భృతి లభించకుండాపోయిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీప్రజల కోసం రెండు పెద్ద హామీలు ఇవ్వబోతున్నామని, రెండూ కూడా మహిళలకోసమేనని చెప్పిన కేజ్రీవాల్ తాను గతంలో ప్రతి మహిళకు వెయ్యిరూపాయలు ఇస్తామని చెప్పానని, ఈప్రతిపాదన కేబినెట్ ఆమోదించిందని, ముఖ్యమంత్రి అతిశీజీ ఆధ్వ ర్యంలో సమావేశం ఆమోదించినట్లు తెలిపారు. ఈపథకాన్ని ఢిల్లీలో అమలుచేస్తామన్నారు. ఎన్నికలు మరో పదిపదిహేనురోజుల్లోనే ప్రకటి స్తారని, అందువల్ల ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం వీలుకాదని అన్నారు.

కొందరు మహిళలు వెయ్యిరూపాయలు చాలదని ద్రవ్యోల్బణం పెరుగుదల, నిత్యావసరాల పెరుగు దల వల్ల వెయ్యిచాలదని చెప్పారని,అందువల్లనే రిజిస్ట్రేషన్లు నెలసరి 2100 రూపాయలకు ప్రారంభిస్తామన్నారు. ఈపథకం మహిళల సాధికారత, వారి ఆర్థిక అవసరాలను తీర్చేం దుకు ఉపయోగపడుతుందని అన్నారు. బిజెపి ఈ పథకంపై ఎన్నికల్లో ఉచితాలుగా ఆరోపిం చింది. దీనిపై ఆప్ స్పందిస్తూ ఈసొమ్ము ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నారని, అయితే తాను ఉచిత విద్యుత్ హామీని 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఇచ్చానని అదేవిధంగా ఇపుడు ఈ హామీని కూడా చేస్తామని అన్నారు. బిజెపినేతలు తనను తక్కువ చేస్తున్నారని, తాను ఒక మాంత్రికుడినని, లెక్కల మాంత్రికుడినని ఏదైనాచేయగలనని చిరునవ్వుతో చెప్పారు. సీనియర్ ఆప్ నాయకుడు మనీష్ సిసోడియా మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు ఇలాంటి వాటిపై అసలు ఆలోచించరని, అందు వల్లనే ప్రజలను క్షమించాలని కోరుతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఈపథకం ఎన్నికల తర్వాత నుంచి 2100గా అమలుచేసి చూపిస్తారన్నారు. దీనిపై ఢిల్లీ బిజెపినేత ప్రత్యారోపణలుచేస్తూ 2022 ఎన్నికల్లో ప్రతి ఒక్క మహిళ ఖాతాలో నెలకు 1000 జమచేస్తామని చెప్పిందని, ఇప్పటికీ అమలుకాలేదన్నారు.

ఈ సొమ్మును తర్వాత 1110గా పెంచారని పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఇప్పటికీ ఈ పథకం అమలుచేయలేదని ఇపుడు కొత్తగా మరో పథకం వల్లెవేస్తున్నారని ఆరోపించారు. మహిళా సమ్మాన్‌యోజన పేరిట రెండువేల కోట్లు కేటాయింపులతో పథకం అమలుచేస్తామని, 2024/25 బడ్జెట్‌లోనే ఈపథకాన్ని చేర్చినట్లు మంత్రి వివరించారు.



# నేడు, రేపు సభకు తప్పక రండి..

## తమ ఎంపీలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** పార్లమెంటు సమా వేశాల సందర్భంగా భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలు మూడు లైన్ల విప్ నోటీసును తమతమ సభ్యులందరికీ జారీచేసారు. శుక్ర, శని వారాల్లో విధిగా పార్లమెంటుకు హాజరుకావాలని, ఈరెండురోజుల్లోను రాజ్యాంగంపై చర్చలు జరుగు తున్నందున సభ్యులు విధిగా హాజరు కావాలని విప్‌జారీచేసింది. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోక్‌సభలో 13వ తేదీ చర్చను కొనసాగిస్తామని, 13వ తేదీ శనివారం లోక్‌సభలోను, 14వ తేదీ డిసెంబరు రాజ్యసభ లోను చర్చ ఉంటుందన్నారు. బిజెపి లోక్‌సభ సభ్యులు అందరూ సమిష్టిగా హాజరుకావాలని రెండురోజులు ఎలాంటి కారణాలు చెప్పకుండా హాజరుకావాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని బిజెపి ఎన్డీయే సభ్యులంతా సమర్థించాలని బిజెపి జారీచేసిన నోట్‌లో పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ చర్చపై 14వ తేదీ స్పందిస్తారన్నారు.

హోంమంత్రి అమిత్‌షా ఈ ఈఅంశంపై చర్చను ప్రారంభిస్తారని రాజ్య సభలో డిసెంబరు 16వ తేదీ జరుగుతుంద న్నారు. పార్లమెంటు శీతాకాలసమావేశాలు గతనెల 25వ తేదీ న్రపారంభం అయ్యాయి. అప్పటినుంచి ఇప్పటి వరకూ తరచూ జరుగు తున్న అంతరాయాలతో నిరంతరం వాయిదాలు పడుతూనే వచ్చాయి. శీతాకాలసమావేశాలు ఈనెల 20వరకూ కొనసాగుతాయి.

# అసద్ సర్కారు జైళ్లను మూసేస్తాం

## సిరియా తిరుగుబాటు నేత జులానీ



**డమాస్కస్, డిసెంబరు 12:** సిరియాలో తమ వ్యతిరేకులను బంధించి హింసించేందుకు గతంలో బషర్ అల్ అసద్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని జైళ్లను మూసేస్తామని ఆ దేశ తిరుగుబాటు నాయకుడు అబు మహమ్మద్ అల్ జులానీ తెలిపారు. అంతేకాదు.. గతంలో ఉన్న సిరియా సైనిక దళాలను కూడా రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. అసద్ ప్రభుత్వం నిర్వహిం చిన జైళ్లలో కనీసం 60 వేల మందిని చిత్రవధ చేసి ఉంటారని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది.ఓ వైపు ఇజ్రాయెల్ మెరుపుదాడులు చేస్తుండటంతో.. ఎంత వేగంగా అసద్ దళాలను రద్దుచేస్తారనే విషయంపై స్పష్టతరాలేదు. ఇక దేశంలో రసాయన ఆయుధా లున్న ప్రదేశాలుగా అనుమానిస్తున్న ప్రదేశాలను అంతర్జాతీయ సంస్థలతో కలిసి సురక్షితంగా ఉంచుతామని జులానీ పేర్కొన్నారు.రాజధాని డమాస్కస్ శివార్లలోని 'సైద్నాయ' జైలును 'సిరియా వధశాల'గా అభివర్ణించేవారు. అక్కడే ఖైదీలను చిత్రహింసలకు గురిచేసేవారు. కరెంట్ షాక్‌లు, అత్యాచారాలు, హత్యలు వంటివి ఆ జైలులో జరిగినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకొంటుం టారు. ఇటీవల తిరుగుబాటుదారులు దేశాన్ని ఆక్రమించడంతో అసద్‌ల పాలన అంతమైంది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే పలు కారాగారా ల్లోని బందీలను విడుదల చేశారు.

ఈ పరిణామాలపై పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనాసింగ్ మాట్లాడుతూ జులానీ నిర్ణయాన్ని అమెరికా స్వాగతిస్తుందన్నారు. కాకపోతే వారు చెప్పినదానిని ఆచరణలో చూపించాలని సూచించారు. ఆరసాయన ఆయు ధాలను తప్పుడు బృందాల చేతిలో పడకుండా చేయడమే తమ లక్ష్యమని అమెరికా పేర్కొంది. జులానీ నేతృత్వంలోని హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) సంస్థ మిగిలిన రెబల్ గ్రూపులతో కలిసి సిరియాను ఆక్రమించుకొన్న తర్వాత ఇజ్రాయెల్ మెరుపుదాడులు మొదలు పెట్టింది. ఈ క్రమంలో కెమికల్ వెపన్స్ పరిశోధనశాలగా భావిస్తున్న భవనాన్ని ధ్వంసం చేసింది.

ఇతర ఉగ్రవాదవర్గాల చేతిలోకి ఆయుధాలు వెళ్లకుండా చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ చెబుతోంది. మరోవైపు బషర్ అల్ అసద్ తండ్రి హఫీజ్ అల్ అసద్ సమాధిని రెబల్స్ ధ్వంసం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన మ్యూజియంను దహనం చేశారు. దీనికి సంబంధించిన విడి యోలు వైరల్‌గా మారాయి.



# కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రమంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేసారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్‌మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మందికిపైగా ఎంపిలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు ప్రకటిం చారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్ రిజిజు ముందురోజు సభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ క్రమంలోనే మీరు కుర్చీని గౌరవించలేకపోతే ఈ సభలో సభ్యు లుగా ఉండే హక్కు మీకులేదు అని ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు. కాగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాగరికా ఘోష్ దీనిపై స్పందిం చారు. ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభలో ఉండేం దుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ టిజిజుపై గురువారం సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసు ఇచ్చారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకాలుచేసినట్లు ఆమె తెలి పారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడప డానికి కృషిచేయడం లేదని ఎంపి సాగరికాఘోష్ విమర్శించారు. ఇందుకు బదులుగా ప్రతిపక్షా లను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచు కున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నతపదవికి ఈ వ్యాఖ్యలు తగవని తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమేనని ఆమె అన్నారు.



# ఇక 20 టన్నులతో జిఎస్ఎల్‌వి మార్క్ 3 క్రయోదశ

## ఇస్రో పరీక్ష విజయవంతం

## భవిష్యత్ ప్రయోగాలకు ఇది ఒక ముఖ్యమైన మైలురాయి

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మన బాహు బలి రాకెట్‌లో మార్పులు తీసుకురానుంది. ఇప్పటిదాకా క్రయో ఇంజన్ దశ 25 టన్నులతో రూపొందిస్తుండగా దాన్ని 20 టన్నులకు కుదించి నిర్మించడానికి మార్గం చూస్తున్నారు. ఇందుకు సంబంధించి సి-20 క్రయో ఇంజన్‌ను మహేంద్రగిరిలోని ఐపిఆర్‌సిలో విజయవంతంగా పరీక్ష చేశారు. బాహుబలిగా పిలిచే జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్‌తో నాలుగు టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. చంద్రయాన్3 ప్రయోగం ఈ రాకెట్ ద్వారానే నిర్వహించారు.

ఇటువంటి కీలకమైన రాకెట్ నిర్మాణానికి కొన్ని మార్పులు చేసి మరింత సౌకర్యంగా ఉపగ్రహా లను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తూ ఈ తొలి అడుగు వేశారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఇస్రో ఆధ్వర్యాన జరిగే మరిన్ని ప్రయోగాలకు మరింత బలాన్ని ఇస్తుందని నమ్ముతున్నారు. ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# బ్రిటన్‌కు నూతన రాజు-రాణిగా విలియం-కేట్!



## బాధ్యతలకు సిద్ధమవుతున్న రాజ దంపతులు

**లండన్, డిసెంబరు 12:** బ్రిటన్ సామ్రాజ్యానికి కొత్త రాజు-రాణి రాబోతున్నారా? ప్రస్తుత రాజు కింగ్ ఛార్లెస్-3 తనయుడు, వేల్స్ యువరాజు విలియంకు త్వరలోనే పట్టాభిషేకం జరగ నుందా? తాజా మీడియా కథనాలతో ఇలాంటి ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రిన్స్ విలియం, ఆయనసతీమణి కేట్ మిడిల్టన్ రాజు-రాణిగా బాధ్యతలు నిర్వర్తించేందుకు ముందు గానే సిద్ధమవుతున్నట్లు యుకె మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేన్సర్ కారణంగా కింగ్ ఛార్లెస్-3 ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారం ఊపందుకుంది. రాజ కిరీటాన్ని ధరించేందుకు విలియం సిద్ధమవుతున్నారని రాయల్ బయోగ్రాఫర్ బెడెల్ స్మిత్ చెప్పినట్లుగా పీపుల్స్ మ్యాగజీన్‌లో ఓ కథనం వెలువడింది. 'ప్రస్తుతం రాజు తన విధులను పూర్తి సంకల్పం తోనే నిర్వహిస్తున్నప్పటికీ.. కేన్సర్ చికిత్స కారణంగా కొన్ని పరిమితులను అంగీకరించాల్సి వస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే ఊహిం చిన దానికంటే ముందుగానే విలియం-కేట్ బ్రిటన్ రాజు-రాణిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి వారు కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు' అని స్మిత్ తెలిపారు.

రాణి ఎలిజబెత్ మరణం తర్వాత ఆమె కుమా రుడు ఛార్లెస్-3 రాజుగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది మే నెలలో ఆయన పట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. అయితే, 76 యేళ్ల ఛార్లెస్-3 ఈ మధ్య తరచూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరోవైపు కేన్సర్‌కు చికిత్స తీసుకుంటుండడంతో ఆయన ఆరోగ్యంపై రాజకుటుంబంలో ఆందోళనలు నెల కొన్నాయి. ఇటీవల పలు అధికారిక కార్యక్రమా లకు రాజుకు బదులుగా యువరాజు విలియం హాజరవ్వాల్సి వచ్చింది.

వాస్తవానికి 2023 మేనెలలో ఛార్లెస్-3 పట్టా భిషేకం జరిగిన తర్వాత నుంచే వారసత్వ ప్రణా ళికలను కూడా అధికారికంగా మొదలుపెట్టారు. అయితే, ఈయేడాది ఆరంభం నుంచి రాజు అనా రోగ్య కారణాల వల్ల వారసత్వ ప్రణాళికలను మరింత వేగవంతం చేసినట్లు రాజ కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.కాగా.. ప్రిన్స్ విలియం దంపతులు ఇటీవల కొంత కఠిన సమయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. సతీమణి కేట్ మిడిల్టన్ కేన్సర్ బారినపడ్డారు. దీంతోయువరాజు ఎక్కువ సమయం కుటుంబానికే కేటాయించాల్సి వచ్చింది. ప్రస్తుతం కేట్ కేన్సర్ నుంచి కోలుకొని ఇప్పుడిప్పుడే మళ్లీప్రజాజీవితంలోకి వస్తున్నారు.

# ఆరు డివిజన్లు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం

## రైల్వే ఎన్నికల ఫలితాల్లో షరా మామూలే

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 12,ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొదటి నుంచి అందరూ అనుకున్నట్లుగానే జరిగింది. రైల్వేలో ప్రతిష్టాత్మకంగా జరిగిన రహస్య బ్యాలెట్ ఎన్నికలు లక్షలు కుమ్మరించిన, మద్యం,బిరియానీ పొట్లాలు విచ్చలవిడిగా పంచి నప్పటికీ ఓటరు మహాశయులు మాత్రం తాము ఎవరికి ఓటు వేయాలో ముందుగా తీసుకున్న నిర్ణయం మేరకే తమ ఓటు వేసి పట్టం కట్టారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంతో పాటు 6డివిజన్లు,మరో మూడు రైల్వే వర్క్ షాపులు, వెరసి మొత్తం 10డివిజన్‌లలో ఆరిం టిని 42.91శాతంతో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం చేసుకోగా, మరో నాలుగింటిని 4.55 శాతం ఆధిక్యంతో రైల్వే మజ్దూర్ యూనియన్ దక్కించుకుంది. తిరుపతి వర్క్‌షాప్‌లో మూడు ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ గట్టెక్కగా, గుంటూరు డివిజన్‌లో 376ఓట్ల ఆధిక్యంతోను, లాలాగూడ వర్క్‌షాప్‌లో 234ఓట్ల మెజార్టీ తోను, నాందేడ్ డివిజన్‌లో 331ఓట్ల మెజా ర్టీతో, గుంతకల్లు డివిజన్‌లో 187ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ జయకేతనం ఎగురవేసింది. అలాగే జోనల్ ప్రధాన కేంద్రంలో 64ఓట్ల మెజా ర్టీతోను, గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 52ఓట్ల మెజార్టీతో,విజయవాడ డివిజన్‌లో 1,682ఓట్ల మెజార్టీతో,సికింద్రాబాద్ డివిజన్‌లో 2,663ఓట్ల ఆధిక్యంతో మజ్దూర్‌యూనియన్ విజయం సాధించింది.

ఈ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్‌కు అత్య ధికంగా 47.46శాతం ఓట్లు పోల్ కాగా, ఎంప్లా యిస్ సంఘ్‌కు 42.91శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల నియమావళి మేరకు 30 శాతం పైచిలుకు ఓట్లుపోలైన కార్మిక సంఘాలకు రైల్వే యాజమాన్యం గుర్తిస్తోంది.

# భారత్ ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే

## ఆసియా అభివృద్ధి బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** భారత్ స్థూలదేశీ యోత్పత్తి (జిడిపి) 2024-25 సంవత్సరంలో 6.5శాతానికి పరిమితం కావచ్చని ఆసియా అభి వృద్ధి బ్యాంకు అంచనావేసింది. గతంలో ఆర్థిక వృద్ధి ఏడుశాతంగా ఉంటుందని ఎడిబి ప్రకటిం చిన సంగతి తెలిసిందే. తాజా అంచనాల్లో 0.5శాతం కోతవిధించింది. ప్రైవేటు పెట్టు బడులు, ఇళ్లగిరాకీ అంచనాకంటే తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా 7.2శాతం నుంచి ఏడుశాతానికి సంస్థ సవరిం చింది. అమెరికా వాణిజ్యం, ఇమ్మిగ్రేషన్ విధా నాల్లో మార్పులవల్ల ఆసియా, పసిఫిక్ దేశాల వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చని ద్రవ్యో ల్బణం కూడా పెరగవచ్చని ఆసియా అభివృద్ధి బ్యాంకు వెల్లడించింది. తన తాజా నివేదిక ఆసియా డెవలప్‌మెంట్ ఔట్‌లుక్‌లో ఈవివరా లను ప్రకటించింది.

2024లో ఆసియా, పసి ఫిక్ దేశాలవృద్ధి 4.9శాతంగా ఉండవచ్చని ఎడిబి అంచనా వేసింది. సెప్టెంబరు అంచనాలోఇది ఐదు శాతంగా ఉంది. ఈఏడాది ఖరీఫ్‌నుంచి వ్యవ సాయ దిగుబడులు అధికంగా రావచ్చని దీనివల్ల భారత ఆర్థిక వ్యవస్థ దూకుడుగా వెళ్లవచ్చని ఎడిబి పేర్కొంది. ఆహార దిగుబడులుకూడా తగ్గు తాయని వెల్లడిచేసింది. 2024, 2025 సంవత్సరాల్లో ముడిచమురు ధరలు అంచనాల కంటే తక్కువగా ఉంటాయని పేర్కొంది.

# శిక్ష తగ్గింపులో అమెరికా అధ్యక్షుడి దూకుడు


## ఒకేరోజు 1500 మంది ఖైదీలకు వర్తింపు, 39 మందికి క్షమాభిక్ష!

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడిగా పదవీ కాలం ముగుస్తోన్న వేళ జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్షమాభిక్షలు, శిక్ష తగ్గింపుల్లో దూకుడు కనబరుస్తున్న ఆయన గురువారం ఒక్క రోజే దాదాపు 1500 మంది ఖైదీలకు శిక్ష తగ్గించడంతో పాటు 39 మందికి క్షమాభిక్ష ప్రసాదించారు. అమెరికా ఆధునిక చరిత్రలో ఒకేరోజు ఈ స్థాయిలో క్షమాభిక్షలు కల్పించడం ఇదే మొదటిసారి కావడం గమ నార్హం. కరోనా వైరస్ విజృంభణ సమయంలో అనేక మంది ఖైదీలను అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది. జైళ్లలో వైరస్ వ్యాప్తి చెంద కుండా ఈ చర్యలు చేపట్టింది. అప్పటికే ప్రతి అయిదుగురు ఖైదీల్లో ఒకరికి కొవిడ్ ఉన్నట్లు అంచనా వేసింది. ఇలా జైలు నుంచి విడుదలైన తర్వాత కనీసం ఏడాదిపాటు గృహ నిర్బంధంలో ఉన్న వారికి జో బైడెన్ శిక్ష తగ్గించాలని నిర్ణ యించారు. ఇందులోభాగంగా గురువారం అనేక మందికి శిక్ష తగ్గించారు. రాబోయే రోజుల్లో మరింత మందికి శిక్షలు తగ్గించడంతో పాటు క్షమాభిక్ష పిటిషన్లను పరిశీలిస్తానని జో బైడెన్ పేర్కొన్నారు. అమెరికాలో ఒకేరోజుఈ స్థాయిలో శిక్షలు తగ్గించడం ఇదే తొలిసారి. గతంలో బరాక్ ఒబామా పదవీకాలం ముగిసే సమయంలో ఒకే రోజు 330మంది ఖైదీలకు శిక్ష తగ్గించగా ఇప్పటి వరకు అదే అత్యధికం. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ఇప్పటివరకు 122 మందికి శిక్ష తగ్గించగా, మరో 21 మందికి క్షమాభిక్ష పెట్టారు. వీరిలో డ్రగ్స్ కేసులో శిక్ష అనుభవిస్తున్న వారితో పాటు స్వలింగ సంపర్కం నిబంధనలు ఉల్లంఘించిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

అక్రమ ఆయుధ కొనుగోళ్ల కేసులో దోషిగా తేలిని తన కుమారుడు హంటర్ బైడెన్‌కు జో బైడెన్ క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకో వడం చర్చనీయాంశం. అనంతరం మరణశిక్ష ఎదుర్కొంటున్న వారితోపాటు అనేక మంది ఖైదీ లకు శిక్ష తగ్గింపు లేదా క్షమాభిక్షలపై బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో 2020 అధ్యక్ష ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న హింసా త్మక ఘటనల్లో పాల్గొన్న వారికి శిక్ష తగ్గించాలి వద్దా? అన్న విషయంపై బైడెన్ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.

# శ్వేతసౌధంలోకి రాగానే 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు

## అధికారులకు సూచనలిచ్చిన కొత్త అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ తాను ప్రమాణ స్వీకారంచేసే జనవరి 20వ తేదీనే ఏకాఎకీ 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేయాలని నిర్ణయించారు. గతం కంటే మరింత దూకుడుగా ఉండాలని ట్రంప్ భావిస్తున్నారు. తన కేబినెట్ ఎంపికపై ఇప్పటికే దృష్టిసారించి అనేక మంది పేర్లనుప్రకటించారు. జనవరి 20వ తేదీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిరోజే 25 ఉత్తర్వులు జారీచేస్తారు. ఇమ్మిగ్రేషన్‌నుంచి ఇంధనంవరకూ కీలక అంశాలపై ఆదేశాలు జారీ చేస్తారని అంచనా. మొదటిసారి అధ్యక్ష బాధ్య తలుచేపట్టిన ట్రంప్‌కు అడుగడుగునా సవాళ్లే ఎదురయ్యాయి. ఈసారి తన టీమ్‌ను పక్కాగా ఏర్పాటుచేసుకుని బాధ్య తలు స్వీకరిస్తున్నారు. సరిహద్దు విధానాలకు సంబంధించి బైడెన్ తీసుకున్న నిర్ణయాలను ట్రంప్ వెనక్కితీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా మెక్సికో సరిహద్దుకు అదనపు బలగాలను తరలించడం సరిహద్దు గోడను పునర్నిర్మించడం వంటి వాటిపై రిపబ్లికన్ నేత దృష్టిసారించ నున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన వాగ్దానాలమేర ట్రంప్ ఈ కార్యనిర్వాహక ఉత్తర్వులను జారీచేయనున్నట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు.

విదేశీ దిగు మతులపై సుంకాలు విధిస్తానని ట్రంప్ పేర్కొనడాన్ని బైడెన్ తప్పుపట్టారు. మరోవైపు ఆర్థిక వ్యవస్థ, విద్యావిధానం, పౌరహక్కులు, వలసలకు సంబంధించిన అంశాలపై ట్రంప్ మద్దతుదారులు ముందుకు తెస్తున్న ప్రాజెక్టు 2025ను ప్రస్తుత అధ్యక్షుడు విమర్శించారు. ఫెడరల్‌ప్రభుత్వాన్ని పూర్తిగా మార్చాలనే ఉద్దే శ్యంతో ట్రంప్ సన్నిహితులు దీనిని ప్రవేశపెట్టారు.

# ప్రమాణస్వీకారానికి జిన్‌పింగ్‌కు ట్రంప్ ఆహ్వానం

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్ష ఎన్ని కల్లో డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోమరికొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారని తెలిసింది. జనవరి 20వ తేదీ ట్రంప్ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈకార్యక్రమానికి రావాలని జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారట. ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోనిచైనా రాయబార కార్యాలయం స్పందించలేదు. చైనా అధ్యక్షుడితో తనకు మంచి సంబంధాలున్నాయని, ఈమధ్యనే మేం మాట్లాడుకున్నామని ట్రంప్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తాను అధికార బాధ్యతలు చేపట్టాక చైనా దిగుమతులపై 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ అన్నారు.


దీనిపై చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ ధీటుగా స్పందించి చైనా అమెరికా మధ్య టారిఫ్, టెక్ యుద్ధాల్లో విజేతలుండరని అన్నారు. తమ దేశప్రయోజనాలను పరిరక్షించుకుంటామన్నారు. అమెరికాకుకాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌నేటా టైమ్స్ మ్యాగజైన్ ఇచ్చే పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2016లో ఒక పర్యాయం ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. 2019అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినజోబైడెన్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌లు నిలిచారు. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్‌స్విఫ్ట్ అందుకున్నారు.



# ప్రధాని మోడీని కలిసిన వేమిరెడ్డి దంపతులు

**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త.** దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ దంపతులు. ప్రధానమంత్రిని శాలువతో సత్కరించారు అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి మెమొంటోను బహుకరించారు.. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పలకరించారు.. భారత దేశాన్ని ఊహించని విధంగా.అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ కి వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భారతదేశాన్ని అగ్ర. ప్రధాన నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడంపై వేమిరెడ్డి.దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు ప్రధానమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు.

# వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం



## సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

**విజయవాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రమే ఫస్ట్ ప్రజలే ఫైనల్ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రభుత్వ పాలనలో ఆరునెలలు గడిచిందన్నారు. నిర్బంధం, సంక్షోభం, అభద్రతలో గడిచిన ఐదేళ్ల కాలాన్ని ప్రజలు ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి , పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజలు ఆశలు, ఆకాంక్షలను తీర్చేందుకు నాతో పాటు మంత్రివర్గ సహచరులంతా కృషి చేస్తున్నారు. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి ప్రణాళికతో ముందుకువెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1 గా నిలబెడతాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచీ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు మా బొమ్మలు కనిపించవు పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్ ప్రజలే ఫైనల్ అనేనినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్నాం. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని లోకేశ్ పేర్కొన్నారు.

# మీ శక్తి ఏంటో నిరూపించుకోండి

## కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని, రెవెన్యూ, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. రెవెన్యూ శాఖపై ఆయన కలెక్టర్ల సదససులో మాట్లాడారు. రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, ఆ అధికారాలకు ఉన్న పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు. హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీదన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరించారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వదిలేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజుల జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాధలుగా తిరిగే తల్లిదండ్రులు కనిపించరని అన్నారు. డిజిట్ లాక్ వేరొకరికి ఇవ్వొద్దు జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ లాకర్ ఇంకెవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీ ని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పనిచేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల వద్ద సర్వేలియన్స్ కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారని కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్ఠకు ప్రాణం పోయాలని కలెక్టర్లను కోరారు .కలెక్టర్లు రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు ఇతరంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేసారు.

# డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్రం ప్రశంసలు

## - మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలొచ్చాయని, ఇలాంటి పాలసీలు ఆర్థికాభివృద్ధికి, వృద్ధి గమనానికి ఎంతగానో తోడ్పడతాయని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పెట్టుబడులు, మౌలికసదుపాయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం చాలా ముఖ్యమని వీటికి అవసరమైన భూ సేకరణకు జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. పోర్టులు అనేవి గ్రోత్ ఇంజిన్‌కు ఎంతో కీలకమన్నారు. రామాయపట్నం, కృష్ణపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే పోర్టు, మూలపేట పోర్టులు చాలా కీలకమైనవన్నారు. వీటికి సంబంధించిన భూ సేకరణ సమస్యలపై ఆయా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనువైన స్థలాలను కూడా గుర్తించాలన్నారు. ఇప్పటికే చేపడుతున్న విమానాశ్రయాల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. వాటర్ డ్రోన్, సీప్లేన్‌లు ఏర్పాటు చేయడానికి పది ప్రాంతాలను గుర్తించామని, ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, అరకు, లంబసింగి, రుషికొండ, కోనసీమ, కాకినాడ, తిరుపతి, గండికోట, నరసాపురం లలో వీటిని ఏర్పాటు చేయడానికి కలెక్టర్లు సహకారం అందించాలన్నారు. డ్రోన్ కార్పొరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నామని, ఆయా జిల్లాల్లో డ్రోన్ శిక్షణ కొరకు ఔత్సాహికులైన విద్యార్థులు, యువతను గుర్తించి పంపాలన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కూడా ఇప్పటికే గుర్తించామన్నారు. భారత్‌నెట్ 2 ద్వారా పంచాయతీలకు సైతం బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు.

# అధికారిక లాంఛనాలతో సుబ్బయ్య అంత్యక్రియలు



సుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న డీఎస్పీ వెంకటేశ్

**అనంతపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి** వీరమరణం పొందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు గురువారం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం రూరల్ డ ఈఎస్పీ వెంకటేశ్‌లు పాల్గొని సుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పించారు. ఈ నెల 9వ తేదీన జమ్మూలోని పూంచ్ సెక్టార్ మన దేశ సరిహద్దు ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తన తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడి, ముష్కరుల మైనింగ్ బ్లాస్ట్ ఘటనలో వరికుంట్ల సుబ్బయ్య ప్రాణత్యాగం చేసిన విషయం తెలిసిందే. భార్యాపిల్లలు ఉన్న నార్పలలో గురువారం ఉదయం అధికారిక సైనిక లాంఛనాలతో వరికుంట్ల సుబ్బయ్య మృతదేహానికి కన్నీటి వీడ్కోలు పలికి అంత్య క్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇండియన్ ఆర్మీ వారు, మాజీ సైనికులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగికి గద్దర్ జాతీయ సేవా పురస్కారం



**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 12 ప్రభాతవార్త** ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి గద్దర్ జాతీయ సేవ పరిష్కారం గురువారం అందుకున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో మమత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ సంస్కృతి సారధి ఛైర్మన్ చేతుల మీదుగా గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ, మాజీ శాసనసభ్యులు పాములు రాజేశ్వరి, సంస్థ ఛైర్మన్ కోరుకొండ జాన్, బహుజన కళామండలి పాటల తోట ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పవర్‌లో అసైన్డ్ భూములను వెనక్కి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాలో సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లోని అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. 17.69 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. మాచవరం మండలం వేమవరంలో 13.80 ఎకరాలు, పిన్నెల్లిలో 3.89 ఎకరాలు వెనక్కి తీసుకుంది.

# ఒక దేశం ఒకే ఎన్నికలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

## - పెద్ద సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని ధైర్యానికి జమిలి చిహ్నం
## - యేడాది పొడవునా ఎన్నికలతో భారీ వ్యయం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం



**విజయవాడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం నిరంతర అభివృద్ధిని ఆకాంక్షించే భారత్ తరపున వచ్చిన ప్రధాన ప్రకటనగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఇదొక చారిత్రక బిల్లు అని, చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల కోసం మరో ముందడుగు వేస్తూ, ఖిఒక దేశంఒకే ఎన్నికలుఖి బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మన దేశం విదేశీ పరిపాలన నుంచి స్వాతంత్రం పొందిన వందేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకునేందుకు నిర్ణయించిన తరుణంలో వచ్చిన ఇలాంటి ప్రకటన భారత అభివృద్ధి ఆకాంక్షను ఘనంగా చాటుతుందన్నారు. బిల్లు రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీని సత్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ చారిత్రాత్మక బిల్లు అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు గుర్తు అని వివరించారు. భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే భారీ సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని మోదీ ధైర్యం ఈ బిల్లులో స్పష్టంగా కనబడుతోందని సత్యకుమార్ మెచ్చుకున్నారు.

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఎన్నికలు జరుగుతుండడం వల్ల భారీ వ్యయం కావడంతో పాటు, అభివృద్ధి ప్రయత్నాలపైనా ప్రతికూల ప్రభావం పడు తోందని వివరించారు. ఖిఒక దేశంఒకే ఎన్నికలఖి సంకల్పం మన దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడానికి 145 కోట్ల మంది భారతీ యులను ఐక్యంగా ఉంచుతుందని మంత్రి చెప్పారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా చక్రతీర్థముక్కోటి



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం కొండ ల్లోని చక్రతీర్థంలో కార్తీకమాసం లో చక్రతీర్థముక్కోటి వేడుకలు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా జరిపించారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు మంగళవాయి ద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థం చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతులిచ్చారు. ప్రసాద నివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తిరుమలలోని శేషగిరుల్లో ఉన్న 66కోట్ల తీర్థాలలో చక్రతీర్థం అత్యంత ముఖ్యమైనది. ఈ పూజల్లో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## దేవుని నైవేద్య సమర్పణకు వరుణుడి భయం

### - జటోపానం నడుమ అర్చకులు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్త ప్రతినిధి:** శేషాచలంలో వరాహక్షేత్రం తిరుమలలో తొలిపూజ, తొలినైవేద్యం సమర్పణ ఆదివరాహ స్వామికే. ఇదే ఆనవాయితీని, సాంప్రదాయాన్ని పాటిస్తూ తిరుమల ఆలయ అర్చకులు ప్రతిరోజూ ఉదయం నైవేద్యం వరాహస్వామికి సమర్పించేందుకు వెళతారు. గురువారం ఉదయం కొండపై కుండపోత వాన కురుస్తుండటంతో ఆలయం నుండి అర్చకులు ప్రసాదాలను గంగాళాలతో తీసుకుని వర్షంలో తడవకుండా జటోపానం మధ్య ఊరేగింపుగా వెళ్ళాల్సి వచ్చింది. వాహనమోతదారులు వర్షంతో గొడుగుక్రింద మరోవైపు జటోపానం భూజాన మోస్తూ ప్రసాదాలను తీసుకెళ్ళడం భక్తిభావాన్ని చాటింది. భారీ వర్షాలతో మలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు కూడా ఇలా జటోపానం నడుమ సాగడం విశేషం.

## అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందడుగు

### - ప్రజలకు సుపరిపాలన దిశగా సిఎం పాలన



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోఅభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని ఎంఎల్ఎ ఘంటా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు వేడుకున్నట్లు ఆయన చెప్పారు. దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. గురువారం ఉదయం అనుచరులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## దంచికొడుతున్న వానలతో తిరుమల ఘాట్‌లో కూలిన బండరాళ్లు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** మళ్ళీ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న జోరు వర్షాలకు తిరుపతి జిల్లాలో ప్రజా జీవనం అతలాకుతలమైంది. ముఖ్యంగా తిరుమలకొండకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డుపై హరిణి కుటీరం సమీపంలో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పెద్దబండ రాళ్ళు జారిపడుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఈదురుగాలులు కూడా విపరీతంగా ఉండటంతో చలి ఎక్కువగా ఉంది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రెండోఘాట్‌లో తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే భక్తులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ఎక్కువ వేగంతో వెళ్ళరాదని విజిలెన్స్ అధికారులు అలిపిరి తనిఖీ కేంద్రంలో హెచ్చరిస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఘాట్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఆర్టీసి బస్సు, కొన్ని యాత్రికుల వాహనాలు ఘాట్‌లో ప్రయాణించే సమయంలో బండరాయి పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే జారిపడిన బండరాయిని తప్పించి వాహనాలను క్రమబద్ధీకరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి, ఆర్డీఓ స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శుభం బన్సల్ రెవెన్యూ ,పోలీసు అధికారులను సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేస్తున్నారు.

# విజయవాడలో 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు : మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలోడిశెంబర్ 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హోటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్,నివేదిక తయారు చేసుకోవాలన్నారు.

# తిరుమలలో మళ్లీ జోరువానలు

## - జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు - తిరుమలఘాట్‌లో జారిన కొండరాళ్లు
## - గోగర్భం, పాపవినాశనం డ్యామ్‌గేట్లు ఎత్తివేత

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో మళ్ళీ జోరువానలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుండి ఎడతెరపిలేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు తిరుమల,తిరుపతిజిల్లావ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. తిరుమల రెండోఘాట్‌లో 41వ మలుపు హరిణి కుటీరం సమీపంలో గురువారం మధ్యాహ్నం కొండల్లోంచి పెద్దబండరాయి జారిరోడ్డుపై పడింది. దీనికి తోడు భారీ వృక్షాలు ,మట్టి కొట్టుకురావడంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే రోడ్డుపై వాహనాలు స్తంభించిపోయాయి. తిరుమలలో గోగర్భమ్ డ్యామ్, పాపవినాశనం జలాశయాలకు భారీ వరదనీరు చేరడంతో పూర్తిగా నిండిపోయి నీరు వెలుపలకు రావడంతో గేట్లను తెరచి నీటిని విడుదల చేశారు. తిరుమలలో కుండపోత వాన కురుస్తుండటంతో ముందుజాగ్రత్తగా పాపవినాశనం,శ్రీవారి పాదాల మార్గాలను తాత్కాలికంగా మూసి వేశారు. తిరుపతి జిల్లాలో తిరుపతి నగరంలోని అనేక కాలనీలు జలమయమయ్యాయి. నగరంలోని ప్రధానమార్గమైన ఏఐఆర్‌బైపాస్ మార్గం, లక్ష్మీపురంకూడలి, తిరుచానూరు మార్గం,రేణిగుంట, కరకంబాడి, మంగళం, శ్రీనివాసపురం, వడమాలపేట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో అనేక మార్గాల్లో వరదనీరు చేరడంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తిరుపతిలో కపిలతీర్థం జలపాతం, మాల్వాడిగుండం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తిరుపతి జిల్లాలో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 78.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరుపతిలో 63మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా రూరల్‌లో 69,రేణిగుంట 88.6,బిఎన్‌కండ్రిగలో 162.6,శ్రీకాళహస్తిలో 91,సత్యవేడులో 88.4మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.



తిరుపతిలోని ఏఐఆర్ బైపాస్‌లో రోడ్డుపై వరదనీటితో మునిగిన ఆటోలు

13-12P෦g7exHMNWJQE.qxd:13-12P෦g7exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1



# ఎంఎస్ఎంఇ రంగంలో 80 శాతం ఉద్యోగాల కల్పన

## - మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తుందని మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖామంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి పోటీ పడుతూ పనిచేయాలి అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి..పెట్టబుడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం.కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు.20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎంఎస్ఎంఈ



రంగంలో 80 శాతం ఉద్యోగాలు కల్పించవచ్చు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలకు వచ్చే పెట్టుబడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలి. నెలలు, సంవత్సరాలు అంటూ కాలయాపన జరగకూడదు. రోజుల్లోనే పనులు జరిగిపోవాలి. మనం ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించిన ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు తరలిపోతాయి. స్పీడ్ ఆఫ్ బిసినెస్ కు కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడించారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని చంద్రబాబు తెలిపారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలను ఎన్యూమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని చంద్రబాబు వెల్లడించారు. ఈ క్రమంలోనే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేశ్ తెలిపారు.



# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యం

## - చంద్రబాబునాయుడు

### - పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు, కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు.జిల్లా కలెక్టర్లు సమావేశంలో మధ్యాహ్నం ఆయన మాట్లాడుతూ పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు. గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు.

# ఇంద్రకీలాద్రిలో కలశజ్యోతుల ఉత్సవ ఏర్పాట్లు - ఇఒ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 12, ప్రభాత'వార్త' :** ఈనెల 14 వ తేదీన విజయవాడ సత్యనారాయణపురం లోని శ్రీ శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) వద్ద ప్రారంభమయ్యే కలశజ్యోతుల ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను ఇఒ కెఎస్ రామారావు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తి చేయాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. దుర్గమ్మవారి ప్రచార రథానికి భక్తులు నీరాజనాలు పలికారు. గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా ఆయా పల్లెలకు చెందిన భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు. బిటివాడ గ్రామం, సహా పలు గ్రామాల్లో అమ్మవారి ప్రచారరథం భక్తులకు సమాచారం అందిస్తూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవాల్లో ఆయా గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కోలాటాలు, డప్పులతో గ్రామ ఉత్సవంలో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు నృత్య ప్రదర్శనలు, కోలాటం తో నీరాజనాలర్పించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వున్న శ్రీ దక్షిణామూర్తి వారికి గురువారం అభిషేకం నిర్వహించి పూజాదికాలు జరిపారు. దూప , దీప నైవేద్యాలు సమర్పించారు. దుర్గమ్మవారిని గురువారం కీర్తిచక్ర అవార్డు గ్రహీత మేజర్ రాంగోపాల్ నాయుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి



కీర్తిచక్ర మేజర్ రాంగోపాల్‌నాయుడుకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లను చేసిన అనంతరం వారికి శ్రీ దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలనుఅందించారు.

# గిరిజన ప్రాంతాల్లో ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కృషిచేయాలి

## - రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** ఎస్సీ,ఎస్టీ ప్రాంతాల్లో ఇళ్ళపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కి జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని రాష్ట్ర విభజన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. నేషనల్ పోర్టల్ ద్వారా ఏపిఈపిడీసీఎల్, ఏపిసిపిడిసిఎల్,ఏపిఎస్పీ డిసిఎల్ కింద 6.39లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వీరిలో 77.09వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.వీటిలో 6.5వేల ఇన్‌స్టలేషన్లు పూర్తయ్యాయి.మొత్తం లోడ్ 24,339 కిలోవాట్స్ ఈ పథకం ద్వారా కేంద్రం ఒక్కో కిలో వాట్‌కు రూ.30వేలు,రెండు కిలోవాట్లకు రూ.60వేలు,3కిలోవాట్లకు రూ.78వేలు రాయితీ ఇస్తుంది.జిల్లా కలెక్టర్లు ఈ పథకం పై ప్రజల్లో అవగాహన కలి ్పించి రిజిస్ట్రేషన్లు, ఇన్‌స్టలేషన్లు పెరిగేలా చూడాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే జిల్లా విద్యుత్ కమిటీలను నోటిఫై చేసింది.జిల్లాల్లో విద్యుత్‌సరఫరా,మౌలిక సదుపాయాల సమగ్రాభివృద్ధిని సమీక్షించడానికి సమన్వయం చేయడానికి కమిటీలు కనీసం మూడు నెలలకు ఒకసారి జిల్లా కేంద్ర కార్యాలయంలో కాలానుగుణంగా సమావేశమవ్వాలి.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షాసమావేశాలు నిర్వహించి సకాలంలో మినిట్స్ జారీ చేయాలి. రిలయన్స్ సంస్థ పెట్టుబడులకు వ ఐ ం ద ే ు క ే ు వచి ్చింది.మూలధన సబ్సిడీ సిబిజి ప్లాంట్ ఫిక ్స్డ్ క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ పై 20శాతం కేపిటల్ సబ్సిడీ గరిష్టానికి లోబడి ఉంటుంది. విద్యుత్ డ్యూటీ సిఓడి నుంచి 5సంవత్సరాల కాలానికి సిబిజి ఉత్పిత్తి కోసం వినియోగించే విద్యుద్‌కు 100శాతం విద్యుత్ డ్యూటీ రియింబర్స్‌మెంట్.ఏపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ప్రకారం సిబిజి ప్లాంట్‌లను ఏర్పాటు చేయ డానికి ఎకరాకు ఏడాదికి రూ.15వేలు లీజు చొప్పున వ్యర్థ భూములను కేటాయించాలి. కలెక్టర్లు మాదగ్గర ఈ భూములన్నాయని ముందుకువస్తే చాలా సంతోషం. 1000మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా దొనకొండలో 1000మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా సిఎస్ పురంలో, 500మెగావాట్ల సామర్ధ్యంతో శ్రీసత్యసాయి జిల్లా ఎన్.పి.కుంటలో, 1000మెగావాట్ల సామర్థ్యంతో శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో సోలార్ పార్కుల ఏర్పాటు .ఏపి ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ



కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

2024ప్రకారం ఇప్పటికే ఉన్న హైవే కనెక్టివిటీతో పాటు రామాయపట్నం పోర్ట్ కి సులభంగా యాక్సెస్ జరిగేలా తగినభూమిని గుర్తించాలి.వర్షపునీరు నిలిచింది.భక్తులు ఆలయంలోపలకు ,దర్శనానంతరం వెలుపలకు రావడానికి ఇబ్బందులు తప్పడంలేదు. బుధవారం మధ్యాహ్నం నుండి గురువారం సాయంత్రం వరకు తిరుమలలోనే 30సెంటీమీటర్లు వర్షం కురిసింది.ఆకాశగంగ, కుమారధార,పసుపుధార జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి.

# వేతనాలు పెంచాలని గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల ఆందోళన

**విజయవాడ, డిసెంబర్ 12, ప్రభాత'వార్త' :** తమకు వేతనాలు పెంచాలని, కాంట్రాక్స్ విధానంలోకి మార్చాలంటూ ఏపి గిరిజన సంక్షేమ గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యాచరణ లేఖను విడుదల చేశారు. 191 పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ టీచర్లు గత నెలరోజులుగా సమస్య పరిష్కారినికి సమ్మె చేస్తున్న వారు గురువారం ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, వేతనాలు పెంచాలని, ఇతర విభాగాల్లో మాదిరి 12నెలల వేతనాలు ఇవ్వాలని గతనెల 16 నుండి సమ్మె చేస్తున్న వీరికి స్టేట్‌గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జెఎసి చైర్మన్ ఏవి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా నిబద్దతతో పనిచేస్తున్న వీరిని గత ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ పద్ధతిలోకి మార్చిందని, ప్రస్తుత ప్రభుత్వం జోక్యం చేసుకుని కాంట్రాక్ట్ పద్దతిలోకి మార్చాలని, వేతనలు పెంచాలని, మెగా డిఎస్‌సి నుండి మినహాయింపునిచ్చి అందరికిఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గిరిజన ప్రజాసమాఖ్య అధ్యక్షుడు కె రాజునాయక్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు లు కూడా వీరికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకులాల ఔట్‌సోర్సింగ్ టీచర్స్ అండ్‌లెక్చరర్స్ యూనియయన్



ఆందోళన చేస్తున్న గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు

అధ్యక్షులు లక్ష్మినాయక్, ప్రదాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్, కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్ సునీతలు మాట్లాడుతూ ఈనెల 14 నుండి తమ పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని ప్రకటించారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరం : సిఎం చంద్రబాబు నాయుడు

## - 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలి - డ్వాక్వా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

**విజయవాడ.డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతిధి:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉపాధి నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున మోలిక సదుపాయాలు కల్పించాలి.100 రోజుల పనులు పూర్తి చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు వస్తాయి. వాటితో వేగవంతంగా పనులు పూర్తి చేయొచ్చు. 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేశాం. మరో రూ.1100 కోట్లు త్వరలో విడుదల కానున్నాయి.జిల్లా కలెక్టరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 80వేల కి.మీ లు గ్రామీణ రహదార్లు ఉన్నాయి,వాటిని మేజర్ పంచాయితీ రోడ్లు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో అంతర్గత రహదారులు అభివృద్ధి సంతృప్తికరంగా ఉందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటింటా చెత్త సేకరణ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం పంచాయితీల బాధ్యత. 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలని సియం చంద్రబాబు కలెక్టర్లుకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తిగా మొదలు పెట్టాం. డ్వాక్వా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి సుమారు 30 ఏళ్ళుగా ఉద్యాన పంటల ఉత్పత్తిని 15 పెంచాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం3 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం, లక్ష ఎకరాలలో ఉద్యాన పంటల సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం.35,000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు 29 ఫలితాలు హార్టికల్చర్‌లో ఆధునిక సాంకేతికత వాడకంతో మెరుగైన ఫలితాలు నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, సరఫరా సూక్ష్మ సేద్యం కోసం బడ్జెట్ పెంపు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణలో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఆక్వా కల్చర్, లైవ్ స్టాక్ దృష్టి పెట్టాలి పంటలకు తెగుళ్ల రాకుండా నివారణ చర్యలు జీరో వేస్ట్ లక్ష్యం కేంద్ర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హార్టికల్చర్ ఉన్న జిల్లాల్లో కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు మరింత పెంచాలి

ఉద్యానవన శాఖపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యం పంటలకు తెగుళ్ల రాకుండా చూడడం ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయాలి వ్యవసాయ సహకార

సంఘాలను బలోపేతం చేయాలి సూక్ష్మసేద్యంలో మొదటి స్థానాల్లో చిత్తూరు, అనంతపురం జిల్లాలు హార్టికల్చర్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం రాష్ట్రంలో మొత్తం 15.62 లక్షల హెక్టార్లలో వరి పంటను సాగు చేస్తున్నారు.

# స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,డిసెంబరు 12,ప్రభాతవార్త** విజయవాడ,ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు ఉదయం 10.30 గంటలకు జరిగే స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం సందర్భంగా విజయవాడ వెలుపల,నగరంలో ట్రాఫిక్ మళ్ళింపులు,కార్యక్రమానికి వివిధ జిల్లాల నునండి వచ్చే వాహనాలకు మార్గాలు,పార్కింగ్ ప్రదేశాలను కల్పించినట్లు సిపి రాజశేఖరబాబు స్పష్టం చేశారు. విజయవాడ వెలుపల భారీ,మధ్య తరహా రవాణా వాహనాలు నేటి ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు మళ్ళించబడతాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి విశాఖ,విశఖ నుండి హైదరాబాద్ వైపుకు బారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

విశాఖ నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖ వైపుకు భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు: +హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,పామర్రు, అవనిగడ్డ,రేపల్లె,బాపట్ల,చీరాల,త్రోవగుంట,ఒంగోలు జిల్లా మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయి గుంటూరు నుండి విశాఖ,విశాఖ నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరమా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బుడంపాడు వద్ద తెనాలి, వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

చెన్నై నుండి హైదరాబాద్,హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే వాహనాలు మేదరమెట్ల,అద్దంకి, పిడుగురాళ్ళ,నడికుడి,మిర్యాలగూడ,నల్గొండ,నారెకెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు ఇరువైపులా వెళ్ళాలని పేర్కొన్నారు విజయవాడలో వాహనాలు,ఆర్టీసి బస్సుల రాకపోకల మళ్ళింపులు:

+విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగు,గుణదల,పడవల రేవు,బిఆర్టీఎస్ రోడ్డు,జియస్‌రాజు రోడ్డు,ఏలూరు లాకులు,పాత గవర్నమెంటు ఆస్పత్రి రోడ్డు,పిసిఆర్ జంక్షన్,పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు ఆటోనగర్ గేటు,బెంజిసర్కిలు, మహానాడు, రామవరప్పాడు,ఏలూరు రోడ్డు,గుణదల,చుట్టుగుంట,దీప్తి జంక్షన్,అప్సర జంక్షన్,పిసిఆర్,పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు,పిసిఆర్ జంక్షన్,ఆర్‌టిసి జంక్షన్,చల్లపల్లి బంగ్లా, వారనువాన్ పేట, ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డు,బిఆర్టీఎస్ రోడ్డు,పడవలరేవు జంక్షన్, గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ఆర్‌టిసి వై జంక్షన్,చల్లపల్లి బంగ్లా,విజయాటాకీస్,దీప్తి జంక్షన్,చుట్టుగుంట,మాచవరం,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,పడవల రేవు,ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలి.

+బెంజి సర్కిల నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులుఎ బెంజి సర్కిల్ నుండి మహానాడు, రామవరప్పాడు,ఏలూరు రోడ్డు,గుణదల, చుట్టుగుంట,దీప్తి జంక్షన్,అప్సర జంక్షన్,పిసిఆర్, పియన్‌బియస్‌కు వెళ్ళాలని, బందరు రోడ్డు పై ఆర్టీసి బస్సులు,ఆటోలు ఉదయం 7 గంటల నుండిసాయంత్రం 8 గంటల వరకు అనుమతించబడవని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడలు నిర్వహిస్తాం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ త్వరలోనే ఎమ్మెల్యేలకు స్టడీ టూర్లు: మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి ముగిసిన 2 రోజుల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల శిక్షణా కార్యక్రమాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** శాసనసభ్యులకు క్రీడలు నిర్వహించడం, స్టడీ టూర్ లకు పంపండం వంటి కార్యక్రమాలు జరుపుతామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శాసనసభ కార్య విధానం, కార్యక్రమ నిర్వహణ నియమావళిపై ఎమ్మె ల్సీలు, ఎమ్మెల్యేలకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల అవగాహన సదస్సు ముగింపు కార్య క్రమం గురువారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి అధికారికంగా శాసన పరిషత్తు, శాసనసభ సభ్యులకు ఇలాంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శాసన వ్యవహారాలు తెలుసుకోవాలనే ఆసక్తితో సభ్యులు హాజరయ్యారు. చాలా సంతోషం.ఈ రెండు రోజుల ఒరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా శాసన పరిషత్తు, శాసనసభలలో హక్కులు, బాధ్యతలు తెలుసుకు న్నారని తెలిపారు.మనం ఎంత థియరీ నేర్చుకున్నా దానిని ప్రాక్టికల్ గా ఇంప్లిమెంట్ చేస్తేనే దానికి విలువ, నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. తెలుసుకున్న విషయాలను వచ్చే సమావేశాలలో అమలు చేయడం ద్వారా సభ్యులకు మంచి పేరు వస్తుంది, గౌరవం పెరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన పిఆర్ఎస్ రీసెర్చ్ ఇనిస్యిటూట్ ఎక్స్‌పర్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు.సదస్సు నిర్వాహనకు సహకరించిన ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు ఈ సదస్సును విజయవంతం చేసిన లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు తరచుగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంప్రదాయనికి నాంది పలికిందని, గతంలో ఎప్పుడు నిర్వహించని విధంగా ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు లేజిస్లేచర్ విధి విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే త్వరలోనే అసెంబ్లీ, శాసన మండలి అన్ని కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే స్టడీ టూర్‌లను కూడా ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్, లేజిస్లేచర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు 17 మంది, శాసనసభ సభ్యులు 61 మంది పాల్గొన్నారు.

13-12pg10exHMNWJQE.qxd:13-12pg10exHMNWJQE.qxd 01/01/01 8:38 AM Page 1





## బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్‌లో గాయత్రి, ట్రెసా ఓటమి

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో తొలిసారి, పోటీ పడుతున్న భారత జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి మ్యాచ్‌లోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ నంబర్ వన్, చైనాకు చెందిన జంట లియు షెంగ్ షు-టాన్ నింగ్‌తో జరిగిన గ్రూప్ ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి-ట్రెసా ద్వయం 22-20, 20-22, 14-21తో పోరాడినా ఫలితం దక్కక ఓటమిపాలైంది. 82 నిమిషాల సుదీర్ఘ పోరులో గాయత్రి-ట్రెసా వరల్డ్ నంబర్ వన్ జోడీకి గట్టి పోటీనే ఇచ్చారు. తొలి గేమ్‌ను సొంతం చేసుకున్న భారత జంట, రెండో గేమ్‌లో 14-18తో వెనుకబడింది. ఈ దశలో వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి స్కోరును 18-18తో సమం చేసింది. ఆ తర్వాత చైనా జోడీ రెండు పాయింట్లు గెలవగా, ఆ వెంటనే భారత్ జంట కూడా రెండు పాయింట్లు సాధించింది. దాంతో స్కోరు మళ్లీ 20-20తో సమమైంది. ఈ దశలో చైనా జోడీ రెండు పాయింట్లు గెలిచి గేమును దక్కించుకుని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్‌లో చైనా జోడీ తమ అనుభవాన్నంతా రంగరించి పోరాడి గట్టెక్కింది.



## స్మృతి ఖాతాలో మరో రికార్డు

**ఢిల్లీ:** భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధన ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో సూపర్ సెంచరీతో మెరిసిన మంధన, ఓ క్యాలెండర్ ఇయర్లో నాలుగు వన్డే సెంచరీలు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డుల్లో కెక్కింది. ఈ ఘనత సాధించే క్రమంలో మంధన మరో రికార్డు కూడా తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్లో 8000 పరుగులు పూర్తి చేసుకున్న అతి పిన్న వయస్కురాలుగా (28 ఏళ్ల 146 రోజులు) రికార్డు నెలకొల్పింది. మంధన వన్డేల్లో 3812 పరుగులు, టీ20ల్లో 3568 పరుగులు, టీ20ల్లో 629 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాతో మూడో వన్డే విషయానికొస్తే ఈ మ్యాచ్‌లో మంధన సెంచరీతో (109 బంతుల్లో 14 ఫోర్లు, సిక్సర్ సాయంతో 105 పరుగులు) కదం తొక్కినప్పటికీ టీమిండియా 83 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

# భారత్ పాయింట్ల టెన్షన్

### రెండు స్థానాలకై టీమ్‌ల హోరాహోరీ పోరు

### ఆశలన్నీ వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్‌పైనే



**ఢిల్లీ:** మ్యాచ్‌లు జరుగుతున్న కొద్దీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక ఉత్కంఠ భరితంగా మారుతోంది. మొదటి రెండు స్థానాల కోసం వివిధ జట్ల మధ్య హోరాహోరీ పోరు గట్టిగా కొనసాగుతోంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టాప్ 1లోకి వెళ్లింది. అయితే ఆస్ట్రేలియాతో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో మాత్రం ఘోర పరాజయాన్ని అందుకోవడంతో మూడో స్థానానికి టీమిండియా పడిపోవాల్సి వచ్చింది. ఇంకా మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో టీమ్ ఇండియా అగ్రస్థానంలోకి చేరడానికి ఇంకా అవకాశాలు సజీవంగానే ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరగబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ టీమ్ ఇండియా గెలుపొందాలి. అప్పుడు 64.04 శాతంతో టీమ్ ఇండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ముందుకెళ్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా 55.26 శాతం కన్నా ఎక్కువ సాధించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో అగ్రస్థానం కోసం భారత జట్టుకు పోటీ దక్షిణాఫ్రికా మాత్రమే బరిలో ఉండే వీలుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు 63.33 శాతంతో నెం.1 స్థానంలో కొనసాగుతోంది. ఇక దక్షిణాఫ్రికా తన తదుపరి రెండు మ్యాచ్‌లను పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌ను 11తో ముగిస్తే, ఆ జట్టు ఖాతాలో 61.11 శాతం పాయింట్లు ఉంటాయి. ఒక వేళ దక్షిణాఫ్రికా 20 తేడాతో పాకిస్థాన్‌ను ఓడిస్తే, భారత జట్టుకు మాత్రం అగ్రస్థానం దక్కే అవకాశాలు సన్నగిల్లుతాయి. దీంతో 69.44 శాతంతో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలోకి వెళ్తుంది. దక్షిణాఫ్రికా 10 తేడాతో సిరీస్‌ను ముగించినా కూడా, వారి ఖాతాలో 63.89 పర్సంటేజీ మాత్రమే వస్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాపై మూడు టెస్టుల్లో గెలిస్తే టీమ్ ఇండియాకు 64.04 శాతం దక్కుతుంది. దీంతో భారత జట్టే అగ్రస్థానంలోకి వస్తుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే మాత్రం 52.78 శాతానికి పడిపోయి, ఆస్ట్రేలియా జట్టు టాప్ 2లోకి వెళ్తుంది. అప్పుడు మళ్లీ టీమ్ ఇండియా, ఆస్ట్రేలియా మధ్యే తుది పోరు చూసే అవకాశం ఉంటుంది. మొత్తంగా ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే టీమ్ ఇండియాకు అవకాశాలు ఉంటాయి. లేకపోతే తుది పోరు చేరడానికి ఇతర జట్ల రిజల్ట్స్‌పై టీమిండియా ఆధారపడాల్సి ఉంటుంది.

ఆట



### ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా

# గుకేశ్ రికార్డు

**ఢిల్లీ:** 18 ఏళ్ళ యువతేజం, చెస్ ఛాంపియన్ గుకేశ్ రికార్డ్ సృష్టించారు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచారు. చివరి 14వ గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా డింగ్ లిరెన్‌పై గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌తో గురువారం జరిగిన పోరులో విజేతగా నిలిచాడు. ఈ చివరి ఆట ఆద్యాంతం నువ్వా, నేనా అన్నట్లుగా సాగింది. చివరికి విజయం గుకేశ్‌నే వరించింది. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. కాగా చివరి 14వ గేమ్‌లో ఎవరు విజేత అనేది ఇరువురి మధ్య పోరు తీవ్ర ఉత్కంఠంగా సాగింది. సుమారు 5 గంటలపాటు సాగిన 13వ రౌండ్‌లో ప్రత్యర్థులిద్దరూ పాయింట్‌ను పంచుకున్నారు. విజయం కోసం గుకేశ్ గట్టిగానే ప్రయత్నించినా, ప్రశాంతంగా ఆడిన 32 ఏళ్ల లిరెన్ ఆ అవకాశం ఇవ్వలేదు. దీంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు. ఇవాళ జరిగిన 14వ రౌండ్‌లో విజయంతో ఒక పాయింట్ సాధించిన గుకేశ్ విజేతగా నిలిచాడు. ఈటోర్నీలో గుకేశ్ మొదటి నుంచి పెద్ద పెద్ద ఆటగాళ్ళను తోసిరాజనుకుంటూ వచ్చాడు. నెపోమ్నియాషి, కరువానా, నకముర వంటి మేటి గ్రాండ్‌మాస్టర్స్‌పై విజయం సాధించాడు. చెస్ ఒలింపియాడ్‌లో భారత్ గ్రాండ్ విక్టరీ కొట్టడంలో కూడా గుకేశ్ కీలక పాత్ర పోషించాడు.

### ప్రో కబడ్డీలో.. ప్లే ఆఫ్స్‌కు

# హర్యానా

### 37-26 పాయింట్ల తేడాతో బెంగళూరు చిత్తు



**ఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, సీజను 11లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా హరియాణా స్టీలర్స్ నిలిచింది. పూణేలో జరిగిన పోరులో హరియాణా స్టీలర్స్ 37-26 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసి ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. తాజా సీజన్లో ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడిన హరియాణా 15 విజయాలు, 4 పరాజయాలతో 77 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఈ టోర్నమెంట్ ప్లే ఆఫ్స్‌లో చోటు ఖాయం చేసుకుంది. ఏకపక్షంగా సాగిన పోరులో హరియాణా స్టీలర్స్ ఆధిపత్యం కనపరచింది. హరియాణా తరపున వినయ్ 9 పాయింట్లు, శివమ్ 8 పాయింట్లతో సత్తా చాటగా, మొహమ్మద్ రెజా 6 పాయింట్లు సాధించాడు. బెంగుళూరు బుల్స్ తరపున జతిన్ 5 పాయింట్లుతో కొద్దిసేపు పోరాడాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, బెంగళూరు 14 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. మరోవైపు ఈ సీజన్లో 18 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 విజయాలు, 15 పరాజయాలు, ఒక టైతో 19 పాయింట్లతో ఉన్న బెంగళూరు బుల్స్ పట్టిక అట్టడుగున 12వ స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యు ముంబా 47-31 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌పై గెలుపొందింది.

## టి20లో అఫ్గాన్‌పై జింబాబ్వే విజయం





**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో జింబాబ్వే గెలుపొందింది. ఈ మ్యాచ్ చివరి బంతి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగింది. చివరి బంతికి ఒక్క పరుగు చేయల్సి ఉండగా తషింగ సింగిల్ తీసి జింబాబ్వేను గెలిపించాడు. ఆఖరి ఓవర్లో జింబాబ్వే 11 పరుగులు రాబట్టి గెలుపు తీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 144 పరుగులు మాత్రమే చేయగలిగింది. 58 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆఫ్ఘనిస్తాన్ కరీమ్ జనత్ 54 పరుగులతో నాటౌట్‌గాను, మహ్మద్ నబీ 44 పరుగులు చేసి ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 79 పరుగులు జోడించి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించారు. జింబాబ్వే బౌలర్లలో నగరవ 3 వికెట్లు పడగొట్టగా, ముజరబానీ, ట్రెవర్ గ్వాండు, మసకడ్జ తలో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష ్య ఛేదనకు దిగిన జింబాబ్వే ఆదిలో సునాయాసంగా గెలిచేలా కనిపించింది. అయితే మధ్యలో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ 49 పరుగులతె జింబాబ్వేను గెలుపు వాకిటి వరకు తీసుకొచ్చి ఔటయ్యాడు. ఇక్కడే ఆఫ్ఘన్లు జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. 11 పరుగుల వ్యవధిలో జింబాబ్వే రెండు వికెట్లు కోల్పోయి గెలుపు కోసం చివరి బంతి వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు తషింగ 16 పరుగులతో నాటౌట్‌గాను, మసకడ్జ 6 పరుగులతో నాటౌట్‌గా సాయం అందించి జింబాబ్వేను విజయతీరాలకు చేర్చాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో నవీన్ ఉల్ హక్ 4-1-33-3, రషీద్ ఖాన్ 4-0-26-2తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. మహ్మద్ నబీకి ఓ వికెట్ దక్కింది. కాగా ఈ ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 13న జరుగనుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps